ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

సోమవారం 22, జూన్ 2026 16 పేజీలు



## విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెతికి తీయాలి

విద్యార్థులకు చదువుతోపాటు కళలు క్రీడల పట్ల మక్కువ పెంచాలి

భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్



2లో

## తెలంగాణను పామాయిల్ హబ్‌గా మారుస్తాం

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

మండలంలో పార్టీలకు అతీతంగా పామాయిల్ రైతుల ఆత్మీయ సమ్మేళనం.. కొమ్ము నృత్యాలు, పూల వర్షంతో మంత్రికి, ఎమ్మెల్యే జారేకు ఘన స్వాగతం

రాష్ట్రంలో 10 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు విస్తరణే లక్ష్యం



2లో

## ఒకే కుటుంబంపై మృత్యువు పంజా..

మాదారం రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం మరొకరికి తీవ్ర గాయాలు





2లో

ములకలపల్లి, ప్రభాతవార్త : మండల పరిధిలోని మాదారం గ్రామ శివారు అడవి ప్రాంతంలో ఆదివారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కారు అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా, మరో మహిళ తీవ్రంగా గాయపడింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం భద్రాచలం పట్టణంలోని వెంకటేశ్వర కాలనీకి చెందిన దూడల సాయి ప్రకాష్ తన కుటుంబ సభ్యులతో కలిసి ములకలపల్లిలోని బంధువుల ఇంటికి వచ్చారు. బంధువులను కలుసుకున్న అనంతరం తిరిగి భద్రాచలం వెళ్తుండగా ఈ విషాద ఘటన జరిగింది.

## ప్రేమ.. పెళ్లి..పేరుతో ఖాకీ వంచన!



కట్నం కోసం వేరే యువతి మెడలో తాళి కట్టేందుకు సిద్ధమైన ఖా( కీ)చకుడు.

3లో

# కన్న పేగును కడతేర్చిన తల్లి..





ఖమ్మం క్రైమ్ , ప్రభాతవార్త : కడుపున పుట్టిన బిడ్డలను కంటిపాపలా కాపాడుకోవాల్సిన తల్లి క్షణికావేశానికి లోనై వారికి ఎలకల మందు ఇచ్చి కడతేర్చిన సంఘటన ఖమ్మం నగరంలో కలకలం రేపుతుంది. ఎన్ని కష్టాలు ఉన్నా కంటి ముందు కన్న బిడ్డలు తిరుగుతూ ఉంటే ఆ కష్టాన్నంతా మర్చిపోయి బిడ్డల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమించి వారి ఉన్నతికి సాయపడాల్సిన తల్లిదండ్రులే ఇటీవల కాలంలో కన్నబిడ్డలను కడ తేర్చడం.. మానవత్వానికి, అమ్మతనానికి మాయని మచ్చలా కళంకం తెచ్చి పెడుతున్నారు కొందరు మహిళలు. కుటుంబ కలహాలతో భర్తపై ద్వేషంతో కనిపించిన కన్నబిడ్డలను కాటికి పంపుతున్నారు. తాజాగా భర్త తన మాట వినడం లేదని ఖమ్మం జిల్లా కేంద్రంలో ని గాంధీనగర్ ప్రాంతంలో ఓ తల్లి తన ఇద్దరు బిడ్డలకు బిస్కెట్లలో ఎలుకల మందు కలిపి తినిపించి వారి ఉసురు తీసింది.. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే..

2లో

- అమ్మ చేతిలోనే ఇద్దరు చిన్నారుల అంతం..!
- క్రీమ్ బిస్కెట్‌లో విషం... రెండు పసిప్రాణాలు బలి..!
- కుటుంబ కలహాలు.. పిల్లల పాలిట శాపం..!
- అమ్మా అని పిలిచిన నోళ్లే శాశ్వతంగా మూగబోయాయి..!
- ఫాదర్స్ డే రోజున ఖమ్మంలో హృదయ విధారక ఘటన..!
- భర్తపై కోపం... బిడ్డలపై ప్రతీకారమా..?
- నిద్రలోనే పెద్ద కుమారుడు.. ఆస్పత్రిలో చిన్నారి మృతి..!
- కన్నతల్లి నిర్ణయంతో రెండు పసిప్రాణాలు గాల్లో కలిశాయి..!
- బిస్కెట్ ముక్కలో దాగిన విషాదం..!
- తల్లి ప్రేమే ప్రాణం తీస్తే... ఆ చిన్నారుల తప్పేంటి.?

# కన్న పేగును కడతేర్చిన "తల్లి"..

అమ్మ చేతిలోనే ఇద్దరు చిన్నారుల అంతం..!

క్రీమ్ బిస్కెట్‌లో విషం... రెండు పసిప్రాణాలు బలి..!

కుటుంబ కలహాలు.. పిల్లల పాలిట శాపం..!

అమ్మా అని పిలిచిన నోళ్లే శాశ్వతంగా మూగబోయాయి..!

ఫాదర్స్ డే రోజున ఖమ్మంలో హృదయ విధారక ఘటన..!

భర్తపై కోపం... బిడ్డలపై ప్రతీకారమా..?

నిద్రలోనే పెద్ద కుమారుడు.. ఆస్పత్రిలో చిన్నారి మృతి..!

కన్నతల్లి నిర్ణయంతో రెండు పసిప్రాణాలు గాల్లో కలిశాయి..!

బిస్కెట్ ముక్కలో దాగిన విషాదం..!

తల్లి ప్రేమే ప్రాణం తీస్తే... ఆ చిన్నారుల తప్పేంటి.?

**ఖమ్మం క్రైమ్ , ప్రభాతవార్త:** కడుపున పుట్టిన బిడ్డలను కంటిపాపలా కాపాడుకోవాల్సిన తల్లి క్షణికావేశానికి లోనై వారికి ఎలకల మందు ఇచ్చి కడతేర్చిన సంఘటన ఖమ్మం నగరంలో కలకలం రేపుతుంది. ఎన్ని కష్టాలు ఉన్నా కంటి ముందు కన్న బిడ్డలు తిరుగుతూ ఉంటే ఆ కష్టాన్నంతా మర్చిపోయి బిడ్డల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమించి వారి ఉన్నతికి సాయపడాల్సిన తల్లిదండ్రులే ఇటీవల కాలంలో కన్నబిడ్డలను కడ తేర్చడం.. మానవత్వానికి, అమ్మతనానికి మాయని మచ్చలా కళంకం తెచ్చి పెడుతున్నారు కొందరు మహిళలు. కుటుంబ కలహాలతో భర్తపై ద్వేషంతో కనిపించిన కన్నబిడ్డలను కాటికి పంపుతున్నారు. తాజాగా భర్త తన మాట వినడం లేదని ఖమ్మం జిల్లా కేంద్రంలో ని గాంధీనగర్ ప్రాంతంలో ఓ తల్లి తన ఇద్దరు బిడ్డలకు బిస్కెట్లలో ఎలుకల మందు కలిపి తినిపించి వారి ఉసురు తీసింది.. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే..

ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ డివిజన్ గుర్రాలపాడుకు చెందిన బొబ్బల లింగరాజుకు, చింతకాని మండలం నరసింహా పురం కు చెందిన స్వాతికి 9ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు వేదక్ కుమార్ (7), చిన్న కుమారుడు తనీష్ (4) లింగరాజు నగరంలోని ఒక సెల్ ఫోన్ దుకాణంలో పనిచేస్తున్నారు. గత రెండు రోజులుగా దంపతులు పిల్లలతో కలిసి గాంధీనగర్ ప్రాంతంలో ఓ ఇంట్లో అద్దెకుకుంటున్నారు. అయితే గత కొంతకాలంగా భార్యాభర్తల నడుమ విభేదాలు తలెత్తాయి. భర్త లింగరాజుకు స్థానికంగా పని లేకపోవడంతో స్వగ్రామం గుర్రాలపాడు వెళ్ళిపోదామని భార్యకు చెబుతూ వస్తున్నాడు. అందుకు స్వాతి నిరాకరించడం ఇద్దరి మధ్య ఈ విషయమై ప్రతిరోజు ఘర్షణ పడటం చోటు చేసుకుంటుంది. ఈ క్రమంలో ఈ నెల 20వ తేదీ రాత్రి క్రీం బిస్కెట్ ప్యాకెట్ లు తీసుకువచ్చిన స్వాతి వాటిలో ఎలుకలు మందును కలిపి పిల్లలకు తినిపించింది. అనంతరం ఏమీ తెలియనట్లు భర్తకు ఫోన్ చేసి పిల్లలకు ఫుడ్ పాయిజన్ అయిందని త్వరగా ఇంటికి రావాలని తెలిపింది. లింగరాజు మెడికల్ షాప్ లో సిరప్ తీసుకుని వెళ్లి పిల్లలకు సాగించాడు. అనంతరం పిల్లలిద్దరిని పడుకోబెట్టారు. అనంతరం పెద్ద కుమారుడు వేదక్ కుమార్ (7) నిద్రలోనే కన్నుమూశాడు. చిన్న కుమారుడికి వాంతులు కావడంతో నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో చిన్న కుమారుడు తనీష్ (4) ఆదివారం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. బిస్కెట్లను తాను కూడా తినడంతో స్వాతి అస్వస్థకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది ఆమె పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు ఖమ్మం త్రీ టౌన్ సిఐ మోహన్ బాబు ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.ఘటనకు సంబంధించి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. కుటుంబ కలహాలే ఈ విషాదానికి కారణమా? లేక మరేదైనా నేపథ్యం ఉందా? అనే దిశగా విచారణ కొనసాగుతోంది.



## ఒకే కుటుంబంపై మృత్యువు పంజా..

మాదారం రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం

మరొకరికి తీవ్ర గాయాలు

**ములకలపల్లి, జూన్ 21 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మాదారం గ్రామ శివారు అడవి ప్రాంతంలో ఆదివారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కారు అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా, మరో మహిళ తీవ్రంగా గాయపడింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం భద్రాచలం పట్టణంలోని వెంకటేశ్వర కాలనీకి చెందిన దూడల సాయి ప్రకాష్ తన కుటుంబ సభ్యులతో కలిసి ములకలపల్లిలోని బంధువుల ఇంటికి వచ్చారు. బంధువులను కలుసుకున్న అనంతరం తిరిగి భద్రాచలం వెళ్తుండగా ఈ విషాద ఘటన జరిగింది.మాదారం అడవి ప్రాంతంలో కారు అతివేగంగా వెళ్తూ అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న పెద్ద చెట్టును బలంగా ఢీకొట్టింది. ప్రమాదం తీవ్రతకు కారు నడుపుతున్న దూడల సాయి ప్రకాష్(26), ఆయన భార్య దూడల సంధ్య,(24) కుమారుడు దూడల మోక్షిత్ (2) తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు.ఈ ప్రమాదం లో సాయి ప్రకాష్ తల్లి దూడల జ్యోతి తీవ్రంగా గాయపడగా, స్థానికులు వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందడంతో భద్రాచలం పట్టణంతో పాటు వారి బంధువుల గ్రామాల్లో తీవ్ర విషాదం నెలకొంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై మధు ప్రసాద్ తెలిపారు.





## విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెతికి తీయాలి

విద్యార్థులకు చదువుతోపాటు కళలు క్రీడల పట్ల మక్కువ పెంచాలి

భద్రాచలం ఐటిడిఏ పి ఓ రాహుల్

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులకు చదువుతోపాటు వారికి ఇష్టమైన కళలు క్రీడల పట్ల మక్కువ కలిగించి వారిలో దాగివున్న ప్రతిభా నైపుణ్యాలను ఇప్పటి నుండే వెలికి తీయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు శనివారం దుమ్ముగూడెం మండలంలోని ఆర్లగూడెం గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాల పరిసరాలు తరగతి గదులు లైబ్రరీ రూము డైనింగ్ హాల్ విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనాన్ని పిల్లలకు సరఫరా చేసే నోట్ బుక్స్ టెక్స్ట్ బుక్ అలాగే మండలంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమం ఎలా జరుగుతుందో ఫోన్లో వీడియో ద్వారా ఆయన పరిశీలించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవులకు తమ గ్రామాలకు వెళ్లి తిరిగి పాఠశాలకు వచ్చిన విద్యార్థినీ విద్యార్థులకు వాతావరణం మార్పు వలన అనారోగ్యానికి గురి అయ్యే అవకాశం ఉన్నందున తప్పని సరిగా విద్యార్థుల యొక్క మానసిక స్థితిగతులను హెచ్ఎం మరియు ఉపాధ్యాయులు గమనించి వారికి సకాలంలో వైద్యం చేయించాలని అన్నారు వర్షాకాలంలో విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని విషపూరితమైన క్రిమి కీటకాలు సంచరిస్తూ ఉంటాయని రాత్రిపూట విద్యార్థులు ఎవరు బయటకు రాకుండా చూడాలని ప్రతిరోజు వంటగది శుభ్రం చేసి మెనూ ప్రకారము విద్యార్థులకు వేడిగా ఉన్న ఆహారాన్ని వడ్డించాలని అన్నారు పాఠశాల ఆవరణ శుభ్రంగా ఉండేలా చూడాలని పాఠశాల చుట్టూ వర్షపు నీరు నిలవకుండా సైడ్ డ్రైన్లు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు అనంతరం చిన్న ఆర్లగూడెం మరియు కొంగ వాగు గుంపు జిపిఎస్ పాఠశాలలను పరిశీలించి పిల్లల చేత ఉద్దీపకం వరకు బుక్ లోని అంశాలను చదివించి సంతృప్తి వ్యక్తం చేస్తూ ఈ సంవత్సరం ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు మార్పులు చేర్పులు చేయడం జరిగిందని సంబంధిత ఉపాధ్యాయులు ఉద్దీపకం వర్క్ బుక్ లోని పదాలను పిల్లల చేత బోర్డుపై వ్రాయించి వాటి అర్థాలను వారి చేత చెప్పించాలని అలాగే ప్రతిరోజు బోధించే పాఠ్యాంశాలతో పాటు అదనంగా విద్యార్థులకు వారికి ఇష్టమైన వ్యాసరచన క్విజ్ నాటికలు ఏకపాత్రాభినయానికి సంబంధించిన కలల పట్ల అవగాహన కలిగించాలని ఉపాధ్యాయులకు సూచిస్తూ వీటితోపాటు క్రీడలపై కూడా మక్కువ కలిగించాలని అన్నారు సరదాగా పిల్లలతో క్రికెట్ ఆడి దానికి సంబంధించిన మెలకువలు చిన్నారులకు సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సోమశేఖర్ వార్డెన్ లక్ష్మణరావు ఎస్సీ ఆర్ పి విటల్ జిపిఎస్ పాఠశాల హెచ్ఎంలు పాపారావు కన్నారావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### తెలంగాణను

## పామాయిల్ హబ్‌గా మారుస్తాం

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

మండలంలో పార్టీలకు అతీతంగా పామాయిల్ రైతుల ఆత్మీయ సమ్మేళనం.. కొమ్ము నృత్యాలు, పూల వర్షంతో మంత్రికి, ఎమ్మెల్యే జారేకు ఘన స్వాగతం

రాష్ట్రంలో 10 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు విస్తరణే లక్ష్యం

**దమ్మపేట, జూన్ 21, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే "పామాయిల్ హబ్‌గా మారుస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. దమ్మపేట మండలం మల్కారం గ్రామ పంచాయతీ పరిధిలోని గుత్తావారిగూడెంలో పార్టీలకు అతీతంగా ఆదివారం నిర్వహించిన పామాయిల్ రైతుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి తుమ్మల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణతో కలిసి విచ్చేసిన మంత్రి తుమ్మలకు అటవీ ప్రాంత గిరిజన సాంప్రదాయ కొమ్ము నృత్యాలతో, పూల వర్షం కురిపిస్తూ పామాయిల్ రైతులు అత్యంత ఘనంగా, ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ "పూజ్యులు నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) దీవెనలతో నాడు సత్తుపల్లి ప్రజానీకం నాకు రాజకీయ అవకాశం కల్పించారన్నారు. నా నలబై ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో రాజకీయం అంటే ప్రజా సేవగానే భావించాను. నేను ఏ నియోజకవర్గంలో ఉన్నా సరే.. నిరంతరం అభివృద్ధి ధ్యేయంగానే రాజకీయం సాగించాను" అని గుర్తుచేసుకున్నారు. కోతుల బెడద లేదు.. అకాల వర్షాలకు నష్టం లేదు: సాధారణ పంటలు పండించే రైతులకు మద్దతు ధర సమస్యలు వెంటాడుతున్నాయని, దీనికి తోడు అకాల వర్షాల వల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోతోందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి తరుణంలో ఎలాంటి చీడపీడలు, కోతుల బెడద లేకుండా, అకాల వర్షాల వల్ల నష్టపోకుండా రైతులకు ఒక అద్భుతమైన వరంగా మారిన పంట "పామాయిల్ సాగు అని ఆయన కొనియాడారు. పామాయిల్ తోటల్లో అంతర పంటలుగా కోకో, జాజికాయ, వక్క సాగు చేయడం ద్వారా రైతులు అదనపు లాభాలు అర్జించవచ్చని సూచించారు. ప్రస్తుతం దమ్మపేట, అశ్వరావుపేట ప్రాంతాల్లోని పామాయిల్ తోటలను చూస్తుంటే మలేసియా దేశాన్ని తలపించేలా కనువిందుగా ఉందని అన్నారు.

### తెలంగాణ రైతుల తలరాత మారుతుంది:

రాష్ట్రంలో సరికొత్త హరిత విప్లవానికి నాంది పలుకుతూ.. ఏకంగా 10 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగును విస్తరించడమే లక్ష్యంగా ప్రభుత్వం టార్గెట్ పెట్టుకుందని మంత్రి వెల్లడించారు. ఈ సాగు విస్తరణకు అనుగుణంగానే రాష్ట్రంలోని అన్ని ఉమ్మడి జిల్లాల్లో పామాయిల్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. పామాయిల్ సాగుతో తెలంగాణ రాష్ట్రం పచ్చగా, సశ్యశ్యామలంగా మారడమే కాకుండా.. ఇక్కడి రైతుల తలరాతలు మారుతాయన్నారు. ఈ పంట సాగు వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు, రాష్ట్ర ఆర్థిక ప్రగతి కూడా గణనీయంగా పెరుగుతుందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ ప్రస్తానంలో 40 ఏళ్ళు ప్రజా సేవకు అంకితమైన మంత్రి తుమ్మలకు నేడు రాజకీయాలకు అతీతంగా సన్మాన కార్యక్రమం జరగడం ఎంతో సంతోషకరంగా ఉందని అన్నారు. మీరు మరిన్ని అభివ ద్ధి కార్యక్రమాలు చేసుకుంటూ పోవాలని మీ బాటలో తాను ప్రయాణం చేస్తున్నానని అన్నారు. నాకు మంత్రి తుమ్మలతో పాటు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, భట్టి విక్రమార్కలు అశ్వారావుపేట నియోజకవర్గ అభివ ద్ధికి ఎంతో క షిచేస్తున్నారని అన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో మురళీ మహిపాల్, కాసాని వెంకటేశ్వరావు, ఆలపాటి రామచంద్రప్రసాద్, సున్నం రుక్మిణి, సుంకవల్లి వీరభద్రం, బాలయ్య చౌదరి, బుద్దే కోటేశ్వరావు, గడ్డిపాటి సత్యం, గుత్త పురుషోత్తంరావు, రాజా, పిన్నమనేని మురళి, అంకత ఉమామహేశ్వరరావు, ఆళ్ళ జంగం, రావు గంగాధర్, కందిమళ్ళ క ష్ణారావు, నల్లపు ప్రభాకర్, దమ్మపేట మండల పరిధిలోని వందలాది మంది పామాయిల్ రైతులు, వివిధ పార్టీల స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు వ్యవసాయ శాఖ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**అశ్వారావుపేట అర్బన్ జూన్ 21 ప్రభాతవార్త**

మండలంలోని నారంవారిగూడెం జాతీయ రహదారిపై ఆటో బైకు ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. మండలంలోని నారంవారిగూడెం గ్రామానికి చెందిన బోగి నాగేశ్వరావు (36) ద్విచక్ర వాహనంపై అతని భావ మరిది మనుగొండ శ్రీను, చిన్నారి పూరి తో కలిసి స్వగ్రామం వస్తుండగా ఎదురుగా



వస్తున్న ఆటోను పరస్పరం అదుపుతప్పి ఢీకొన్నాయి దీంతో నాగేశ్వరరావు అక్కడికక్కడే మరణించగా శ్రీను, పూరీలకు గాయాలు అయ్యాయి క్షతగాత్రులను ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు గాయాలయ్యాయి..




## కుటుంబ సభ్యుల రోదనతో

# ఊరు ఊరంతా కన్నీరు..!

### “నాన్నా“ అని పిలిచే గొంతులు శాశ్వతంగా మూగబోయాయి

### ఫాదర్స్ డే రోజున గుండెల్ని పిండేసిన విషాదం

### ఇద్దరు చిన్నారుల మృతితో శోకసంద్రంగా మారిన గుర్రాలపాడు

¤ **మ్మం రూరల్, ప్రభాతవార్త** : ఆదివారం... ప్రపంచం అంతా ఫాదర్స్ డే సంబరాల్లో మునిగిపోయిన రోజు. కొందరు పిల్లలు తమ తండ్రులకు శుభాకాంక్షలు చెబుతుండగా, మరికొందరు బహుమతులు అందిస్తూ ఆనందం పంచుకుంటున్నారు. కానీ గుర్రాలపాడు గ్రామంలో మాత్రం ఆ రోజు ఓ తండ్రికి జీవితాంతం మరిచిపోలేని విషాదంగా మిగిలిపోయింది. “నాన్నా...“ అని ప్రేమగా పిలిచే ఇద్దరు కుమారులు ఒక్కసారిగా శాశ్వత నిద్రలోకి జారుకోవడంతో ఆ తండ్రి గుండె పగిలిపోయింది. పిల్లల మృతదేహాల ముందు కుప్పకూలి విలపించిన ఆ తండ్రి రోదన చూసి గ్రామస్తుల కళ్లలోనూ నీళ్లు ఆగలేదు. ఫాదర్స్ డే రోజున పిల్లలతో ఆనందంగా గడపాల్సిన తండ్రి, వారి అంతిమయాత్రలో పాల్గొనాల్సి రావడం అందరినీ కలచివేసింది. వేదిక్ కుమార్ (7), తనిష్క్ (5)లు గ్రామంలో అందరికీ తెలిసిన పిల్లలు. అమాయకపు నవ్వులు, అల్లరి చేష్టలు, చిలిపి మాటలతో అందరినీ ఆకట్టుకునే వారు. ఉదయం పాఠశాలకు వెళ్లేటప్పుడు కనిపించే ఆ పిల్లలు, సాయంత్రం స్నేహితులతో కలిసి ఆడుకునే ఆ చిన్నారులు ఇక కనిపించరనే వార్త గ్రామాన్ని శోకసంద్రంలో ముంచేసింది. ఆసుపత్రి నుంచి చిన్నారుల మృతదేహాలు గ్రామానికి చేరుకున్న క్షణం నుంచే రోదనలు మొదలయ్యాయి. అంబులెన్స్ తలుపు తెరుచుకోగానే అక్కడున్న వందలాది మంది ఒక్కసారిగా కన్నీరు పెట్టుకున్నారు. చిన్నారుల మృతదేహాలను చూసిన బంధువులు గుండెలు బాదుకుంటూ విలపించారు. తండ్రి తన పిల్లల ముఖాలను చివరిసారి చూస్తూ పడిన వేదన అక్కడున్న ప్రతి ఒక్కరినీ కదిలించింది. “నా పిల్లలు నాకు తిరిగి వస్తారా..?“ అంటూ తండ్రి విలపించిన మాటలు విన్నవారి హృదయాలను మెలిపెట్టాయి. పిల్లల పాదాలను పట్టుకుని రోదించిన ఆ తండ్రిని ఓదార్చడం ఎవరి వల్లా కాలేదు. గ్రామంలోని పెద్దలు, బంధువులు, స్నేహితులు ధైర్యం చెప్పేందుకు ప్రయత్నించినా, కన్నబిడ్డలను కోల్పోయిన తండ్రి బాధకు మాటలు సరిపోలేదు. చిన్నారుల



అంతిమయాత్రలో గ్రామం మొత్తం పాల్గొంది. ఇళ్లలో ఉన్నవారు బయటకు వచ్చి కన్నీటి వీడ్కోలు పలికారు. మహిళలు బోరున విలపించగా, పురుషులు సైతం కళ్లలోని నీటిని దాచుకోలేకపోయారు. సాధారణంగా పిల్లల కేరింతలతో కళకళలాడే వీధులు ఆ రోజు రోదనలతో మారుమోగాయి. తోటి చిన్నారులు తమ స్నేహితుల మృతదేహాలను చూసి మౌనంగా నిల్చున్నారు. “నిన్న మా వెంట ఆడుకున్నారు... ఈరోజు ఇలా ఎలా అయ్యారు?“ అని అమాయకంగా ప్రశ్నించిన పిల్లల మాటలు అక్కడున్న వారిని మరింత కలచివేశాయి. గ్రామ పెద్దలు, స్థానికులు సైతం కన్నీటి పర్యంతమయ్యారు. “ఏ పాపం చేశారయ్యా ఆ పిల్లలు...?“ అంటూ పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక కుటుంబంలో ఏర్పడిన విభేదాలు చివరకు ఇద్దరు అమాయక చిన్నారుల జీవితాలను బలిగొనడం గ్రామ ప్రజలను తీవ్రంగా కలచివేసింది. పెద్దల మధ్య కలహాలకు పిల్లలు బలికావడం అత్యంత విషాదకరమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఫాదర్స్ డే రోజున తండ్రి చేతిని పట్టుకుని నడవాల్సిన ఇద్దరు చిన్నారులు, అదే రోజు తండ్రి భుజాలపై చివరి ప్రయాణం చేయడం గ్రామ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసింది. తండ్రి కళ్లలో కనిపించిన ఆ బాధ, ఆ రోదన, ఆ నిస్సహాయతను చూసిన గుర్రాలపాడు గ్రామ ప్రజలు ఇప్పటికీ తేరుకోలేకపోతున్నారు. ఆ రోజు ఒక్క కుటుంబమే కాదు... ఒక్క తండ్రే కాదు... ఊరంతా ఏడ్చింది. ఫాదర్స్ డే రోజున గుర్రాలపాడు గ్రామం కన్నీటి దినాన్ని చూసింది.

### చిన్నారులకు నివాళి అర్పించిన ఏదులాపురం చైర్‌పర్సన్ అనిత

గుర్రాలపాడులో కుటుంబ కలహాల నేపథ్యంలో చోటుచేసుకున్న విషాద ఘటనలో ఇద్దరు చిన్నారులు మృతి చెందిన సంఘటన ప్రతి ఒక్కరినీ కలచివేసింది. ఈ దుర్ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన ఏదులాపురం చైర్‌పర్సన్ అనిత చిన్నారుల మృతికి సంతాపం తెలుపుతూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్న నేపథ్యంలో చైర్‌పర్సన్ అనిత చిన్నారుల నివాసానికి చేరుకుని వారి పార్థివ దేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. చిన్న వయసులోనే అమాయక చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆమె అన్నారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ కుటుంబాల్లో తలెత్తే సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని సూచించారు. క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు కుటుంబాలను శాశ్వతంగా విషాదంలోకి నెట్టివేస్తాయని పేర్కొన్నారు. ముఖ్యంగా పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆమె కోరారు. గ్రామ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని చిన్నారులకు నివాళులు అర్పించారు. చిన్నారుల మృతితో గ్రామమంతా విషాదంలో మునిగిపోయిందని స్థానికులు తెలిపారు. అమాయక పిల్లలు ఇలాంటి ఘటనకు బలికావడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చైర్‌పర్సన్ అనిత మాట్లాడుతూ, బాధిత కుటుంబ సభ్యులకు మానసిక ధైర్యం అవసరమని, గ్రామ ప్రజలంతా వారికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ విషాద ఘటన గ్రామ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. చిన్నారుల ఆత్మలకు శాంతి చేకూరాలని, ఇలాంటి ఘటనలు మరెక్కడా జరగకూడదని గ్రామస్తులు ప్రార్థించారు. చిన్నారుల మృతితో వారి కుటుంబంలోనే కాకుండా గ్రామమంతటా విషాద వాతావరణం నెలకొంది. చైర్‌పర్సన్ అనిత నివాళులర్పించడం ద్వారా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడంతో పాటు గ్రామ ప్రజలకు కూడా ఓదార్పునిచ్చారు. అనితతో పాటు వైఎస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కౌన్సిలర్ బుర్ర మహేష్ కడవ నవీన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బానోత్ కిషోర్ బోయిన సాయి మద్దులపల్లి



# ప్రేమ.. పెళ్లి..పేరుతో ఖాకీ వంచన

**చంద్రుగొండ ప్రభాతవార్త**

**ఏడేళ్లుగా ప్రేమించి శారీరక వాంఛలు తీర్చుకొని.. కట్నం కోసం వేరే యువతి మెడలో తాళి కట్టేందుకు సిద్ధమైన ఖా( కీ)చకుడు.**

**మోసాన్ని పసిగట్టి నిలదీసిన బాధితురాలు.**

**మాయమాటలతో మళ్ళీ నమ్మించేందుకు ప్రయత్నాలు.**

**కొత్తగూడెం డిఎస్పీ ని ఆశ్రయించిన బాధితురాలు, కుటుంబ సభ్యులు.**

**చంద్రుగొండ మండలంలో హాట్ టాపిక్ గా మారిన టీఎస్ఎస్పి కానిస్టేబుల్ బాగోతం.**

**ఏడు అడుగులు వేద్దాం అనుకున్నారు.........ఏడేళ్లగా ప్రేమించుకుంటున్నారు...కానిస్టేబుల్ ఉద్యోగం రాగానే ప్రియురాలికి ముఖం చాటేసాడు.మరో అమ్మాయితో పెళ్లికి సిద్ధమయ్యాడు.....ఈనెల 24న పెండ్లి పీటలు ఎక్కనున్న టి ఎస్ ఎస్ పి కానిస్టేబుల్......ప్రియురాలు నిలదీయడంతో పది లక్షలు ఆఫర్ ఇచ్చిన ప్రియుడు.....కామఖికానిస్టేబుల్ పై పోలీసులకు ఫిర్యాదు చేసిన ప్రియురాలు..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలో ఊహించని ఘటన వెలుగులోనికి వచ్చింది..మండలంలో ఎవరికి అన్యాయం జరిగిన న్యాయం కోసంపోలీసు ఫిర్యాదు చేస్తారు అదే పోలీసులలో ఉన్న కామ పిశాచా ల బారిన పడిన అమాయక గిరిజన అమ్మాయిలను ప్రేమించాను అంటూ నమ్మించి పెళ్లి చేసుకుంటానని నమ్మవలకి తన కామ కోరికలన్నీ తీర్చుకొని ముఖం చాటేస్తున్న కానిస్టేబుల్ పై అదే శాఖ ఉన్నత అధికారులు ఎలాంటి. చర్యలు తీసుకుంటారూ ..? కానిస్టేబుల్ పై జిల్లా ఎస్పీ కఠిన చర్యలు తీసుకుంటారో? లేదో?.. వేచి చూడాల మరి.వివరాల్లోనికి వెళ్ళితే ములుగు జిల్లా. కన్నాయిగూడెం మండలం కంతనపల్లి గ్రామానికి చెందిన ఓ నిరుపేద గిరిజన కుటుంబం ఉందిఆ కుటుంబంలో నలుగురు అమ్మాయిలు జన్మించారు తల్లి మరణించడంతో తండ్రి పెరాల్సిస్ వచ్చి మంచానికి పరిమితం కాగా 4వ అమ్మాయి చదువు నిమిత్తం 2017లో సత్తుపల్లి లో.మదర్ తెరిసా కాలేజీలో బిఈడి చదువుతుండగా అదే కాలేజీలో బీటెక్ చదువుతున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం దామరచర్ల గ్రామం బిసి సామాజిక వర్గానికి చెందిన అబ్బాయి పరిచయం అయ్యాడు పరిచయం కాస్త ప్రేమగా మారి ఏడు అడుగులు... వేద్దామనుకున్నారు ఏడు సంవత్సరాలుగా పైగా ప్రేమించుకుంటున్నారు ఇద్దరు కలిసి హైదరాబాద్ తో పాటు పలు ప్రాంతాలకు టూర్లు కూడా తిరిగారు ఆ అమ్మాయిని అన్ని రకాలుగా వాడుకున్నాడు ఇద్దరు కు ఉద్యోగాలు వచ్చిన తర్వాత పెళ్లి చేసుకుందాం అనుకున్నారు ఇంతలోనే 2024న టి ఎస్ ఎస్ పి కానిస్టేబుల్ గా ఉద్యోగం సాధించాడు ఆపై ట్రైనింగ్ కూడా పూర్తి చేసుకున్నాడువరంగల్ ఫోర్త్



బెటాలియన్ కానిస్టేబుల్ గా ఉద్యోగం చేస్తున్నారుఅమ్మాయి కూడా ఉద్యోగం వేటలో ప్రయత్నాలు చేస్తున్నారు ఈ క్రమంలోనే అధిక కట్నం మోజులో ప్రియురాలకి మొఖం చాట్ చేయాలని నిర్ణయించుకున్నాడు ప్రియురాలికి ఎలాంటి అనుమానం రానివ్వకుండా ప్రతిరోజు ఫోన్లతో పాటు చాటింగ్ చేస్తూ ఆ అమ్మాయినే పెళ్లి చేసుకుంటాడు అన్న రీతిలో నటించి నమ్మిస్తూ ...... గత నెల 13న వేరే అమ్మాయితో ఎంగేజ్మెంట్ చేసుకున్నాడు ప్రియురాలుకు స్నేహితులు ద్వారా సమాచారం రావడంతో ఒక్కసారిగా నిబ్బరపోయి ప్రియుడు కి ఫోన్ చేసి అడగగా అవును అది నిజమే అన్నాడు నన్ను పెళ్లి చేసుకుంటా అన్నావు అన్ని రకాలగా వాడుకున్నావు అని నిలదీయగా అప్పుడు కూడా ప్రియురాలి మోసం చేశాడు మా అమ్మానాన్నలు ఇంటికి రమ్మన్నారు తీరా వెళితే పెళ్లి సంబంధం చూడాలని చెప్పారు తీరా అక్కడికి వెళ్లిన తర్వాత ఎంగేజ్మెంట్ చేశారు నాకు కాస్త సమయం ఇస్తే మా అమ్మ నాన్నలను ఒప్పించి నిన్నే పెళ్లి చేసుకుంటాను అన్నాడు .అయినా వినకుండా నిన్ను నమ్మను అంటూ అమ్మాయి నేరుగా ప్రియుడు ఇంటికి దామరచర్ల బయలుదేరింది దీంతో ఇంటికొస్తే గొడవలు అవుతాయి పరువు పోతుందని భావించిన ప్రియుడు మణుగూరు చేరుకొని ప్రియురాలు కాళ్ళ వేళ్ళ పై పడి వేడుకున్నాడు ఒప్పించి నమ్మించి అమ్మాయిని ఇంటికి రానివ్వకుండా ఆపగలిగాడు అనుమానం రాకుండా ప్రతిరోజు ప్రియురాలతో మాట్లాడుతూనే ఉన్న ప్రియుడు ప్రవర్తన పై నిగా పెట్టిన ప్రియురాలు కిఈనెల 24 అనగా మరో రెండు రోజుల్లో ములకలపల్లి మండలం సాపరాల పల్లి కి చెందిన అమ్మాయి తో పెళ్లి పీటలు ఎక్కనున్నట్లు తెలియడంతో శనివారం కొత్తగూడెం డిఎస్పి కార్యాలయానికి చేరుకొని ఫిర్యాదు చేయబోగా అక్కడే ఉన్న చంద్రుగొండ ఎస్సై శివరామ కృష్ణకు ఫిర్యాదు ఇవ్వడంతో ఆదివారం ఉదయం చంద్రుగొండ స్టేషన్ కి రావాల్సిందిగా బాధితురాలకి తెలిపారు ఆదివారం స్టేషన్ కి వచ్చిన బాధితురాలకి స్థానిక పోలీసులు సరైన సమాచారం ఇవ్వకపోగా కనీసం పట్టించుకోకపోవడంతో అటుగా వెళ్లిన ప్రభాత వార్త ప్రతినిధికి తమ గోడును వివరించారు తమది ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం కంతనపల్లి గ్రామం 2017లో సత్తుపల్లి లో ఉన్న మదర్ తెరిసా కాలేజీలో బిఈడి చదువుతున్న సమయంలో చంద్రుగొండ మండలం దామరచర్ల గ్రామానికి చెందిన అబ్బాయితో పరిచయం అయింది పరిచయం కాస్త ప్రేమగా మారి పెళ్లి చేసుకుందామనుకొని గత ఏడు సంవత్సరాల కు పైగా ప్రేమించుకున్నాను ఉద్యోగాలు వచ్చిన తర్వాత పెళ్లి చేసుకుందాం అనుకున్నా తీరా ఆయనకి 2024లో వరంగల్ మామునూరులో బెటాలియన్ కానిస్టేబుల్ గా ఉద్యోగం వచ్చింది ప్రస్తుతం అక్కడే విధులు నిర్వహిస్తున్నాడు నేను కూడా ఉద్యోగం సాధించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాను ఈ లోగా నాకు తెలియకుండా అతని వేరే అమ్మాయితో ఈ నెల 24న ములకలపల్లి మండలం సాపరాల పల్లి కి చెందిన పేరే అమ్మాయితో పెళ్లి చేసుకోబోతున్నట్లు తెలిసింది నన్ను ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి నన్ను శారీరకంగా మానసికంగా అన్ని రకాలుగా వాడుకొని తీరా ఉద్యోగం రావడంతో నన్ను మోసం చేసి వేరే అమ్మాయితో జరిగే పెళ్లి వెంటనే నిలిపివేసి మా ఇద్దరికీ పెళ్లి చేయాలని కోరింది ..కామ కానిస్టేబుల్ పై ఆర తీయగా గతంలో వేరే అమ్మాయిని కూడా మోసం చేసినట్లు తెలుస్తుంది ఖాకీ డ్రెస్ వంటి పైకి రాకమునుపే కామముతో కళ్ళు మూసుకుపోయే కానిస్టేబుల్. ఇక ఆయన సర్వీసులో ఖాకి చొక్కా ని అడ్డం పెట్టుకొని ఎందరి అమాయకుల నుమోసం చేస్తాడో చెప్పనక్కర్లేదు అనుకుంటా జిల్లా ఉన్నత అధికారులు ఈ కామ కానిస్టేబుల్ పై కట్టిన చర్యలు తీసుకుంటారా లేక కాముగా ఉంటారు వేచి చూడాలి మరిఇదే విషయంపై ఎస్సై శివరామకృష్ణ ని వివరణ కోరగా ప్రేమించి మోసం చేశాడని బాధితురాలు. శనివారం సాయంత్రం జిల్లా డీఎస్పీ ఆఫీసులో ఫిర్యాదు ఇవ్వటనికి వచ్చారు అక్కడే ఉన్న నాకు అందజేశారు తెలిపారు ఆదివారం ఉదయం మీరు వస్తే పిలిపించి మాట్లాడతా అని చెప్పాను ఆ ఫిర్యాదులో మాత్రం మా ఇద్దరికీ కౌన్సిలింగ్ ఇచ్చి పెళ్లి చేయాలని కోరినట్లు ఉంది అని తెలిపారు ఆదివారం బాధితులు ఫిర్యాదు ఇవ్వమని చెప్పాను ఇస్తే వాస్తవాలు ఉంటే అతనిపై కేసు నమోదు చేయడం కూడా జరుగుతుందని అంటూ తెలిపారు

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు స్ఫూర్తి దాయకం

**పెనుబల్లి, జూన్ 21, ప్రభాతవార్త**

ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు స్ఫూర్తి దాయకమని సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. ఆదివారం పెనుబల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు కోటగిరి సుధాకర్ బాబు ఇంటి వద్ద ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి కార్యక్రమాన్ని



నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సండ్ర వెంకట వీరయ్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు ప్రొఫెసర్ జయశంకర్ దశ దిశ నిర్దేశించారన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో ముఖ్య పాత్ర పోషించారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి ఆయన ఆశయాలు స్ఫూర్తి దాయకమని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కోసం ఆయన జీవితాన్ని త్యాగం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు, మాజీ జడ్పిటిసి చెక్కిలాల మోహన్రావు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోజు యోగా చేయడం మన యోగం....

**బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి నంబూరి....**

**సత్తుపల్లి జూన్ 21 ప్రభాత వార్త**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారంసత్తుపల్లి పిరమిడ్ ధ్యాన కేంద్రంలో యోగా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ యోగ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి నంబూరు



రామలింగేశ్వర రావు పాల్గొని మాట్లాడుతూయోగ అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదు, మన శరీరం, మనస్సు ఆత్మ మధ్య సమతుల్యతను కల్పించే అద్భుతమైన సాధనం అన్నారు. నిత్య జీవితంలో యోగాను భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన, ఆనందకరమైన జీవనాన్ని గడపవచ్చునిప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపుతో ప్రపంచవ్యాప్తంగా యోగా పట్ల అవగాహన పెరిగి, కోట్లాది మంది ఆరోగ్యకర జీవన విధానాన్నిఅలవర్చుకుంటున్నారని నంబూరి అన్నారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు వీరబాబు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు పట్టణ అధ్యక్షుడు బానోతు విజయ్ జిల్లా కార్యదర్శి సురేందర్ రెడ్డి శివ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**కల్లూరు, జూన్ 21, ప్రభాతవార్త**

కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ సొంత గ్రామమైన హనుమా తండా గ్రామంలో ఆదివారం జరిగిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు, కౌన్సిలర్స్ భూక్య రాంబాయి, ఉబ్బన రాంబాబు, యాస నాగమణి శ్రీకాంత్, ఖమ్మంపాటి రాధ వీరస్వామి, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పేదవాళ్ల సొంత ఇంటికల నెరవేరుతుంది

**ఇందిరమ్మ ఇళ్లకు గృహప్రవేశాలు చేసిన ఎమ్మెల్యే డా. తెల్లం వెంకటరావు**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**

రాష్ట్రంలోనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పేదవాని సొంత ఇంటి కల నెరవేరుతోందని ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధి పొందిన ప్వేద ఇల్లు



నిర్మించుకోవడం ఆనందంగా ఉందని భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకటరావు అన్నారు దుమ్ముగూడెం మండలంలోని చిన్న బండి రేవు గ్రామంలో నూతనంగా లబ్ధిదారులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్లకు ఎమ్మెల్యే ఆదివారం గృహప్రవేశాలు చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావు మాట్లాడుతూ ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు నూతనంగా ఇల్లు నిర్మించుకున్న వారికి వస్త్రాలను సమర్పించారు అలాగే లబ్ధిదారులు తమ ఇంటికి వచ్చిన స్థానిక ఎమ్మెల్యే ను శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెల్లం హరికృష్ణ అన్నే సత్యనారాయణమూర్తి పూజారి సూర్యచంద్రరావు వీరమాచినేని వినిల్ సర్పంచులు మట్ట వెంకటేశ్వరరావు సుబ్బారావు పలువురు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఆదివాసి పిల్లలకు దుస్తులు పంపిణీ

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలం మారుమూల గ్రామమైన సిరిగుండంలో నివసిస్తున్న ఆదివాసి కుటుంబాలకు చెందిన చిన్న పిల్లలకు లక్ష్మీ నగరం గ్రామంలోనున్న సిటీ స్టైల్ బట్టల షాపు యజమాని కటుకూరి మోహన్ కుటుంబ సభ్యులు ఆదివారం దుస్తులు పంపిణీ చేశారు నారాయణరావుపేట సర్పంచ్ కల్లూరి ఆదినారాయణ చేతులమీదుగా పిల్లలకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఫాదర్స్ డే సందర్భంగా బట్టల షాపు యజమాని కటుకూరి మోహన్ కుమారుడు రుహన్ పిల్లలకు దుస్తులు అందించారు ఈ సందర్భంగా సర్పంచ్ ఆదినారాయణ మాట్లాడుతూ నిరుపేద ఆదివాసి పిల్లలకు దుస్తులు పంపిణీ చేయడం సంతోషమని అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



## పార్టీ భవిష్యత్తు నిర్మాణానికి యువతే కీలకం

**నియోజకవర్గ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి కి ఎమ్మెల్యే పాయం ఘన సన్మానం**

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్గా నూతనంగా నియమితులైన ఎడమ కంటి సుధాకర్ రెడ్డిని ఆదివారం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, "కాంగ్రెస్ పార్టీకి యువతే వెన్నెముక. సుధాకర్ రెడ్డి నియామకంతో నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్కు మరింత బలం చేకూరింది" అని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం యువత సంక్షేమం, ఉపాధి కల్పనకే అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో యూత్ కాంగ్రెస్ను బలోపేతం చేయాలి. పార్టీ సిద్ధాంతాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను యువతలోకి విస్తృతంగా తీసుకెళ్లాలి. రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి, 200 యూనిట్ల ఉచిత కరెంట్ వంటి పథకాలతో ప్రజలకు మేలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి యువత అండగా నిలవాలి" అని సుధాకర్ రెడ్డికి ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి ,యువజన నాయకులు భజన ప్రసాద్ ,ఇంగువ రమేష్, దామోదర్ రెడ్డి, మహంకాళి రాములు,నునుం నాగిరెడ్డి,నవీన్,పార్ధు తదితరులు పాల్గొని సుధాకర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.






## రైతు పేరుతో బిఆర్ఎస్అబద్ధాల ప్రచారం

### పదేళ్ల దోపిడీని కప్పిపుచ్చే కుట్ర: కాంగ్రెస్ ఫైర్

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**

పదేళ్లపాటు రైతులను నిలువునా దోచుకున్న బీఆర్ఎస్ పార్టీ, ఇప్పుడు రైతు పేరుతో అబద్ధాల ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని కాంగ్రెస్ నాయకులు ధ్వజమెత్తారు. ఆదివారం బూర్గంపహాడ్ ప్రెస్ క్లబ్లో జరిగిన మీడియా సమావేశంలో వారు బీఆర్ఎస్ ఆరోపణలను ఖండించారు. కాళేశ్వరం పేరుతో లక్ష కోట్లు దోచుకుని, మేడిగడ్డ కుంగిపోయేలా చేసింది ఎవరు? కమీషన్ల కోసం ప్రాజెక్టులను ఏటీఎంలుగా మార్చుకుంది ఎవరు?" అని కాంగ్రెస్ నేతలు ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో రైతుబంధు పేరుతో వడ్డీ వ్యాపారులకు, భూస్వాములకే లబ్ధి




చేకూరిందని, కౌలు రైతులు, నిజమైన సాగుదారులను గాలికొదిలేశారని ఆరోపించారు. రైతు భరోసా ఇప్పటికే రెండు విడతలుగా నిధులు విడుదల చేశాం అని అన్నారు.దేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా 2 లక్షల వరకూ రైతు రుణమాఫీ ఒకే విడతలో చేసి చూపించాం. 22 లక్షల మంది రైతులకు 18 వేల కోట్లు మాఫీ చేశాం. బీఆర్ఎస్ పదేళ్లలో చేసింది 29 వేల కోట్లే అని గుర్తు చేశారు.24 గంటల ఉచిత కరెంట్ యథాతథంగా కొనసాగిస్తున్నాం. రైతువేదికలు అనేది బీఆర్ఎస్ సృష్టించిన అబద్ధం. నాణ్యమైన విద్యుత్ కోసం మా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. గత సీజన్లో కేంద్రం ఇచ్చిన టార్గెట్కు మించి వడ్లు కొనుగోలు చేసి సన్న వడ్లకు క్వింటాల్కు 500 బోనస్ చెల్లిస్తున్నది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని అన్నారు.రైతు బీమా పథకాన్ని కొనసాగిస్తున్నాం. బీఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్ పెట్టిన క్లెయిమ్లను కూడా తమ ప్రభుత్వం చెల్లిస్తుందని అన్నారు.40 రకాలకు బోనస్ అని ఇప్పుడు డిమాండ్ చేస్తున్న బీఆర్ఎస్, పదేళ్లలో ఒక్క పంటకు కూడా బోనస్ ఇవ్వలేదు. ధాన్యం కొనుగోలులో అవినీతి, మిల్లర్లతో కుమ్మక్కై రైతులను దోచుకుంది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని కాంగ్రెస్ నేతలు విమర్శించారు.బీఆర్ఎస్ ది జంగ్ సైరన్ కాదు, దోపిడీని కప్పిపుచ్చే సైరన్. కాం రైతులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తే సహించం అని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడమ కంటి సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు పూలపల్లి సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల వేణు తదితరులు పాల్గొన్నారు.




పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ

# సంపూర్ణ ఆరోగ్యానికి వ్యాయామం ఎంతో అవసరం

కొత్వాల శ్రీనివాసరావు.



**పాల్వంచ టౌన్,జూన్ 21,ప్రభాత వార్త:** ప్రతి వ్యక్తి సంపూర్ణ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే నిత్య జీవితంలో వ్యాయామం, యోగ,నడకను తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం పాల్వంచ మండలం సోములగూడెం అటవీ ప్రాంతంలోని నందన వనంలో వాకర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాయామ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాల్గొన్నవారితో కలిసి సుమారు 5 కిలోమీటర్ల మేర నడక నిర్వహించడంతో పాటు నందనవనంలోని వ్యాయామ పరికరాలతో వ్యాయామం చేశారు.అనంతరం కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, యోగ,వ్యాయామం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని పేర్కొన్నారు. ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడిని అధిగమించేందుకు ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో యోగ,నడక,వ్యాయామాన్ని భాగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి శిరశెట్టి కాంతారావు, గోవిందు,మండల సత్యనారాయణ,గంధం నరసింహారావు, రవి, రాంబాబు, సంపత్, హుత్తసేన్ గౌడ్,సునీల్,శ్రీనివాస చారి, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ తహసీల్దార్‌గా పదోన్నతి పొందిన బానోత్ బిక్కులాల్‌కు ఘన సన్మానం.

పాల్వంచ టౌన్,జూన్ 21,ప్రభాత వార్త:



పాల్వంచ మండలం పాండురంగాపురానికి చెందిన బానోత్ బిక్కులాల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ హోదా నుంచి డిప్యూటీ తహసీల్దార్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా పాల్వంచ పాత ఆర్డీఓ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వీరబాబు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందిస్తూ ఉన్నత పదవిలో విజయవంతంగా బాధ్యతలు నిర్వహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో దేవీలాల్ నాయక్,భరగడి అభిషేక్, పవన్,మంగీలాల్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవి,సుందర్ తదితరులు పాల్గొని బానోత్ బిక్కులాల్‌కు అభినందనలు తెలియజేశారు.

## గ్రంధాలయంలో యోగా దినోత్సవం

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 21 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని గ్రంథాలయంలో యోగ దినోత్సవం నిర్వహించారు. గ్రంథ పాలకులు జి మణి మృదుల మాట్లాడుతూ... యోగ కేవలం వ్యాయామం మాత్రమే కాదు ప్రాణాయాలం శ్వాస నియంత్రణ ధ్యానం, ఆసనాల ద్వారా శరీరం, ఆత్మ ఏకం చేసి ఒక సంపూర్ణ జీవన విధానం యోగా ద్వారా మనసు ప్రశాంతంగా ఉంటుందని వక్తలు తెలిపారు. ఒత్తిడిని ఆందోళన తగ్గించి మనసును ప్రశాంతంగా ఉంచుతుంది ప్రాణయామం వంటి శ్వాస వ్యాయామాలు ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచుతుంది రక్తపోటును నియంత్రిస్తుంది గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది మరియు కండరాలను పెంచుతుంది యోగా చేయటం వల్ల జ్ఞాపక శక్తి, ఏకాగ్రత పెరుగుతుంది కావున పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థిని విద్యార్థులు ఒత్తిడికి లోనవుతున్న పాఠకులు రోజు ఒక పది నిమిషాలు అయినా యోగా చేయడం వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగినది.

## గౌతంపూర్ జిమ్ను పునర్నిర్మించేలా చూడాలి

ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ కు వినతి



**రుద్రంపూర్, జూన్ 21 ప్రభాతవార్త:** సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలో ఉన్న గౌతమ్ పూర్ కాలనీ లో ఉన్న వ్యాయామశాల శిథిలావస్థలో ఉన్నందున గౌతమ్ పూర్ కాలనీ లో నివసిస్తున్న సింగరేణి ఉద్యోగులు యువకులు, అందరూ కలిసి కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ను కలిసి వినతి పత్రం అందించారు. ముఖ్యంగా వ్యాయామశాల ప్రారంభించి చాలా సంవత్సరాలు అవుతున్నది, పురాతనమైనందున బిల్డింగ్ యొక్క పైకప్పు పెచ్చులు ఊడుతూ జిమ్ చేసేటప్పుడు మీద పడుచున్నవి, వ్యాయామశాలలో ఉన్న పరికరాలు 25 సంవత్సరాల నుండి వాడడం జరుగుతుంది, చాలా పాతవి అవ్వడంతో వర్షానికి తుప్పు పట్టినవి, కావున వాటి స్థానాల్లో కొత్తవి ఇప్పించాల్సిందిగా వారు కోరడమైనది, దీనికి రజాక్ స్పందించి మాట్లాడుతూ... గతంలో కూడా యాజమాన్యానికి వ్యాయామశాల మీద రెప్రెజెంటేషన్ ఇవ్వడం జరిగింది, ఈ సమస్యను కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు దృష్టికి తీసుకెళ్లి వ్యామశాలను రిపేర్ చేసే విధంగా చూస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శులు చిలుక రాజయ్య, ఎండి సత్తార్ పాషా, ఈ మోహన్ రెడ్డి, మల్లికార్జున్, నాయకులు చందులాల్, కట్ట నరసింహారావు, దిల్దార్ ఖాన్, శ్రీకాంత్ శర్మ, జక్కుల సత్య నారాయణ, కాసర్ల సంపత్,వ్యాయామశాల సభ్యులు జి.వెంకటేశ్వర్లు,ఎం. శాంతి,పి.మల్లికార్జున్, ఎం రవి, భాను ప్రసాద్, అభిషేక్, ఋషి కుమార్, ప్రేమ్, భానుతేజ, విగ్నేష్, వెంకట్, శివ, జగదీష్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

జూలూరుపాడు, ప్రభాతవార్త,, జూన్ 21:




ఆరోగ్య జీవన యాత్ర సభ్యుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ధ్యానం, ఆసనాలు, మొక్కలు నాటారు. జూలూరుపాడు జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జీవన యాత్ర సభ్యులు అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించి యోగా ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా యోగా శిక్షకుడు వేల్పుల బోస్ మాట్లాడుతూ ధ్యానం, యోగా ఆసనాలు వేయడం ద్వారా మనిషి జీవన విధానంలో మార్పు వస్తుందన్నారు. ప్రతి రోజు వాకింగ్, యోగా, ధ్యానం, శారీరక శ్రమతో కూడిన పనులు చేయాలన్నారు. ప్రోటీన్‌తో కూడిన పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. శరీరానికి హాని కలిగించే ఆహారాన్ని తీసుకోకపోవడం మేలని, ప్రతి ఒక్కరూ జీవనశైలి మార్చుకోవాలని కోరారు. వెంగన్నపాలెం వైకుంఠ ధామంలో రావి, మర్రి మొక్కలను నాటారు.

## విద్యుదాఘాతంతో ఆవు మృతి

జూలూరుపాడు, ప్రభాతవార్త, జూన్ 21:



మండల పరిధిలోని గాంధీనగర్ గ్రామంలో మాలోతు రాంబాబు రైతుకు చెందిన పాడిఆవు ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో ఆదివారం మృతి చెందింది. కొద్దిరోజుల క్రితం గ్రామంలో విద్యుత్ లైన్ల మరమ్మత్తులు చేశారు. ఈ నేపథ్యంలోనే రాత్రి సమయంలో వైర్లు తెగి ప్రమాదం సంభవించింది. మృతి చెందిన ఆవు విలువ సుమారు 80 వేలు ఉంటుందని స్థానికులు తెలిపారు. సంఘటన స్థలాన్ని గ్రామ పంచాయతీ సర్పంచ్ బానోతు మంగులాల్ సందర్శించి ప్రమాద వివరాలను తెలుసుకున్నారు.

## పెద్దమ్మతల్లి ఆలయంలో భక్తుల రద్దీ

పాల్వంచ టౌన్, జూన్ 21, ప్రభాత వార్త:



శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో భక్తుల రద్దీ నెలకొంది. పరిసర గ్రామాలతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నలు మూలల నుంచి,ఇతర జిల్లాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించు కున్నారు. తమ కుటుంబా లు సుఖశాంతులతో ఉండాలని ప్రార్థిస్తూ బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా దేవాలయ ఆవరణ లోని శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అన్నప్రాశనలు,వాహన పూజలు, తలనీలాల సమర్పణ, ఒడిబియ్యం, చీరలు, కనుములు తదితర మొక్కులను చెల్లించి అమ్మవారిని, స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక దర్శన క్యూలైన్లు,ఉచిత పులిహోర ప్రసాద వితరణ,మంచినీటి సౌకర్యం తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది పర్యవేక్షించారు.ఆదివారం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.

## ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళి

పాల్వంచ టౌన్,జూన్ 21 (ప్రభాత వార్త):



తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకుని పాల్వంచ ఉద్యమకారుల ఆధ్వర్యంలో ఆదివారం దమ్మపేట సెంటర్‌లో ఘనంగా నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితాన్నే అంకితం చేశారని కొనియాడారు.తెలంగాణ ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను విశ్లేషించి, విద్యావంతుల్లో ఉద్యమ చైతన్యం నింపడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.1952 ముల్కీ ఉద్యమం,1969 తెలంగాణ ఉద్యమం నుంచి 2001-2011 మధ్య జరిగిన మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు జయశంకర్ సిద్ధాంతాలు ప్రజలకు మార్గదర్శకంగా నిలిచాయని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక మంది ఉద్యమకారులు ప్రాణత్యాగాలు చేశారని గుర్తు చేశారు.ఆ ఉద్యమ ఫలితంగానే 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నిధులు, నీళ్లు,ఉద్యోగాలు, నియామకాలు,కాంట్రాక్ట్ పనుల్లో తెలంగాణ యువతకు, నిరుద్యోగులకు పూర్తి ప్రాధాన్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. హామీలు నెరవేరని పక్షంలో తెలంగాణ హక్కుల సాధన కోసం సామాజిక ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు బరగడి దేవదానం,శ్రీపాద సత్యనారాయణ,షేక్ నబీ సాహెబ్,శనగ రామచందర్ రావు,శనగ వెంకటేశ్వర్లు, వీరాచారి,మణి,రాము తదితరులు పాల్గొన్నారు.

# దైవదత్తాలు కాదు శాస్త్రీయ అంశాలే ప్రగతికి సోపానాలు

## పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు

బోనకల్, ప్రభాతవార్త



శాస్త్రీయ దృక్పథంతో మాత్రమే సమాజం పురోగమిస్తుందని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో దైవదత్తం శాస్త్రీయత అనే అంశంపై స్టడీ సర్కిల్ జరిగింది. కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. పల్లా కొండలరావు మాట్లాడుతూ దేవుని పేరుతో మనిషి సృష్టించిన మూఢత్వపు ఆలోచనలు, ఆచారాలు సమాజ ప్రగతికి ఆటంకం కలిగిస్తాయన్నారు. సమాజం నిరంతరం మారుతుంటుందనీ ఆ మార్పు పురోగమనం వైపు ఉండేలా చూసేది శాస్త్రీయ దృక్పథం కలిగిన అభ్యుదయ శక్తులు కాగా యథాతథంగా సమాజం ఉండేలా చేసేవి మతోన్మాద ఛాందస శక్తులని తెలిపారు. ఏమిటి ఎందుకు ఎలా అనే సైంటిఫిక్ టెంపర్ ను చిన్నప్పటి నుంచి పిల్లల్లో నేర్పకపోతే సమాజం తిరోగమనం వైపు వెళుతుందన్నారు. తొంభై శాతం నాస్తికులు ఉన్న చైనా అన్ని రంగాల్లో దూసుకుపోతుంటే అడుగడుగునా దేవుళ్ళకు మొక్కే భారత్ అన్నింటా వెనకబడుతోందన్నారు. సమాజం బాగుపడాలంటే మూఢత్వం కంటే విజ్ఞానం పెరగాలన్నారు. ఒ గుడి కడితే లోపల, బయటా రెండు రకాలుగా అడుక్కునే బిచ్చగాళ్ళు తయారవుతారన్నారు. అదే ఒ బడి కడితే ఎందరో మేధావులు, మహానుభావులు తయారై దేశంలో ఏ రకమైన బిచ్చగాళ్ళు లేకుండా చేస్తారని తెలిపారు. అయితే మతం పేరుతో సాగే భావజాలం వ్యాప్తి చెందినంత తేలికగా వైజ్ఞానిక బోధనలు ప్రజల మెదళ్ళకు ఎక్కించలేక పోతుండడం బాధాకరమన్నారు. వేమన పద్యాలు చెప్పినంత సులువుగా వైజ్ఞానిక బోధనలు ప్రజల భాషలో తేలిక ఉదాహరణలతో చెప్పగలిగే బోధకులు పెరగాలన్నారు. సమాజంలో ఏ అభివృద్ధి అయినా, వస్తువు అయినా ఆఖరుకు పూజారులు, పాస్టర్లు వాడే, అనుభవించే సౌకర్యాలు సైతం సైన్స్ ద్వారా కనుగొన్నవేనని తెలిపారు. మతంలో ఉన్న మంచిని స్వీకరిస్తూనే మూఢత్వంపై పోరాటం చేయాలన్నారు. ప్రతి గ్రామంలో విద్యాలయాల్లో శాస్త్రీయ అంశాలు బోధించాలని కోరారు. దేవుడిపై పోరాడడం కంటే మనిషే తోటి మనిషికి సాయం చేయగలిగే దైవత్వం పెంచుకోవాలని సూచించారు. కరోనా సమయంలో అన్ని మతాల దేవాలయాలు మూతబడితే కాపాడిన దేవుళ్ళు ఎవరిని ప్రశ్నించారు. సర్వకాల సర్వావస్థలలోను దైవదత్తాలు కంటే శాస్త్రీయ అంశాలు మాత్రమే మానవాళికి ప్రయోజనం కలిగిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్, సిఐటియు నాయకులు గుగులోతు నరేష్, పి.వి.అప్పారావు, చలమల హరికిషన్ రావు, బొప్పాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

బోనకల్, ప్రభాతవార్త:




స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 12 అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి నళిని అధ్యక్షతన ఆదివారంఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యోగ గురువు ఆత్మకూరు. నాగేశ్వరరావు విద్యార్థిని విద్యార్థులకు యోగ వల్ల కలిగే ప్రయోజనాలు చెప్పారు. ప్రాణాయామాలు ,ధ్యానం ఒత్తిడి నిర్వహణ కెరియర్ గార్డెన్స్ ఆరోగ్యకరమైన జీవన శైలి పై సమగ్ర అవగాహన కల్పించారు . నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు మానసిక ఒత్తిడిని అధిగమించి లక్ష్యాలను సాధించాలంటే యోగా, ప్రాణాయామం మరియు ధ్యానం వంటి సాధనాలు ఎంతో అవసరం అని పేర్కొన్నారు. యోగ ద్వారా శారీరక ఆరోగ్యం మాత్రమే కాకుండా, మానసిక ప్రశాంతత ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని వివరించారు .విద్యార్థులు తమ దినచర్యలో కనీసం 30 నిమిషాలు యోగ సాధనకు కేటాయించాలని సూచించారు. యోగాసనాలు , ప్రాణయామ సాధన జ్ఞాన విధానాలను ప్రత్యక్షంగా నేర్పించి విద్యార్థులతో సాధన చేయించారు విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని యోగ ప్రయోజనాలను తెలుసుకొని ప్రతిరోజు యోగాసనాలు చేస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటామని సంకల్పించారు. యోగ గురువును కళాశాల సిబ్బంది సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చరిత్ర అధ్యాపకులు మరియు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి. తిరుపతిరావు , జొనాథన్ బాబు, రాజేంద్ర కుమార్, లక్ష్మీకాంతం, పద్మావతి, రామకృష్ణ ,రమేష్ ,రాజేంద్ర, ప్రియ కుమార్ రెడ్డి ,మురళీకృష్ణ ,శాంతి ప్రియ, యు డి సి మదర్ సాహెబ్, జశ్వంత్, బుజ్జమ్మ, అరుణ మరియు విద్యార్థులు మొదలవారి పాల్గొన్నారు.

# 199394 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ముదిగొండ ప్రభాతవార్త



ముదిగొండ మండలంలోని ముత్తారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 199394 విద్యా సంవత్సరంలో చదువుకున్న 42 మంది పూర్వ విద్యార్థులు ఆదివారం జీఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. దాదాపు మూడు దశాబ్దాల అనంతరం కలుసుకున్న పూర్వ విద్యార్థులు తమ పాఠశాల జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి అప్పటి ఉపాధ్యాయులు కోటిరెడ్డి, చంద్రయ్య, బ్రహ్మారెడ్డి, నర్సింహారావు, పిచ్చిరెడ్డి, వెంకట అప్పారావు, రత్నాకర్, స్వరూపరాణి, రాజ్యలక్ష్మి, రామలక్ష్మి హాజరై విద్యార్థులతో తమ అనుభవాలను పంచుకున్నారు. ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమ్మేళనంలో ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి, సుధాకర్, యల్లయ్య, రామయ్య, రేణుక, సునీత, ఫరీదాబేగం, రాజని తదితరులు పాల్గొన్నారు. పాఠశాల రోజుల్లోని మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ అందరూ ఆనందోత్సాహాలతో గడిపారు. భవిష్యత్తులో కూడా పరస్పర సహకారంతో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని పూర్వ విద్యార్థులు నిర్ణయించారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో ముగిసింది.

# ఘనంగా యోగా దినోత్సవం వేడుకలు

యోగ గురువును సన్మానించిన జడ్జి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ప్రారంభం

మధిర జూన్ 21 ప్రభాతవార్త



ప్రపంచ యోగ దినోత్సవంను పురస్కరించుకొని ఆదివారం నియోజకవర్గ కేంద్రంలో యోగా గురువు నాళ్ళ శ్రీనివాసరావు నేతృత్వంలో కార్యక్రమాలను నిర్వహించారు. జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయవాదులు కోర్టు సిబ్బంది ఇతరఅధికారులు యోగాసనాలు వేసి కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే పలు ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో కార్యాలయాల్లో యోగాపై ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టారు. గురువు శ్రీనివాసరావును జడ్జి తో పాటు అధికారులు ఘనంగా సన్మానించారు. అలాగేపట్టణంలోని రిక్రియేషన్ క్లబ్ కల్యాణ మండపంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా శిక్షణ తరగతులను నాళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రత్యేక యోగ శిక్షణ తరగతులను మధిర పట్టణ సీఐ దోమల రమేష్ క్లబ్బు అధ్యక్షులు రామ రామ కృష్ణ తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. శ్రీ అగస్త్య పీఠము ఆధ్వర్యములో శ్రీ సుగుణానంద మహర్షిఆశీస్సులతో... యోగ శిక్షణా తరగతులను శివానంద ఆచార్య చే ఈ శిక్షణ కార్యక్రమాల నిర్వహిస్తున్నట్లు గురుజి తెలిపారు. 10 రోజుల యోగ శిక్షణ శిబిరంలో అమృతాహారం అందించబడునని తెలిపారు. సోమవారం నుండి ప్రతి రోజు 2 క్లాసులు నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి కలవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో శిక్షకు హాజరయ్యే వారికి తృణ ధాన్యపు గింజలు రాగి మాల్ట్ ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు

# స్టేడియం అభివృద్ధికి రూ. 5.50 కోట్లు మంజూరు

హర్షం వ్యక్తం చేస్తున్న క్రీడాభిమానులు క్రీడాకారులు

మధిర జూన్ 21 ప్రభాతవార్త



మధిర నియోజకవర్గ కేంద్రంలో ఏడు ఎకరాల భూమిలో క్రీడా రంగనాన్ని ఏర్పాటు చేసేందుకు గాను రూ.5.50 కోట్ల రూపాయలను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంజూరు చేశారు. పట్టణంలోని డిగ్రీ కళాశాల ప్రాంతంలో మినీ స్టేడియం నిర్మాణంతోపాటు వివిధ క్రీడాంశాలకు సంబంధించి అవసరమైన మౌలిక వసతుల కల్పనతో పాటు మైదానాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు గాను ఈ నిధులను యువజన సర్వీసులు క్రీడా మంత్రిత్వ శాఖ ద్వారా పనులను చేపట్టనున్నారు. దినదినాభివృద్ధి చెందుతున్న మధిర నియోజకవర్గం కేంద్రంలో విద్యా రంగ అభివృద్ధితోపాటు క్రీడ అంశాలలో విద్యార్థులను యువతను తీర్చిదిద్ది లక్ష్యంతో డిప్యూటీ సీఎం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఈ నిధులను మంజూరు చేసేందుకు కృషి చేశారని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పారుపల్లి విజయ్ కుమార్ పట్టణ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత రామనాథం తెలిపారు. కాగా విద్యార్థుల్లో యువతలో క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయడం కోసం డిప్యూటీ సీఎం నిధులు కేటాయించడం పట్ల క్రీడాకారులు విద్యార్థినీ విద్యార్థులు యువకులు హర్షం వ్యక్తం చేశారు భావితరాల కోసం జరుగుతున్న ఈ కృషి భవిష్యత్తులో ఈ ప్రాంతం నుండి జాతీయ అంతర్జాతీయ క్రీడలకు ప్రాతినిధ్యం వహించే క్రీడాకారులను తయారు చేసే అవకాశం మధిర ప్రాంతానికి దక్కనున్నదని విశ్రాంత ఎంఈఓ వై.ప్రభాకర్, వైస్ చైర్పర్సన్ కొనదని కుమార్ కోచ్ లు చిన్ని దోర్నాల సునీల్ అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ కాశిరెడ్డి రామనాథం వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి బెజవాడ రవిబాబు తదితరులు అభిప్రాయపడ్డారు.

# నేడు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సమావేశం

మధిర జూన్ 21 ప్రభాతవార్త

భారత రాష్ట్ర సమితి మధిర నియోజకవర్గ స్థాయి సమావేశం సోమవారం మండల పరిధిలోని దెందుకూరు శివారు లోని ఎస్సార్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించ నున్నట్లు నియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజ్ తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న సర్ ఓటర్ల నమోదు కార్యక్రమం పై బిఆర్ఎస్ పార్టీ బి ఎల్ ఏ లకు ముఖ్య కార్యకర్తలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నా మన్నారు. కార్యక్రమానికి మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు , మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తక్కెళ్ళపల్లి రవీంద్ రావు యంఎల్ సి తాతా మధుసూదన్ , మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య , ఏనుగుల రాకేష్ రెడ్డి తదితర నాయకులు హాజరుకానున్నట్లు లింగాల తెలిపారు.

# ప్రొఫెసర్ జయశంకర్‌కి ఘన నివాళి

**ఆళ్లపల్లి జూన్ 21 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో జిపిఎస్ మైలారం పాఠశాల నందు ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆదివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జోగా రాంబాబు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంత రూపకర్త ప్రముఖ విద్యావేత్త ప్రజా మేధావి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం స్వయంపాలన జీవితాంతం నిరంతర పోరాటం చేసిన మహనీయుడని అన్నారు. జయశంకర్ ఒక గొప్ప ఉపాధ్యాయుడు విద్యార్థులకు పాటలు చెప్పడమే కాదు సమాజాన్ని చదవటం నేర్పించాడని విద్య అనేది ఉద్యోగం కోసం మాత్రమే కాదని సమాజంలో జరుగుతున్న అన్యాయాన్ని అర్థం చేసుకొని ఎదుర్కొనే శక్తి ఇవ్వాలని ఆయన భావించాడు విశ్వవిద్యాలయాల్లో ఆయన చేసిన సేవలు ఎంతో గొప్పవని క్రమశిక్షణ విలువలు ప్రజాపక్ష దృక్పథం ఆయన వ్యక్తిత్వంలోనే ప్రధాన లక్షణాలని వ్యక్తి ప్రయోజనాల కోసమే కాదు సమాజ ప్రయోజనం కోసం జీవించాలని నేటి తరానికి జయశంకర్ జీవితం ఒక పాఠమని సమాజం కోసం ఆలోచించే మేధావులు ఎంత అవసరమో ఆయన నిరూపించారని అన్నారు. ఉద్యమాలు కేవలం ఆవేశంతో కొనసాగవు అవగాహనతో చైతన్యంతో నైతిక బలంతో గెలుస్తాయని తెలంగాణ చరిత్ర చెబుతుందని ఆయన అన్నారు. ఈ చరిత్రలో జయశంకర్ పేరు ఎప్పటికీ వెలుగుతూనే ఉంటుందని ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించు కుంటూ ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థి విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.






# తల్లిదండ్రుల పట్ల సదా విధేయత భావంతో మసులుకోవాలి

### మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్






**కొత్తగూడెం టౌన్, జూన్ 21 ప్రభాతవార్త:** మనం ఈ లోకానికి రావడానికి మూలాధారమైన తల్లిదండ్రుల పట్ల సదా విధేయత భావంతో మసులుకోవాలని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కర్స్‌పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్ కోరారు. అంతర్జాతీయ నాన్న దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ, తన సంతానం కోసం తమ సర్వస్వాన్ని త్యాగం చేసే తల్లిదండ్రుల పట్ల గౌరవం, విధేయత కలిగి మసులుకోవాలని కోరారు. ముఖ్యం గా వారి వృద్యాపంలో కంటికి రెప్పలా కాపాడుకోవాలి అని అన్నారు. మానవాళి మార్గదర్శి అంతిమ దైవాదేశాల గ్రంథం ఖురాన్ లో "మీ వద్ద మీ తల్లిదండ్రులలో ఒకరు కానీ ఇద్దరు కానీ ముసలి వారై ఉంటే, వారిని ఛీఉఫ్‌ఛీ అని కూడా అనకండి. వారితో చీదరించుకుంటూ మాట్లాడకండి, ఇంకా వారికోసం ఇలా, ఓ ప్రభువా! వారి పై కరుణించు. బాల్యం లో మా పై కరుణ్యం, వాత్సల్యం తో పోషించినట్లు" అని ప్రార్థించమని ఉంది కనుక ముసలితనంలో వారి బాగోగులు చూడాలి అన్నారు. మీ తండ్రి సంతోషం లోనే సృష్టి కర్త అల్లాహ్ సంతోషం ఉంది. ఆయన అయిష్టతలోనే అల్లాహ్ అయిష్టత ఉందని దేవుని మెప్పుపొందాలంటే కన్నవారికి సేవ చేయాలని ప్రవక్త ముహమ్మద్ తెలిపారని తెలిపారు. మన ఆయువు, ఆరోగ్య, ఐశ్వర్యల వృద్ధి కన్నవారి దీవెనలలో ఉన్నాయని అన్నారు. సవతి తల్లికి తండ్రి ఇచ్చిన మాట కోసం రాజ్యాన్ని త్యాగం చేసి పద్నాలుగు సంవత్సరాలు వనవాసం చేసిన రాముడు మనకు ఆదర్శం కావాలి. కళ్ళు లేని తల్లిదండ్రులను కావడిలో మోసుకొని తీర్థయాత్రలు చేయించిన శ్రావణుడిలా కన్నవారికి సేవ చేయాలని కోరారు. కేవలం ఒక రోజు నాన్న దినోత్సవంతో సరి పుచ్చుకోకుండా ప్రతిరోజు ప్రతి రోజు వారిని సంతోషంగా ఉంచాలని అప్పుడే మీరు జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని, దైవ కృపతో సుఖసంతోషాలతో జీవించే అవకాశం ఉంటుంది అని విద్యార్థులకు కోరారు. ఒకవేళ కన్నవారు చనిపోతే, వారి బంధుమిత్రులతో సత్స్ సంబంధాలు కలిగి మెలగాలని, వారిపేర వృదులకు అనాథలకు సేవ చేయాలని తద్వారా వారి ఆత్మకు సంతోషం కలిగించిన వారౌతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు పర్వీన్ సుల్తానా, టీచర్లు శిరీషా, సల్మా, సరస్వతీ, ప్రసన్న, విజయలక్ష్మి, లతీఫా, ఖాజా, నుసరత్, పాలుగొన్నారు.

# ఫాదర్స్ డే సందర్భంగా క్రికెట్ పోటీలు



**లక్ష్మీదేవిపల్లి, జూన్ 21 ప్రభాతవార్త:** ఫాదర్స్ డే సందర్భంగా కొత్తగూడెం మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ లీగ్ ముఖ్యఅతిథిగా 52వ డివిజన్ కార్పొరేటర్ బానోత్ కళావతి భర్త బానోత్ ధనరాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమం నిర్వహించిన కొత్తగూడెం మోడల్ స్కూల్ వారికి పిల్లల ఫాదర్స్ ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో స్కూలు యాజమాన్యం నిర్వహించాలని తల్లిదండ్రులు కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజా గౌడ్, ముఖ్యఅతిథి బానోత్ ధనరాజ్, పిల్లల తండ్రులు రాము, రాకేష్, నాగరాజు, రవి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ హితం లక్ష్యంగా సీడ్ బాల్స్‌కు రూప కల్పన

**కొత్తగూడెం టౌన్, జూన్ 21 ప్రభాతవార్త:**



వివిధ రకాల విత్తనాలతో ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ (ఐఎస్జిఎఫ్) భద్రాద్రి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సీడ్ బాల్స్ తయారీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. చుంచుపల్లి మండలం ఎల్ఐసి ఆఫీస్ వెనక ఎస్జిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఏస్కె. జరీనాబీ నివాసంలో ఆమె సారధ్యంలో పర్యావరణహితం కోసం రానున్న వర్షాకాలంలో ఎక్కడైతే కొండలు, గుట్టలు, అటవీ ప్రాంతాల్లో మొక్కల సంఖ్య తక్కువగా ఉందో ఆ ప్రాంతంలో ఈ సీడ్ బాల్స్ ను వెదజల్లే విధానంతో వేయడం ద్వారా తిరిగి మొక్కలు మొలకెత్తి వృక్షాలుగా మారే అవకాశం ఉన్నందున ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టారు. ఎస్ జి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, రాష్ట్ర కోఆర్డినేటర్ మహమ్మద్ ఖాసిం, జిల్లా కోఆర్డినేటర్ జ్యోతి రాణి,జిల్లా కోశాధికారి సమ్మయ్య, జాయింట్ సెక్రటరీ కళ్యాణి, ఉమెన్స్ గిల్డ్ జిల్లా కోశాధికారి సోనా, ఎస్ జి ఎఫ్ జిల్లా బాధ్యులు నసీం పాషా, శనగ రాంచందర్ రావు, ఖాదర్ మోహినుద్దీన్, చుంచు అంజమ్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పండుగ త్యాగానికి, సత్యానికి నిదర్శనం మొహరం

### మతసామరస్యానికి ప్రతీకగా మొహరం వేడుకలు నిలుస్తాయి

### సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

**కొత్తగూడెం టౌన్, జూన్ 21 ప్రభాతవార్త:** మొహరం పండుగ త్యాగానికి, సత్యానికి నిదర్శనమని, ఈ పండుగ విశిష్టతను ప్రతి ఒక్కరూ చాటిచెప్పాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. ఈ నెల 26న జరగనున్న మొహరం పండుగను పురస్క రించుకుని జరుగుతున్న ప్రత్యేక కార్యక్రమాలు, పూజా కార్యక్రమాల నేపథ్యంలో ఆదివారం పాత కొత్తగూడెంలోని హజరత్ అలీ అబ్బాస్ ఆషూర్ కనాను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగు తున్న ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడుతూ... మొహరం పండుగ రోజుల్లో నిర్వహించే ప్రత్యేక పూజల వల్ల సమాజంలో శాంతి సౌభాగ్యాలు వికసిస్తాయని, లోకకల్యాణం జరుగుతుందని ఆకాంక్షించారు. ఈ వేడుకలు గంగాజమునా తెహజీబ్‌కు, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. పవిత్రమైన ఈ రోజుల్లో భక్తులందరూ భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని, ప్రతి ఒక్కరూ సోదరభావంతో పండుగను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇలాంటి ఆధ్యాత్మిక చింతనతోనే ప్రతి మానవుడికి మానసిక ప్రశాంతత లభిస్తుందని, సమాజంలో ఐక్యత పెరుగుతుందని వివరించారు. ఆషూర్ కనా కమిటీ నిర్వాహకులు చేస్తున్న ఏర్పాట్లను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. కార్యక్రమంలో నయీమ్ ఖురేషి, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, పడాల భవాని, రామారావు, సాంబిరెడ్డి, ఇమ్రాన్, జమాలుద్దీన్, మొహమ్మద్ అలీ, జడల అరుణ తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 26న తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల రాష్ట్ర సదస్సు



**కొత్తగూడెం టౌన్, జూన్ 21 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర పద్మశాలి ఉద్యోగుల సంఘం (టీపీయూఎస్) అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు ఆధ్వర్యం లో ఈనెల 26న హైదరాబాద్‌లోని ఎల్‌బీనగర్‌లో గల స్వకులశాలి సమాజ భవనంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి ఉద్యోగుల రాష్ట్ర సదస్సు నిర్వహించ నున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షులు అనంతుల లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర సదస్సుకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ కార్యక్రమాలు, ఉద్యోగుల సంక్షేమం, పద్మశాలి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు, సంఘం భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై సదస్సులో విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పద్మశాలి ఉద్యోగులు ఒకే వేదికపై సమావేశమై పరస్పర అవగాహన పెంపొందించు కోవడంతో పాటు సంఘం బలోపేతానికి ఈ సదస్సు దోహదపడుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని పద్మశాలి ఉద్యోగులందరూ పెద్ద సంఖ్యలో హాజరై రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దూలం నటరాజ్, గొట్టిముక్కల మహేందర్, వసునూతి వెంకటేశ్వర్లు, కొండి పద్మజ, పుట్ట లింగమూర్తి, దిగిదారి రాము తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ జోసెఫ్ హై స్కూల్‌లో యోగా దినోత్సవం

**రుద్రంపూర్, జూన్ 21 ప్రభాతవార్త:** మండలంలోని ధన్బాద్ పంచాయతీలో ఉన్న సెయింట్ జోసెఫ్ హై స్కూల్ రుద్రంపూర్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి వివిధ యోగా ఆసనాలు, ప్రాణాయామాలు నిర్వహించారు. యోగా శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని, ప్రతిరోజూ యోగాను జీవితంలో భాగంగా చేసుకోవాలని ముఖ్య అతిథులు విద్యార్థులకు సూచించారు. "యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప వరం అని, యోగా ద్వారా శరీర దారుఢ్యం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందుతాయి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.




# ఆరోగ్యవంతమైన యువతే దేశాభివృద్ధికి పునాది
## ప్రియదర్శిని మహిళా కళాశాల లో యోగా చైతన్యం



**ఖమ్మం విద్యా విభాగం జూన్ 21, ప్రభాత వార్త:**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మంలోని ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థినుల కోసం ప్రత్యేక యోగా అవగాహన , అభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ సహకారంతో నిర్వహించగా, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని వివిధ యోగా ఆసనాలు, ప్రాణాయామ విధానాలను అభ్యసించారు. ఈ సందర్భంగా యోగం ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, భావోద్వేగ సమతుల్యత మరియు సమగ్ర ఆరోగ్యం సాధ్యమవుతాయని విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ శ్రీ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ, యోగం ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి బలమైన పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతిరోజూ యోగాభ్యాసం చేయడం ద్వారా శారీరక సామర్థ్యం పెరగడంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, క్రమశిక్షణ వంటి విలువలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. గోపాల్ మాట్లాడుతూ, యోగం అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాకుండా మానవుని సమగ్ర అభివృద్ధికి దోహదపడే జీవన తత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రఖ్యాత యోగా శిక్షకురాలు కూచన సుస్మిత ,కళాశాల అకాడమిక్ డైరెక్టర్ శ్రీ అట్లూరి వెంకటరమణ , అధ్యాపక బృందం, ఎన్ఎస్ఎస్ కార్యక్రమాధికారి వి. శివరామకృష్ణ, కల్చరల్ ఇన్‌ఛార్జ్ ఆర్.ఎన్. ప్రసాద్ విద్యార్థినులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి అండగా నిలిచి సొంతింటి కల నెరవేర్చిన ముఖ్యమంత్రి

**24 గంటల్లో స్పందించిన జిల్లా యంత్రాంగం**
**చదువుల తల్లి దేవీప్రసన్నకి భరోసా..**
**కుటుంబానికి వరంగా మారిన సీఎం స్పందన**

**ఖమ్మం జూన్ 21, ప్రభాత వార్త :**

పేదల సంక్షేమం, అర్హులైన ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం మానవతా దృక్పథంతో పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం నగరానికి చెందిన ఓ నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కేవలం 24 గంటల్లో స్పందించి డబుల్ బెడ్‌రూమ్ ఇంటిని కేటాయించడం ప్రజా సంక్షేమానికి నిదర్శనమని తెలిపారు. ఖమ్మం నగరానికి చెందిన విద్యార్థిని తురక దేవీప్రసన్న ఏఎస్ఆర్ ప్రభుత్వ కాలేజీలో చదువుతూ ఇంటర్ బైపీసీ ప్రథమ సంవత్సరంలో 434 మార్కులు రావడంతో పాటు జాతీయస్థాయి రెడ్ రిబ్బన్ క్విజ్ పోటీల్లో ప్రథమస్థానం సాధించగా, హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో శుక్రవారం గవర్నర్ శివప్రతాప్ శుక్లా సమక్షంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా దేవీప్రసన్న రూ.50వేల నగదు, జ్ఞాపికను అందుకుందని అన్నారు. అట్టి సందర్భంలో ముఖ్యమంత్రి విద్యార్థిని పలకరించి, కుటుంబ



పరిస్థితి తెలుసుకోగా, తన తండ్రి లేరని, తల్లి జ్యోతి ఎన్నో కష్టాలుపడి ఇద్దరు కుమార్తెలను చదివిస్తోందని, ఉండేందుకు కనీసం ఇల్లు లేదని తెలిసి చలించిన ముఖ్యమంత్రి, ఆ కుటుంబానికి రెండు పడక గదుల ఇంటిని మంజూరు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు కలెక్టర్ దివాకర టిఎస్ లను ఆదేశించారు.సీఎం ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం వేగంగా స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించిందని, కుటుంబ పరిస్థితులను పరిశీలించిన అధికారులు, ఆ కుటుంబం నివాస సమస్యతో ఇబ్బందులు పడుతోందని నిర్ధారించిందని కలెక్టర్ తెలిపారు.అనంతరం ఎలాంటి జాప్యం లేకుండా ఇంటి కేటాయింపు ప్రక్రియను పూర్తి చేసి, ఖమ్మం నగరంలోని వైఎస్ నగర్ డబుల్ బెడ్‌రూమ్ గృహ సముదాయంలో రెండు పడక గదుల ఇంటిని కేటాయించినట్లు, శనివారం ఖమ్మం అర్బన్ తహసీల్దార్ జయచందర్, దేవీప్రసన్న కుటుంబ సభ్యులకు ఇంటి కేటాయింపు ఉత్తర్వులను అందజేశారన్నారు. ఇంటి కేటాయింపు ఉత్తర్వులను అందుకున్న కుటుంబ సభ్యులు సొంతింటి కోసం ఎదురుచూస్తున్న తమ కల నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు. తమ సమస్యను గుర్తించి వెంటనే పరిష్కారం చూపిన ముఖ్యమంత్రి, జిల్లా మంత్రివర్యులు, అధికార యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ.. పేదలు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఎవరికైనా సమస్య ఉంటే ప్రభుత్వం తప్పకుండా అండగా నిలుస్తుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చివరి అర్హుడి వరకు చేరాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం వేగంగా స్పందించి పేద కుటుంబానికి సొంతింటి కల నెరవేర్చిన తీరుపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల కష్టాలను అర్థం చేసుకుని వెంటనే పరిష్కారం చూపడం అభినందనీయమని పేర్కొంటూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదు: జిల్లా కలెక్టర్

**ఖమ్మం, జూన్ 21, ప్రభాత వార్త:**

ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదని, యోగాతో ఆరోగ్యం సాధ్యమవుతుందని, ఆరోగ్యంతో అందమైన జీవితం సాధ్యపడుతుందని, ప్రతి ఒక్కరూ దైనందిన జీవితంలో యోగాను ఒక భాగంగా అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. ఆదివారం సర్దార్ పటేల్ స్టేడియంలో ఆయుష్, క్రీడల శాఖల ఆధ్వర్యంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. జిల్లా కలెక్టర్ దివాకర స్వయంగా యోగా ఆసనాలు చేస్తూ పాల్గొన్నారు. యోగ అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదని, శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, క్రమశిక్షణతో కూడిన జీవన విధానమన్నారు.యోగా దినమును జరిగే కార్యక్రమంలో ఆయుష్ శాఖ వారు పాల్గొనేవారిని, ఇక్కడ పౌర సమాజం నుండి పెద్ద సంఖ్యలో పాల్గొనడం శుభసూచకమన్నారు. వయస్సుతో



సంబంధం లేకుండా చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు కార్యక్రమంలో పాలుపంచుకుంటున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని తెలిపారు. ప్రస్తుత కాలంలో మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, సాంకేతిక సౌకర్యాల పెరుగుదల కారణంగా మనిషి శారీరక శ్రమకు దూరమవుతూ అనేక రకాల అనారోగ్య సమస్యలకు గురవుతున్నారన్నారు. ప్రతి మనిషికి ఉన్న అత్యంత



విలువైన ఆస్తి ఆరోగ్యం అని, ఆరోగ్యం బాగోలేక పోతే జీవితంలో ఎంత సాధించినా దానిని పూర్తిగా ఆస్వాదించలేమని తెలిపారు. ఆరోగ్యంగా ఉండటమే ప్రతి వ్యక్తి జీవితానికి బలమైన పునాది అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, ఉప వైద్యాధికారి డా. వేణుమాధవ్, నోడల్ అధికారిణి డా. పద్మావతి, నేచురోపతి డాక్టర్ కనకమహాలక్ష్మి, జిల్లా అధికారులు, విద్యార్థులు, యువత, మహిళలు, యోగా సాధకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నీట్‌యూజీ పరీక్ష కేంద్రాలను సందర్శించిన సిపి



**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.**

వైద్య, విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం ఖమ్మం పోలీస్ కమిషనరేట్ లో నిర్వహించే నీట్‌యూజీ 2026 పరీక్షల నేపథ్యంలో ఆయా పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పటిష్ట పోలీస్ బందోబస్త్, భద్రతను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించి, పరిశీలించారు. ఆదివారం మధ్యాహ్నం 12గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో బీఎన్ఎస్ఎస్ (తీవిళీళీ) సెక్షన్ 163 ఆంక్షలు అమలులో ఉంటుందన్నారు. శాంతి నగర్ కాలేజ్ సందర్శించిన పోలీస్ కమిషనర్ టౌన్ ఏసీపీ రమణమూర్తి కి పలు సూచనలు చేశారు.

## పోలీసు శాఖ ఆధ్వర్యంలో యోగా వేడుకలు



**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.**

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఘనంగా యోగా వేడుకలు నిర్వహించారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని పోలీసు పరేడ్ గ్రౌండ్స్ లో పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి సామూహికంగా యోగాసనాలు, ప్రాణాయామం చేశారు.నిరంతరం శాంతిభద్రతల పరిరక్షణ, విధుల్లో ఉండే పోలీసులకు యోగా వల్ల శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత చేకూరుతాయని ఏ ఆర్ ఏసీపీ నర్సయ్య అన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది నిత్యం యోగా సాధన చేయడం ద్వారా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అవగాహన కల్పించారు.ఆర్ ఐ లు కామరాజు, శ్రీశైలం, సురేష్,నాగుల్ మీరా, యోగ ఉపాధ్యాయులు కూచన సుస్మిత, తోకచిచ్చు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు: జిల్లా కలెక్టర్

**ఖమ్మం, జూన్ 21, ప్రభాత వార్త :**

ఈ నెల 30 న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జిల్లాకు విచ్చేస్తున్న నేపథ్యంలో సోమవారం నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఆదివారం తెలిపారు.జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలన, సమీక్ష కు ఉప ముఖ్య మంత్రి నేడు జిల్లా పర్యటన చేపడుతున్నారని, జిల్లా యంత్రాంగం మొత్తం ఏర్పాట్లలో నిమగ్నమై ఉండనున్నందున ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ ఒక్క రోజు మాత్రమే రద్దు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని, తమ సమస్యలు, వినతిపత్రాలను సమర్పించడానికి నేడు కలెక్టరేట్ కు రావద్దని, ఇట్టి విషయమై ప్రజలు సహకరించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఫాదర్స్ డే రోజు ఖమ్మంలో విషాదం

**ఖమ్మం టౌన్,జూన్ 21,ప్రభాత వార్త :**

కుటుంబ కలహాలకు ఇద్దరు చిన్నారులు బలిఫాదర్స్ డే రోజే ఖమ్మం జిల్లాలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. తల్లిదండ్రుల మధ్య కలహాలు అభంశుభం తెలియని ఇద్దరు చిన్నారుల నిండు ప్రాణాలను బలిగొన్నాయి.ఖమ్మం త్రీ టౌన్ పరిధిలో లింగరాజు, స్వాతి దంపతులు నివాసం ఉంటున్నారు. గత కొద్దిరోజుల భార్యభర్తల నడుమ పంచాయితీలు జరుగుతున్నాయి. ఆదివారం ఆవేశానికి గురైన భార్య స్వాతి తన ఇద్దరు కొడుకులు వేదిక్ కుమార్ (7), తనిష్క్ (5) పురుగుల మందు తాగించింది. అనంతరం స్వాతి కూడా అదే విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.




# మస్జిద్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

**పినపాక ఎమ్మెల్యే**

**పాయంకు మస్జిద్ కమిటీ వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 21:

మణుగూరు మండలం కూనవరం గ్రామానికి చెందిన మస్జిద్ఏబిలాల్ కమిటీ ఆధ్వర్యంలో కమిటి సభ్యులు ఆదివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి మస్జిద్ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మస్జిద్‌కు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి పనుల కోసం సహకారం అందించాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన పినపాక ఎమ్మెల్యే పాయం సానుకూలంగా స్పందిస్తూ.. సమస్యలను పరిశీలించి, అధికారులతో చర్చించి మస్జిద్ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మైనారిటీల అభ్యున్నతికి, ప్రార్థనా స్థలాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, మస్జిద్ కమిటీ అధ్యక్షులు ఎస్.డి. చాంద్ హుస్సేన్, ఉపాధ్యక్షులు ఎస్.కె. బియాబాని, కార్యదర్శులు ఎం.డి. లియాకత్, సయ్యద్ షరఫుద్దీన్, కమిటీ సభ్యులు హబీబ్, రౌఫ్, సర్వర్ పాషా, ఆదం పాషా, ముర్తుజా, జమీల్ తదితరులు పాల్గొన్నారు.



## మణుగూరు కోర్టు, బాలల సదనంలో యోగా దినోత్సవం

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 21:



అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మణుగూరు ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణతో పాటు, స్థానిక బాలల సదనం పాఠశాలలో ఆదివారం యోగా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొని విద్యార్థులతో కలిసి యోగాసనాలు వేసిన మెజిస్ట్రేట్ కంబపు సూరి రెడ్డి మాట్లాడుతూ.. నేటి



వేగవంతమైన జీవితంలో ఒత్తిడి, ఆందోళనలను అధిగమించేందుకు యోగా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. నిరంతర యోగా సాధన వల్ల శారీరకమానసిక సమతుల్యత, ఏకాగ్రత పెరుగుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సీఐ పాటి నాగబాబు, ఎస్సై నగేష్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గురుకృష్ణ, కార్యదర్శి కామాసాని మధు, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సభ్యురాలు వీరంకి పద్మావతి, న్యాయవాదులు కందిమళ్ల నర్సింహారావు, విజయ్, బద్దం శ్రీనివాసరెడ్డి, చిర్ర రవి, నగేష్ కుమార్, అంకం సర్వేశ్వరరావు, నాగార్జున రెడ్డి, రామ్మోహన్ రావు, వాసవి, ఎంఎల్ఎస్సి కో ఆర్డినేటర్ రవీందర్, కోర్టు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 21:

మణుగూరు మండలం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ జాతిపిత, సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ 15వ వర్ధంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జయశంకర్ సార్ చేసిన సేవలను, ఆయన అందించిన స్ఫూర్తిని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, సొసైటీ చైర్మన్, మాజీ టౌన్ అధ్యక్షులు కుంట లక్ష్మణ్, టౌన్ ఉపాధ్యక్షులు నూకారపు రమేష్, పార్టీ నాయకులు వట్టం రాంబాబు, ముద్దంగుల కృష్ణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వేర్పుల సురేష్, యూత్ అధ్యక్షులు బోశెట్టి రవి, జక్కం రంజిత్, జావేద్ పాషా, ఎన్. సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## సేవ్ మణుగూరు ఏరియా దీక్షలకు మద్దతివ్వండి

**సిపిఐ మణుగూరు మండల నాయకులు**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 21:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా మనుగడను కాపాడుకునేందుకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమ, మంగళవారాల్లో అంబేద్కర్ సెంటర్లో చేపట్టే 'సేవ్ మణుగూరు' రెండు రోజుల దీక్షలకు అన్ని వర్గాలు, రాజకీయ పార్టీలు, కార్మికులు, వ్యాపారస్తులు సంపూర్ణ మద్దతు ప్రకటించాలని మణుగూరు మండల, పట్టణ సిపిఐ నాయకులు కోరారు. ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పట్టణ, మండల కార్యదర్శులు దుగ్యాల సుధాకర్, జక్కుల రాజబాబు మాట్లాడుతూ.. మణుగూరు ఏరియాలోని ఓసి4 గని 2027తో మూతపడనుందని, కొత్త గనుల అనుమతులు నత్తనడకన సాగుతుండటంతో సింగరేణి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడి బతుకుతున్న సుమారు 5,000 మంది కార్మికులు, లారీ ఓనర్లు, రవాణా రంగ కార్మికుల జీవనోపాధి దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. వెంటనే పీకే ఓసి డిప్ సైడ్ బ్లాక్‌ను సింగరేణికి అప్పగించాలని, మణుగూరు ఓసి విస్తరణ పనులను పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు తోట రమేష్, గద్దం వెంకటేశ్వర్లు, కొత్తపల్లి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మిక వాడల్లో కరెంట్ కోత

**మణుగూరు ఏరియా హెచ్ఎంఎస్**

**వైస్ ప్రెసిడెంట్ కోడిపల్లి శ్రీలత**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 21:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కార్మిక నివాసాల్లో ముందస్తు సమాచారం లేకుండా ప్రతిరోజూ గంటల తరబడి విద్యుత్ కోతలు విధించడంపై హెచ్ఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ కోడిపల్లి శ్రీలత తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆమె ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ.. ఈ కోతల వల్ల కార్మికులు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రాత్రింబవళ్లు డ్యూటీలు చేసి వచ్చే కార్మికులకు కరెంట్ లేక నిద్ర కరువై అల్లాడిపోతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం స్పందించి, ముందస్తు సమాచారం లేకుండా విద్యుత్ నిలిపివేయడం ఆపాలని, కార్మిక కుటుంబాలకు ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

## మణుగూరు వాసవి క్లబ్ సేవలు అభినందనీయం

**వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్**

**వైస్ ప్రెసిడెంట్ (మల్టిపుల్) కోర్తివాడ రాజేందర్**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 21:



నిత్యం సేవా కార్యక్రమాలతో ప్రజలకు చేరువవుతున్న మణుగూరు వాసవీ క్లబ్ సేవలు అభినందనీయమని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (మల్టిపుల్) కోర్తివాడ రాజేందర్ అన్నారు. ఆదివారం మణుగూరులో నిర్వహించిన ఖిదాన్ టు దస్ఖి కార్యక్రమంలో భాగంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా క్లబ్ ఆధ్వర్యంలో 100 పడకల ఆస్పత్రిలో రక్తదాతల వివరాల ఫ్లెక్సీ, సిమెంట్ బెంచీ ఏర్పాటు చేశారు. అలాగే భవిత దివ్యాంగుల పాఠశాలలో ఫస్ట్ ఎయిడ్ కిట్లు, ప్రభుత్వ పాఠశాలల మెరిట్ విద్యార్థులకు శాలువాలు, వాసవీ సురక్షా బస్టాండ్ వద్ద ఎమర్జన్సీ నంబర్ల బోర్డు, సాయినగర్ గోశాలకు రూ. 10 వేల విలువైన గ్రాసాన్ని పంపిణీ చేశారు. గతంలో క్లబ్ చేపట్టిన అన్నదానం, చీరల పంపిణీ వంటి కార్యక్రమాలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మణుగూరు వాసవీ క్లబ్ ప్రెసిడెంట్ శ్యామ్, ఐపీసీ భీమకుర్తి రాజామనోహర్ రావు, రీజియన్ చైర్ పర్సన్ బండారు కృష్ణయ్య, వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ కడవెండి విశ్వనాథ గుప్తా, బండారు నర్సింహారావు, చిత్తలూరి రమేష్ బాబు, చిట్టూరి శేషుబాబు, దింటకుర్తి బ్రహ్మయ్య, కొల్లూరి గౌరీ శంకర్, సముద్రాల కిశోర్, సుగ్గల సూర్యనారాయణ, కత్తి రాము, కొల్లూరి మోహన్ రావు, కంకటాల సాయి తదితరులు పాల్గొన్నారు.

## భాజపా ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

అశ్వాపురం,ప్రభాతవార్త, జూన్ 21:

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా అశ్వాపురం మండలంలోని భారతీయ జనతా పార్టీ నాయకులు యోగా కార్యక్రమం నిర్వహించి యోగాసనాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ శరీరంలోని అనేక రుగ్మతలకు యోగాసనాలు ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ముష్కు శ్రీనివాసరెడ్డి జిల్లా నాయకులు తాటిపాముల ఐలయ్య,సురకంటి లింగారెడ్డి,మండల నాయకులు కొల్లులింగారెడ్డి, గోనుల రాములు,సున్నం సారయ్య పోలింగ్ బూత్ అధ్యక్షులు పసునూరి సురేష్ కడమంచి రాజేష్,యాస సురేష్,కొండ్రు నాగరాజు తదితరులు పాల్గొన్నారు



# అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధం... ప్రజలే తీర్పు చెప్పాలి

## బీఆర్ఎస్ నేతల ఆరోపణలకు ఎమ్మెల్యే కోరం బహిరంగ సవాల్

**ఇల్లందు, జూన్21, ప్రభాతవార్త:**



ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి విషయంలో బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలు వాస్తవాలకు విరుద్ధమని ఎమ్మెల్యే కోరం కనకయ్య పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో అనేకసార్లు అభివృద్ధి నిధుల కోసం ప్రభుత్వాన్ని కోరినా స్పందన లేకపోయిందని, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు సైతం నిధుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ అనేక హామీలను అమలు చేస్తోందని చెప్పారు.ఇల్లందు నియోజకవర్గంలో రహదారులు, తాగునీరు, విద్య, వైద్య రంగాలతో పాటు మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయించడంతో పాటు ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.బీఆర్ఎస్ నాయకులు వాస్తవాలను పక్కనబెట్టి రాజకీయ లబ్ధి కోసం ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని, అభివృద్ధి ఎవరి హయాంలో జరిగిందో వారికి స్పష్టంగా తెలుసని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆశీర్వాదంతో ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ప్రజల కోసం పనిచేసే వారిని విమర్శించడం సులభమని, కానీ అభివృద్ధి చేసి చూపించడం కష్టమని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష      ్యమని, రాజకీయ విమర్శలకు భయపడబోమని స్పష్టం చేశారు. నిరాధార ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని బీఆర్ఎస్ నాయకులకు సూచించారు.ప్రజల తీర్పే అంతిమమని, ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధిపై ఎక్కడైనా, ఎప్పుడైనా బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే కోరం కనకయ్య మరోసారి స్పష్టం చేశారు.

# పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తే చర్యలు తప్పవు

- గ్రూపు రాజకీయాలను సహించం
- ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ హెచ్చరిక
- ఇల్లందులో బీఆర్ఎస్ పటిష్టం..
-వెన్నుపోటుదారుల ఆటలు సాగవు
- రానున్న ఎన్నికల్లో హరిప్రియ నాయక్ గెలుపే లక్ష్యం

**ఇల్లందు, జూన్ 21, ప్రభాతవార్త:**

పార్టీలో గ్రూపు రాజకీయాలను ప్రోత్సహిస్తూ పార్టీ ప్రతిష్టను దెబ్బతీసే వారిని ఎంతటి నాయకులైనా ఉపేక్షించబోమని, అవసరమైతే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తక్కెళ్లపల్లి రవీందర్ హెచ్చరించారు. ఆదివారం ఇల్లందు పట్టణంలోని ఐతా ఫంక్షన్ హాల్లో నిర్వహించిన బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు, ఎస్ఐఆర్ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ పార్టీ క్రమశిక్షణకు విఘాతం కలిగించే వారిపై అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకునేలా చూస్తామని స్పష్టం చేశారు.ఇల్లందు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని, అయితే కొందరు వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీని తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. స్థానిక నాయకత్వాన్ని పక్కనబెట్టి ఇతర ప్రాంతాలకు చెందిన వారిని తీసుకొచ్చి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు. అలాంటి ప్రయత్నాలను పార్టీ కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు."పార్టీ కోసం కష్టపడిన వారికే ప్రాధాన్యం... వెన్నుపోటుదారులకు కాదు" అంటూ వ్యాఖ్యానించిన రవీందర్, పార్టీని బలహీనపరిచే చర్యలకు పాల్పడేవారికి సరైన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి పెరుగుతోందని, ప్రజా వ్యతిరేక విధానాల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు. ఈ పరిస్థితిని పార్టీ శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లి బీఆర్ఎస్‌కు మళ్లీ ఆదరణ పెంచాల్సిన




బాధ్యఉందన్నారు.రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఇల్లందు నుంచి మాజీ ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ నాయక్ బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేయడం ఖాయమని, ఆమె విజయానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మళ్లీ గులాబీ జెండా ఎగరబోతుందని, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్ర నాయకత్వం నిర్దేశించిన సభ్యత్వ నమోదు లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సూచించిన ఆయన, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పార్టీ అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలని, గ్రూపు రాజకీయాలకు స్వస్తి పలకాలని కోరారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ నాయక్ మాట్లాడుతూ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ ఆదేశాలను కచ్చితంగా పాటిస్తూ బీఆర్ఎస్ బలోపేతానికి అందరూ కృషి చేయాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంతో పాటు ఇల్లందు నియోజకవర్గంలో కూడా గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.కార్యక్రమానికి ముందు తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి చాడ కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# వనిజ కుటుంబానికి 25 లక్షలు ఎక్సగ్రేషియా చెల్లించాలి

**గుండాల, జూన్ 21 ప్రభాతవార్త :** ఈ నెల 13వ తేదీన గుండాల మండలం శంభుని గూడెం గ్రామంలో వైద్యుల నిరక్ష్యంల్ల కారణంగా మృతి చెందిన చాట్ల వణిజ కుటుంబానికి 25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని నిరక్ష్యంల్లగా వ్యవహరించిన సిబ్బందిని సస్పెండ్ చేయాలని పినపాక నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని శంభుని గూడెం గ్రామంలో వనజ కుటుంబాన్ని ఓదార్చే జరిగిన సంఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఒక ఆదివాసి గిరిజన బాలింత, శిశువు మరణానికి కారణమైన అధికారులపై కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని అధికార యంత్రాంగం వైఫల్యం వల్లే ఈ మరణాలు జరిగాయని ఆరోపించారు. ముమ్మాటికీ ప్రభుత్వం నిరక్ష్యంల్ల వల్లే మరణాలు సంభవించాయని ఈ సంఘటనపై పూర్తి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతమైన గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉండాల్సిన అంబులెన్స్ను ఇతర ప్రాంతాలకు తరలించటం ఇక్కడ వైద్యాధికారి ఉన్నత విద్యకు వెళ్లిన ఆయన స్థానంలో మరోవైద్యాధికారి నియమించకపోవడం గర్భిణీ స్త్రీ నిమిత్తం ఆసుపత్రికి వచ్చి గంటల తరబడి వేచి ఉండడం అధికారుల నిరక్ష      ్యంల్ల అద్దం పట్టినట్టుగా ఉందని దీనికి బాధ్యులైన వారిని సస్పెండ్ చేయడం కాదు జిల్లా వైద్యాధికారిని సస్పెండ్ చేసి క్రిమినల్ కేసు పెట్టాలని కోరారు. ఈ అన్నిటికి ప్రభుత్వ విధానాలు అసమర్ధత పాలనే నిదర్శనం అన్నారు . గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కేటాయించబడిన అంబులెన్స్ ను తిరిగి గుండాలకు తీసుకురావాలని ఆసుపత్రిలో సస్పెన్షన్ చేసిన వైద్యాధికారి స్థానంలో మరో వైద్యాధికారితో పాటు గైనకాలజిస్ట్ డాక్టర్ మరో ఇద్దరు డాక్టర్ల నియమించాలని మృతురాలు కుటుంబానికి 25 లక్షల తో పాటు భర్త సంజీవరావుకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తెల్లం భాస్కర్. మంజు భార్గవి. మహమ్మద్ ఆఫీస్. భయం నరసింహారావు. గడ్డం వీరన్న. తిరిక వల్లూరి రామ్మూర్తి. తాటి కృష్ణ. నిట్ట రాములు. భూపాల లలిత. సుధాకర్. మోకాళ్ళ వీరస్వామి. సొసైటీ చైర్మన్ గుగ్గల రామయ్య. సుధాకర్. సయ్యద్ అజ్జు. తదితరులు పాల్గొన్నారు.






# యన్స్ క్లబ్ ఛైర్మన్‌ను సన్మానించిన హథిరాం దంపతులు




**టేకులపల్లి, ప్రభాతవార్త:**లయన్స్ క్లబ్ చైర్మన్ గా ఎన్నికైన బానోతు మంగీలాల్ నాయక్ కు ఈ సందర్భంగా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం నాయకులు వి హాతిరాం పార్వతి దంపతులు శాలువాతో సత్కరించి సన్మానించారు భద్రాచలం లో లయన్స్ క్లబ్ మీటింగ్ లో పిచుకలపాడు మాజీ సర్పంచ్ మంగిలాల్ నాయక్ ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ ఎఫ్డిఓ గోవిందు నాయక్, శోభన్, రవికుమార్, రాంబాబు, వీరన్న, నాగేంద్ర, ని ఖిల్ పవర్, తదితరులు పాల్గొన్నారు.

# కెఓసిలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

**టేకులపల్లి, ప్రభాతవార్త :**

టేకులపల్లి మండలం కోయగూడెం ఓసి లో 12 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కే.ఓ.సి. మేనేజర్ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శరీరాన్ని బుద్ధితో బుద్ధిని మనసుతో మనసును ఆత్మతో ఆత్మను పరమాత్మతో ఐక్యం చేయడమే యోగ పరమార్థం అని ఆధ్యాత్మిక శక్తి ఆలంబనగా శరీరక మానసిక ఆరోగ్యాల కోసం సాగించే సాధన క్రమం యోగ ఇంద్రియాలన్నీ వశపరచుకొని చిత్తాన్ని భగవత్ చైతన్యంతో అనుసంధానం చేయడం ద్వారా ఏకాగ్రత సాధించి పరతత్వ సానిధ్యాన్ని పొంది తను అంతరంగంలోనే సాధకుడు సమస్త విశ్వాసాన్ని దర్శిస్తాడని ఆశ ధర్మం చెబుతుందని యోగ సాధనలో శ్రీయ సామర్థం పెరుగుతుందని శరీర ఆకృతుని మెరుగుపరుస్తుందని బరువు తగ్గడానికి గుండె బలోపేతం కావడానికి ఆత్మవిశ్వాసం పెరగడానికి దోహదపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ యు.బ్రహ్మం, ఇ. రవి కుమార్ జి.నాగేశ్వర్ రావు, యల్.అశోక్, కే. నరసింహ రావు గుర్తింపు సంఘం నుంచి కే.వెంక టేశ్వర్లు, ప్రాతినిధ్య సంఘం నుంచి కే.సత్యనారాయణ అధికారులు ఉద్యోగులు కాంట్రాక్టు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# చాట్ల వనిజ కుటుంబాన్ని ఆదుకోవాలి

## రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష పార్టీ నాయకుల డిమాండ్

**గుండాల జూన్ 21 ప్రభాతవార్త :**ఈ నెల 13వ తేదీన వైద్యుల నిరక్ష్యాన్లికి మరణించిన చాట్ల వనిజ కుటుంబానికి ప్రభుత్వం 25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆదివారం మండల



కేంద్రంలో న్యూ డెమోక్రసీ పార్టీ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గుండాల సర్పంచ్ కొమరం సీతారాములు అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో న్యూ డెమోక్రసీ జిల్లానాయకులు బచ్చల సారన్న, బిఆర్ఎస్ నాయకులు గడ్డం వీరన్న, మాస్ లైన్ నాయకులు కొమరం శాంతయ్య, సిపిఐ నాయకులు షాహిద్, తుడుం దెబ్బ నాయకులు శ్రీనివాస్, ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు వాగబోయిన చంద్రయ్య, సిపిఎం నాయకులు జోగ రాజేష్, టిడిపి నాయకులు తోలెం సాంబయ్య టీజేఎస్ నాయకులు గొల్లపల్లి రమేష్ ఎమ్మార్పీఎస్ నాయకులు బొమ్మెర సత్యంలు మాట్లాడుతూ వైద్యుల నిరక్ష్యంల్ల మూలంగా తల్లి బిడ్డలు మరణించారని ఆరోపించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.గుండాల మండలం పూర్తి ఏజెన్సీ మండలం కావున ఈ ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా మార్చి ఇక్కడ మహిళా రెగ్యులర్ డాక్టర్ నియమించాలని, పోస్టుమార్టం కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న డాక్టర్, స్టాఫ్ నర్స్, ఫార్మసిస్ట్, ఏఎన్ఎం, మెడికల్ ఆఫీసర్ తదితర పోస్టులను వెంటనే భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు.ఇసం పాపారావు, న్యూ డెమోక్రసీ నాయకులు గడ్డం లాలయ్య,పర్శక రవి, ఇసం కృష్ణ, మానాల ఉపేందర్, బిఆర్ఎస్ నాయకులు తెల్లం భాస్కర్, ఏడుల్ల బుచ్చి రాములు,నిట్ట రాములు, మాస్ లైన్ నాయకులు ఇసం శంకర్, పూనేం మంగయ్య, కోడూరి జగన్, పూణెం లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన తాటి వెంకటేశ్వర్లు

**అశ్వారావుపేట అర్బన్, జూన్ 21 (ప్రభాతవార్త):**
నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆరఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి



వెంకటేశ్వర్లు ఆదివారం స్థానిక నాయకులతో కలిసి మున్సిపల్ కమిషనర్‌ను కలుసుకొని వినతిపత్రం అందజేశారు. ఈనెల 23వ తేదీన పట్టణంలోని శ్రీ శ్రీ ఫంక్షన్ హాల్ నందు పార్టీ సభ్యత్వ నమోదు, ఎసఐఆర్ పై దిశానిర్దేశం చేయుటకు విచ్చేస్తున్న మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట ఎమ్మెల్యే శాసనసభ పక్ష నేత తన్నీరు హరీష్ రావు పర్యటన నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్లలో భాగంగా మున్సిపల్ కమిషనర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు కొల్లి రవి కిరణ్, డాక్టర్ భూక్యా ఉదయజ్యోతి, నాయకులు డాక్టర్ భూక్యా ప్రసాద్, సత్యవరపు సంపూర్ణ, శెట్టిపల్లి రఘురామ్, అఖిల్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

## వ్యవసాయ కళాశాలలో యోగా దినోత్సవం

**అశ్వారావుపేట రూరల్, జూన్ 21 (ప్రభాతవార్త):**
అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జె హేమంత కుమార్ మార్గ దర్శకత్వం లో ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. డాక్టర్ పి ఝాన్సీ రాణి మాట్లాడుతూ నేటి



ఆధునిక జీవన శైలి లో పెరుగుతున్న ఒత్తిడి, మానసిక సమస్యలు, దీర్ఘ కాలిక వ్యాధులను తరిమి కొట్టడానికి యోగా ఒక దివ్యౌషధం. ఆరోగ్య కరమైన సంపూర్ణ జీవన శైలి నీ పెంపొందించుకోవడానికి యోగా ను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో అంతర్భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. యోగా లో ఆసనాల ప్రాముఖ్యత, వాటి ద్వారా కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. రోజూ క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల శారీరక దృఢత్వం, మెరుగైన రక్త ప్రసరణ, ఊపిరి తిత్తుల సామర్థ్యం పెరుగుతాయని తెలిపారు. అనంతరం ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు, సౌజన్య (ద్వితీయ సంవత్సరం), ఇర్ఫాన్ (మొదటి సంవత్సరం) ప్రశంసా పత్రాలను అందచేసారు. ఈ కార్యక్రమంలో రామ్ ప్రసాద్, శిరీష, శ్రావణ్, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




## వాకింగ్ స్టార్స్ ఆధ్వర్యంలో యోగ డే...

**దమ్మపేట రూరల్ జూన్ 21 (ప్రభాతవార్త :**



దమ్మపేట వాకింగ్ స్టార్ ఆధ్వర్యంలో గురుకుల సంక్షేమ పాఠశాలలో యోగాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రతి మనిషి జీవన విధానంలో యోగ ముఖ్యపాత్రను పెద్దలు వివరించారు. కార్యక్రమంలో దారా మల్లికార్జునరావు, ఎన్. సత్యనారాయణ, సదాశివరావు,దారా ప్రసాద్, సతీష్, యార్లగడ్డ ఈశ్వరరావు, తోట మల్లయ్య, గోపి, మట్ట సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు

## వాసవిక్లబ్ ఆధ్వర్యంలో డాన్ టు డెస్క్ కార్యక్రమం

**దమ్మపేట, జూన్ 21 (ప్రభాతవార్త):**
వాసవి క్లబ్ గ్రేటర్ దమ్మపేట ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో "డాన్ టు డెస్క్" కార్యక్రమాన్ని ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ నేపధ్యంలో ముఖ్యఅతిథిగా పాలిశెట్టి శివకుమార్ హాజరై సేవా కార్యక్రమాలను ప్రారంభించారు. వైద్య రంగానికి దమ్మపేట ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు, రోగులకు తక్షణ సమాచారం అందేలా రూపుదిద్దిన 'ఎమర్జెన్సీ హెల్ప్‌లైన్



నంబర్స్' బోర్డును ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేశారు. దీనితో పాటు, దమ్మపేట పరిసర ప్రాంతాల్లో ఎవరికైనా అత్యవసరంగా రక్తం అవసరమైతే ప్రాణాలు కాపాడేందుకు గానూ.. తక్షణమే స్పందించే 20 మంది రక్తదాతల (యువకుల) గ్రూపులు, వారి ఫోన్ నంబర్లతో కూడిన సమగ్ర జాబితాను ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులకు అందజేశారు. ప్రజల సౌకర్యార్థం దమ్మపేటలోని బాలాజీ నగర్, పేరంటాల చెరువు, మరియు చిన్న గొల్లగూడెం ప్రాంతాలలో బాటసారులు, స్థానికులు కూర్చోవడానికి వీలుగా సిమెంట్ బల్లలను (బెంచీలను) ఏర్పాటు చేశారు. అనంతరం మల్లారం కాలనీలోని గోశాలను సందర్శించి గోవులకు గ్రాసాన్ని, దాణాను అందించారు. అలాగే గోశాల నిర్వాహకులకు అత్యవసర సమయాల్లో ఉపయోగపడేలా 'ఫస్ట్ ఎయిడ్ కిట్' ను అందజేసి తమ గోభక్తిని చాటుకున్నారు. దమ్మపేట ప్రభుత్వ హైస్కూల్‌ను సందర్శించి, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ నాణ్యమైన విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులను క్లబ్ ప్రతినిధులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమైనదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జునరావు, ఆర్సీ పోకూరి కృష్ణప్రసాద్, జెడ్సీ జల్లిపల్లి దేవరాజు, ఆరఎస్ మాండవల్లి సురేష్ బాబు, వాసవి క్లబ్ గ్రేటర్ దమ్మపేట అధ్యక్షుడు బచ్చు రవిచంద్ర, ప్రముఖులు ముత్తా పుల్లారావు, మహంకాళి జగదీష్ బాబు, చారుగుండ్ల ప్రదీప్, దొడ్డా వినోద్ తదితరులు పాల్గొన్నారు.




## భద్రాద్రిలో ఘనంగా భూవరాహ యజ్ఞం

**32 దివ్య క్షేత్రాల మట్టితో ప్రత్యేక పూజలు**

**లక్ష మంది రైతులకు మృత్తికా ప్రసాదం పంపిణీ**

**మంత్రి తుమ్మలకు ఆహ్వానపత్రిక అందజేసిన డా. కృష్ణ చైతన్య స్వామి**

**దమ్మపేట రూరల్ జూన్ 21 (ప్రభాతవార్త :**
రైతులు సుభిక్షంగా ఉండాలని కాంక్షి స్తూ భద్రాచలంలోని కల్పవృక్ష నారసింహస్వామి వారి దివ్య సన్నిధిలో ఈ నెల 25 నుంచి 27 వరకు మూడు రోజుల పాటు 'భూవరాహ యజ్ఞం' అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును నృసింహ



ఉపాసకులు డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి ఆహ్వానించారు. ఆదివారం ఆయన దమ్మపేటలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి ఈ మేరకు ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ యజ్ఞం కోసం దేశవ్యాప్తంగా ఉన్న 32 దివ్య క్షేత్రాల నుంచి పవిత్ర మట్టిని (మృత్తికను) సేకరించారు. ఆ మట్టికి 32 రోజుల పాటు విశేష పూజలు నిర్వహించిన అనంతరం, 25వ తేదీ నుంచి యజ్ఞాన్ని ప్రారంభిస్తారు. పూర్ణాహుతి అనంతరం ఆ పవిత్ర మృత్తికను ప్రసాదంగా రైతులకు పంపిణీ చేయనున్నారు. ఈ బృహత్తర కార్యక్రమంలో సుమారు లక్ష మంది రైతులు పాల్గొంటారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ "రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది. ఆ ఉద్దేశంతోనే గత పదేళ్లుగా ఏరువాక పౌర్ణమి నాడు అన్నదాతలను సత్కరించి, వారికి మృత్తికా ప్రసాదాన్ని అందజేస్తున్నాం. యజ్ఞంలో ఉంచిన ఈ పవిత్ర మట్టిని వ్యవసాయ పొలాల్లో చల్లడం ద్వారా పంటలు సమృద్ధిగా పండుతాయి. రైతులు ఆర్థికంగా బలపడతారు. రైతన్నలందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి భూవరాహ యజ్ఞంలో పాల్గొని, మృత్తికా ప్రసాదాన్ని స్వీకరించాలని ఆయన కోరారు.

## సంపూర్ణ జీవన విధానానికి యోగ అవసరం గాయత్రి ఆశ్రమ గురూజీ

**దమ్మపేట రూరల్ జూన్ 21 (ప్రభాతవార్త :**
మనిషి సంపూర్ణ జీవన విధానానికి యోగ అవసరమని గాయత్రి ప్రేమ్ సుస్థిర జి అన్నారు. ఆదివారం అంతర్జాతీయ యోగా డే సందర్భంగా ఆశ్రమంలో స్త్రీ ,పురుషులతో యోగాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గురూజీ మాట్లాడుతూ భారతదేశంలో ఉద్భవించిన ప్రాచీనమైన, సంపూర్ణమైన జీవన విధానం, శారీరక, మానసిక, ఆధ్యాత్మిక సమతుల్యత ను సాధించడమే యోగ యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఇది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని మనసును, శరీరాన్ని, శ్వాసను ఏకం చేసే ఒక అద్భుతమైన విజ్ఞానం యోగ అన్నారు. అనంతరం యోగ డే సందర్భంగా ఆశ్రమంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో దమ్మపేట మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, దారా మోహన్ రావు, లైలా తదితరులు పాల్గొని యోగ గురూజీని శాలువతో సత్కరించి గురూజీకి పాదాభివందనం చేసి గురూజీ ఆశీర్వచనాలు అందుకున్నారు.



## కాకతీయ షుగర్ ఫ్యాక్టరీ లో యోగ డే వేడుకలు

**కల్లూరు, జూన్ 21, (ప్రభాతవార్త)**
యోగ డే సందర్భంగా షుగర్ ఫ్యాక్టరీ కల్లూరు కాకతీయ షుగర్ ఫ్యాక్టరీ యోగా గురువులు రఘునాథ బాబు ఆధ్వర్యంలో ఆదివారం 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సుమారు 60 మంది కలిసి యోగాలయంలో, నిత్య యోగ సాధకులు వాకర్స్, కల్లూరు పట్టణ పుర ప్రముఖులు అందరు కలిసి యోగా సాధన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రతిజ్ఞ కూడా నిర్వహించారు. ఈ యోగా కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు అభినందనలు తెలిపారు. నిత్య యోగ గురువులు సివిల్ ఇంజనీర్ రఘునాథ్ బాబు ఆధ్వర్యంలో అల్పాహారం రాగిజావ అందజేయడం జరిగింది. యోగ డే సందర్భంగా రఘునాథ్ బాబు మామ ఇద్దరు విద్యార్థులకు నూతన వస్త్రములు అందజేయడం జరిగింది.



# ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలు నిర్వహించిన బి ఆర్ఎస్ నేతలు

*కారేపల్లి జూన్ 21 ప్రభాతవార్త*

తెలంగాణ సిద్ధాంతకర్త తెలంగాణ మార్గదర్శకులు ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి ని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రమైన కారేపల్లి లో జయశంకర్ ఫోటోకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూపదవులు,



ప్రలోభాలు, వ్యక్తిగత ప్రయోజనాలకు అతీతంగా తెలంగాణ ప్రజల ఆకాంక్షలను తన జీవిత లక్ష్యంగా మలుచుకున్న మహోన్నత వ్యక్తిత్వం ఆచార్య జయశంకర్ అని అన్నారు. వారి ఆలోచనలు, త్యాగం, నిబద్ధత నేటికీ తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆచార్య జయశంకర్ కలలు కన్న సమానత్వం, అభివృద్ధి, ఆత్మగౌరవంతో కూడిన తెలంగాణ నిర్మాణం కోసం మనమంతా కృషి చేయడమే వారికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక, ఉద్యమానికి సిద్ధాంతకర్త, ప్రజల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వాంకుడోత్ జగన్ నాయక్ హనుమకొండ రమేష్ మండల నాయకులు తాతా వెంకన్నమండల నాయకులు డొంకెన రవీందర్ సీనియర్ నాయకులు గంగరబోయిన సత్యం తెలంగాణ ఉద్యమకారులు మండల యూత్ నాయకులు సోమందల నాగరాజు మణిగొండ, నాగేశ్వరరావు కందుల శ్రీనివాస్ రావుమాజీ సర్పంచ్ భూక్య మోహన్ గూగులోత్ జుంకీలాల్ గిద్ద వారి గూడెం నాయకులు గుగులోత్ భగవాన్ లాల్ నరేష్ పేర్ని వెంకటేశ్వర్లు పొక్కిలి యుగంధర్ పోతు రాములు కొనగడ్ల శ్రీకాంత్ బానోత్ రాజేష్ ఖలీల్ ఖాన్ పిల్లి వెంకటేశ్వర్లు నాలి రాజు రామారావు దేవతదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ఇన్-చార్జి జర్నలిస్టులకు జిల్లా అక్రిడిటేషన్ కార్డులు మరియు రాష్ట్రవ్యాప్త బస్ పాస్‌ల మంజూరు చేయాలని విజ్ఞప్తి

*వైరా టౌన్ జూన్ 21 (ప్రభాత వార్త)*

నియోజకవర్గంలో పనిచేస్తున్న ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ ఇన్‌చార్జి జర్నలిస్టులు, గత అనేక సంవత్సరాలుగా అమలులో ఉన్న అక్రిడిటేషన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ సమర్పించిన వినతిపత్రాన్ని మీ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను. జర్నలిస్టుల విన్నపం ప్రకారం, గతంలో నియోజకవర్గ ఇన్‌చార్జి జర్నలిస్టులకు జిల్లా అక్రిడిటేషన్ కార్డులతో పాటు రాష్ట్రవ్యాప్త బస్ పాస్‌లు కూడా మంజూరు చేయబడేవి. దీంతో వారు తమ వృత్తిపరమైన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించగలిగేవారు. అయితే తాజా ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, ప్రస్తుతం వారికి మండల స్థాయి అక్రిడిటేషన్ మరియు జిల్లా స్థాయి బస్ పాస్ సౌకర్యాలు మాత్రమే వర్తిస్తాయని తెలియజేయబడింది. ఈ నేపథ్యంలో, వారి వినతిపత్రానికి నేను మద్దతు తెలుపుతూ ఈ విషయాన్ని మీ సానుకూల పరిశీలనకు సమర్పిస్తున్నాను. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలు మరియు విధానాలపై సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రభుత్వం మరియు ప్రజల మధ్య వారధిగా పనిచేస్తూ పారదర్శకత మరియు ప్రజా అవగాహన పెంపొందించడంలో విశేషంగా దోహదపడుతున్నారు. ఈ పరిస్థితుల్లో అనేక సంవత్సరాలుగా పొందుతున్న మరియు తమ విధుల నిర్వహణకు అత్యవసరమైన ఈ సౌకర్యాలను నియోజకవర్గ ఇన్‌చార్జి జర్నలిస్టుల నుంచి తొలగించడం సముచితం కాదని భావిస్తున్నాను. అందువల్ల ఈ విషయాన్ని సానుభూతితో పరిశీలించి, గతంలో అమలులో ఉన్న విధానాన్ని పునరుద్ధరించేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, నియోజకవర్గ ఇన్‌చార్జి జర్నలిస్టులకు జిల్లా అక్రిడిటేషన్ కార్డులు మరియు రాష్ట్రవ్యాప్త బస్ పాస్‌లను మళ్లీ కొనసాగించే చర్యలు తీసుకోవాలని వినమ్రంగా కోరుచున్నాము.



## యోగా"తోనే ఆరోగ్యయోగం...

# కొణిజర్ల మండలంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

*కొణిజర్ల జూన్ 21ప్రభాత వార్త :*

శారీరక మానసిక ఆరోగ్యానికి యోగా"తోనే ఆరోగ్య యోగమని పలువురు సూచించారు. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఖమ్మం మేరా యువ భారత్, అధ్వర్యంలో జాగృతి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ షారుక్ ఇమ్రాన్, ఆధ్వర్యంలో మండల పరిధిలో తనికెళ్ళ గ్రామంలో గల తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో ఆదివారం నాడు యోగా!!డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల ప్రిన్సిపాల్స్ రజిని, మేరా యువ భారత్, జిల్లా యువజన అధికారి ఎం. వెంకట్ రాంబాబు, కే. భానుచందర్ లు పాల్గొని మాట్లాడుతూ.. అంతర్జాతీయ యోగ దినోత్సవము ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకుంటారు. 2014 సెప్టెంబరు 27న భారత ప్రధాని నరేంద్రమోడి ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో ప్రతిపాదన చేశారనీ, ఈ తీర్మానానికి 193 ఐరాస ప్రతినిధులలో 175 మంది మద్దతు ఇచ్చారనీ, యోగా అనేది మానవులకు మంచే కలుగజేస్తుందని, యోగ ను మానవ జీవన గమనంలో ఓ భాగంగా చేర్చుకొని ఆచరించడం ద్వారా మంచి ఆయురారోగ్యాలు పొందుకోవచ్చునని సూచించారు . ఈ కార్యక్రమంలో ఆయుష్ డిపార్ట్మెంట్ యోగా మాస్టర్ పి. సంధ్య శరీర, మానసిక ఆరోగ్యానికి యోగాసనాలు ఎంతో మేలు చేస్తాయి. ఇవి ఒత్తిడిని తగ్గించి, కండరాలను దృఢపరుస్తాయి. తడాసనం, వజ్రాసనం, భుజంగాసనం, విద్యార్థులతో యోగ ఆసనాలు వేయించడం జరిగింది. ఒత్తిడి, ఆందోళనలను దూరం చేసి మనస్సుకు ప్రశాంతతను ఇస్తుంది అని అన్నారు. అనంతరం కొంతమంది విద్యార్థులు వ్యాస రచన పోటీలలో పాల్గొనగా అందులో మొదటి, ద్వితీయ బహుమతులు అందజేయడం జరిగింది. పి.ఇ.టి, రమ్య అనంతరం విద్యార్థులతో యోగ ఆసనం లోగో ప్రదర్శించి, ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ కె .రజనీ వైస్ ప్రిన్సిపాల్ బి. రాజేశ్వరి, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.








# యోగ ఆరోగ్యకరమైన జీవన విధానం

## దైనందిన జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలి

## సర్పంచ్ దండు ప్రవీణ్

*కారేపల్లి జూన్ 21 మీ వార్త ప్రతినిధి*

యోగ ఆరోగ్యకరమైన మన విధానం సమకూరుస్తుందని మన దైనందిన జీవితంలో యోగాను భాగస్వామ్యం చేసుకోవాలని అ ప్పాయి గూడెం గ్రామ సర్పంచ్ దండు ప్రవీణ్ అన్నారు. మండల పరిధి లోగల అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో అమృత్ సరోవర్ చెరువు ప్రాంగణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని వివిధ యోగా ఆసనాలు, ప్రాణాయామాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దండు ప్రవీణ్ గారు మాట్లాడుతూ, యోగ అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదు, అది ఆరోగ్యకరమైన జీవన విధానం. శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో యోగ కీలక పాత్ర పోషిస్తుంది. అన్నారు. ప్రతిరోజూ కొంత సమయం యోగకు కేటాయిస్తే ఒత్తిడి తగ్గి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని తెలిపారు. యోగ ఫర్ వన్ ఎర్త్ వన్ హెల్త్‌ఖి అనే భావనతో ప్రతి ఒక్కరూ యోగను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలి" అన్నారుఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కృష్ణవేణి , ఈసీ శ్రీ సుధీర్ , ఉప సర్పంచ్ ఎట్టి సంధ్యారాణి మేట్ అజ్మీరా సురేష్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# సేవా దృక్పథం అభినందనీయం:

## ఫాదర్స్ డే సందర్భంగా గాయత్రి హెల్పింగ్ హ్యాండ్స్ఆధ్వర్యంలో

## ఉచిత వైద్య శిబిరం..

## నిత్యావసరాల పంపిణీ

## వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్.

*ఏన్కూరు,జూన్ 21, ప్రభాతవార్త :*

సమాజంలో నిరుపేదలకు..గిరిజనులకు వైద్య సేవలతో పాటు నిత్యావసరాలు అందిస్తూ ఆదుకోవడం అభినందనీయమని వైరా నియోజకవర్గ శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్ పేర్కొన్నారు. ఫాదర్స్ డేను పురస్కరిం చుకొని కేంద్రమైన ఏనుకూరులోని గాయత్రి హాస్పిటల్ నందు గాయత్రి హెల్పింగ్ హ్యాండ్స్..గ్రామీణ వైద్యులు కొలిశె ట్టి నరేష్..రాజేశ్వరి దంపతులు..కొలిశెట్టి నరేష్ తండ్రి దివంగత కొలిశెట్టి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం కోసం హాస్పటల్ నందు ఉచితవైద్య శిబిరాన్ని ప్రారంభించి..పేద ప్రజలకు వైద్య సేవలు నిర్వహించి. .నిత్యావసరాల పంపిణీ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ పాల్గొని ఆ యన చేతుల మీదుగా గిరిజన కుటుంబాలకు నిత్యా వసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కొత్తమేడిపల్లి గిరిజన గ్రామానికి మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని ఆయన హామీ నిచ్చారు. గిరిజన పిల్లలవిద్యా భివృద్ధి కోసం జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి నూతన పాఠశాలను ఏర్పాటు చేయిస్తానని..ఇప్పటికీ చీకటిలో మగ్గు తు న్న ఆ గ్రామానికి సోలార్ విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు ప్ర త్యేక కృషి చేస్తానని ఆయన అన్నారు. ఎంతో ఖరీదైన వైద్యాన్ని పేదలకు ఉచితంగా అందిస్తూ నిత్యం సేవానిరతిని చాటుకుంటున్న కొలిశెట్టి నరేష్ సేవలను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. సమాజంలో ఎలాంటి స్వార్థం లేకుండా.. ఇతరులకు సహాయం చేయడానికి ముందుకు వచ్చే సేవా దృక్పథం ఎంతో అభినందనీయం అ ని ఆయన అన్నారు. పేద ప్రజల కష్టాలను గుర్తించి సేవా కార్యక్రమాలు చేయడం సమాజ శ్రేయస్సుకు ఎంతో దోహ దపడుతుందని ఆయన అన్నారు. అనంతరం గాయత్రి హెల్పింగ్ హ్యాండ్స్..గ్రామీణ వైద్యులు కొలిశెట్టి నరేష్ మాట్లా డుతూ..తన తండ్రి జ్ఞాపకార్థం కోసం ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని..భవిష్యత్తులోనూ మరిన్ని సే వా కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశా రు. ఈ ఉచిత శిబిరంలో పాల్గొన్న రోగులకు డాక్టర్ ఆసిఫ్ అలీ..కొలిశెట్టి నరేష్ ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిం చి..మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్, సొసైటీ అ ధ్యక్షుడు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, వైరా మాజీ మున్సి పల్ చైర్మన్ జైపాల్, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి తంబళ్ల సామేలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులో తు లచ్చిరాం నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షు లు స్వర్ణ నరేందర్, మాజీ ఎంపీటీసీ మేడ ధర్మారావు, ముళ్లపాటి సీతారాములు చింతనబోయిన సీతారాములు, న రేష్ జాదవ్, నాగరాజు, చందమామ నరసింహరావు, సుంకర వెంకట నర్సయ్య, గుమ్మా రోశయ్య, గోవిందు వెంకటేశ్వ ర్లు, పంతగాని నరేష్, సాయి రోహిత్, మండల మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.






## నిరుద్యోగులకు ఉపాధి కల్పించడానికి పరిశ్రమ..

**రైతులు నాడు ముందుకు వచ్చి భూములి ఇచ్చారు...**

**నేడు మార్కెట్ ధర ప్రకారంగా ఎకరం25 లక్షలకు పరిశ్రమకు ఇచ్చారు..**

**విలేకరులతో ఎమ్మెల్యే...**

*సత్తుపల్లి జూన్ 21 ప్రభాతవార్త*

సత్తుపల్లి మండలం బుగ్గపాడు గ్రామంలో ఫుడ్ పార్క్ ఏర్పాటు కోసం ఆనాడురైతులు ముందుకు వచ్చి ఇవ్వటం జరిగింది అని నేడు ఆ పార్క్ లో నిరుద్యోగులైన యువకులకు ఉపాధి కల్పించడానికిపరిశ్రమ ఏర్పాటు చేయడానికి పారిశ్రామికే వేత్త ముందుకు వచ్చారని ప్రజల కోసం అభివృద్ధి చేస్తుంటే ప్రతిపక్షాలు కావాలని బురద జల్లుతున్నారని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు ఆరోపించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బుగ్గపాడు గ్రామంలో గిరిజనులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని అట్టివారిని ఆదుకోవడానికి భూములు కొనుగోలు చేసి రూ 109 కోట్ల రూపాయలు తో అభివృద్ధి చేయటం జరిగిందని వారన్నారు. గత బిఆర్ఎస్ పదేళ్ల కాలంలో అట్టి ఫుడ్ పార్కునుపట్టించుకోకపోవడంతో యంత్రాలు సైతం తుప్పు పట్టి మూలన పడి ఉన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక దృష్టి పెట్టి పరిశ్రమ తీసుకొచ్చారని వారన్నారు. గత ఏడు, ఎనిమిది నెలల క్రితం కల్లూరు, ఏంసూరు మండలాల్లో దీపక్ నెక్సన్ కంపెనీ వారు భూమికోసం పరిశీలించినప్పటికీ వారికి అనుకూలమైనది దొరకపోయేటప్పటికి, బుగపాడు ప్రాంతంలోని భూమిని పరిశీలించి ఇట్టి భూమి అన్ని అనుమతులతో టీజీఐఐసీ ఛైర్మన్, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబులు ఎకరం 25 లక్షల చొప్పున ధర నిర్ణయించి, దీపక్ నెక్సన్ కంపెనీ 2000 నుంచి 3000 వరకు నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తానని అట్టి భూమిని కొనుగోలు చేశారని ఎమ్మెల్యే దంపతులన్నారు. ఇంతమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తుంటే కళ్ళుండి చూడలేక, వారి ప్రభుత్వంలో అభివృద్ధి చేయకపోగా చేసే వారి మీద విమర్శించటం మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కు, మంత్రి కేటీఆర్ కు తగదని ఎమ్మెల్యే దంపతులు ఎద్దేవా చేశారు. 10 సంవత్సరాల కాలంలో మీరు ఏమీ అభివృద్ధి చేశారు చూపించండి, మా రెండున్నరేళ్లలో మేము చేసిన అభివృద్ధిని చూపిస్తాం ఓపెన్గా రండి, మీరు చూపించలేక పోతే సత్తుపల్లి రావటం మర్చిపోండి, తాము చేసిన అభివృద్ధిని చూపించకపోతే రాజకీయాల నుంచి తప్పుకుంటాం అని వారికి ఎమ్మెల్యే దంపతులు సవాల్ విసిరారు. బుగ్గపాడు లో ఏర్పాటు చేసే పరిశ్రమకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తనయుడికి వాటా ఉందని ప్రచారం చేయటం తగదని, అలాగే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై విమర్శించటం పద్ధతి కాదని ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తే తాము సహించే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే దంపతులు వారిని హెచ్చరించారు. సమావేశంలో టీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, మున్సిపల్ ఛైర్ పర్సన్ వైస్, ఛైర్ పర్సన్, మహమ్మద్ రెహానా కమల్ పాష, బొంతు సుమలత వేణు, కౌన్సిలర్ తోట సుజలరాణి, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, మహమ్మద్ కమల్ పాషా, జక్కుల ప్రభాకర్, షరీఫ్ , తదితరులు పాల్గొన్నారు.



## వేంసూర్ లో గుప్త నిధుల తవ్వకాలు కలకలం....

**కుంచపర్తి ఆలయం వద్ద తవ్వుతున్న కూలీలు....**

**పోలీసుల అదుపులో ll మంది, ఆరు బైకులు స్వాధీనం...**

*వేంసూర్, జూన్ 21,ప్రభాతవార్త.*

ఖమ్మం జిల్లా వేంసూర్ మండలం కుంచపర్తి గ్రామంలో గుప్త నిధుల తవ్వకాలు ఆదివారం కలకలం రేపాయి. కుంచెపర్తి సమీపంలోని మారెమ్మ తల్లి ఆలయం వద్ద స్వామీజీ నివాస గృహాల మధ్య గత ఐదు రోజుల నుంచి గుప్త నిధులు కోసం కూలీలు తవ్వకాలు ప్రారంభించినట్లు ప్రచారం జరుగుతుంది. ఈ గుప్త నిధులు కోసం గుంటూరు, ఏనుకూరు, ప్రాంతాల నుంచి కూలీలను తీసుకువచ్చి ఆలయం వద్ద ఉన్న స్వామీజీ ఈతవ్వకాలునిర్వహిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఈ తవ్వకాలు సైతం పట్టపగలే ఎవరికి అనుమానాలు రాకుండా జరుగుతున్నాయి. ఆ ప్రాంతమంతా గట్టి నేల కావడంతో లోతట్టు వెళ్లేసరికి రాయి తగలడంతో కూలీలు తవ్వటానికి నిరాకరించారు. దీంతో స్వామీజీ మధ్యలో అనుకున్నది ఎక్కడ ఆగుతుందో అని పూర్తి చెయ్యకపోతే మీకు నష్టం జరుగుతుంది అని హుకుం జారీ చేయటంతో చేసేది లేక కూలీలు బయట ప్రపంచానికి వెళ్లేలా ఇక్కడ జరుగుతున్న ఈ విషయం ప్రచారం చేశారు. సమాచారం తెలుసుకున్న సత్తుపల్లి రూరల్ సీఐ ఎం ముత్త లింగం , పెనుబల్లి ఎస్ఐ వెంకటేష్ తన సిబ్బందితో పోలీసులు రంగ ప్రవేశం చేసి గుంటూరు, ఏనుకూరు, గ్రామాలనుంచి వచ్చి గొయ్యి తవ్వుతున్న 11మంది కూలీలను, వారి వద్ద నుంచి 11 సెల్ ఫోన్లను, ఆరు బైక్లను,స్వాధీనంచేసుకున్నారు. గుప్త నిధులు కోసం తవ్వకాలని ప్రచారం జరుగుతుండటంతో కూలీలను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామని సీఐ ముత్త లింగం ఆదివారం ప్రభాతవార్తకు తెలిపారు.



## యోగాస్త్రం శరీరానికి దివ్య ఔషధం...

**తెలంగాణ ఎకనామిక్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు.. నేదునూరి**

*సత్తుపల్లి జూన్ 21 ప్రభాతవార్త*

ప్రతి వ్యక్తి యోగను జీవన శైలి లో భాగం చేసుకోవాలని యోగాస్త్రం శరీరానికిదివ్య ఔషదం అనిఆత్మకు స్వచ్ఛత మనసుకు ప్రశాంతతను చేకూర్చే ఉత్తమ సాధనమని రచయిత కాలమిస్ట్ తెలంగాణ ఎకనామిక్ ఫోరం అధ్యక్షులు నేదునూరి కనకయ్య అన్నారు. రాజేంద్రనగర్ డివిజన్ అత్తాపూర్ జిహెచ్ఎంసిపి లక్ష్మీ నగర్ పార్కు లో అత్తాపూర్ యోగ సెంటర్ఆధ్వర్యంలో 12వ అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు ఆదివారంఘనంగాజరిగాయి.ఈకార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన నేదునూరి కనకయ్య ప్రసంగిస్తూ భారతదేశంప్రపంచానికి అందించిన గొప్పగిఫ్ట్ యోగ అని యోగ చేయడం వల్లశరీరం మనసు ఏకీకరణశరీరకపటుత్వం కలుగుతుందని యోగ మార్గం ఆరోగ్య భాగ్యమని అన్నారు.సమావేశానికి అధ్యక్షత వహించినలక్ష్మీ నగర్ పార్క్ అధ్యక్షులు అత్తాపూర్ యోగ సెంటర్ గురువుపి మహేందర్ మాట్లాడుతూ నిరంతర యోగ సాధన ద్వారా ఆరోగ్య సౌభాగ్యం మానసిక స్థిరత్వం కలుగుతుందని అన్నారు. అత్తాపూర్ వాకింగ్ అసోసియేషన్ అడ్వైసర్ యు నరసింహారావు ప్రసంగిస్తూ యోగాస్త్రం అత్యంత ప్రబావ వంతమైన వాక్సిన్ లాగా పనిచేస్తుందని అన్నారు.బీజేపీ నాయకులు కొమురయ్య మల్లారెడ్డి శ్రీధర్,ప్రముఖ సంఘ సేవకులు సీనియర్ పాత్రికేయులు మధు,రాష్ట్ర వ్యవసాయవిశ్వవిద్యాలయంమాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రాఘవ రెడ్డి లు యోగ యొక్క విశిష్టతను గురించి వివరించారు.ఉచిత యోగ తరగతులను నిర్వహించిన యోగ సెంటర్ గురువు పి మహేందర్ ను అత్తాపూర్ యోగా సెంటర్ సభ్యులు మిత్రులు శ్రేయాభిలాషులు శాలువగిఫ్ట్పలవ గాలతోసభ్యులుఘనంగాసన్మానించారు.




## సత్తుపల్లిలో డాక్టర్ నరసింహారావుని పరామర్శించిన మంత్రి తుమ్మల..

*సత్తుపల్లి జోన్ 21 ప్రభాతవార్త*

సత్తుపల్లిలో పట్టణంలోని ప్రముఖ వైద్యులు రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మిత్రులు డాక్టర్ కుసంపూడి నరసింహారావు ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం ఆయన స్వగృహానికివెళ్లిపరామర్శించారు. డాక్టర్ నరసింహారావు ఆరోగ్య పరిస్థితి గురించి మంత్రి తుమ్మల అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల వెంట ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, తోపాటు మున్సిపల్ వైస్ ఛైర్మన్, బొంతు సుమలత వేణు, కాంగ్రెస్ నాయకులు కొత్తూరు ప్రభాకర్ రావు, చల్లగుండ్ల నరసింహారావు, మహమ్మద్ కమల్ పాషా,,తుమ్మల అభిమానులు పాల్గొన్నారు.



## సన్నబియాన్ని అక్రమంగా నిల్వ చేసి వ్యాపారం నిర్వహిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు

### కల్లూరు ఎస్సై హరిత

*కల్లూరు, జూన్ 21, ప్రభాతవార్త*

పేద ప్రజల కోసం ప్రభుత్వం సరఫరా చేస్తున్న సన్నబియ్యాన్ని అక్రమంగా నిల్వ చేసి వ్యాపారం నిర్వహిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని కల్లూరు ఎస్సై హరిత విజ్ఞప్తి చేశారు. ఆదివారం విలేకర్ల సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ చౌక ధరల దుకాణాల ద్వారా ప్రభుత్వ సరఫరా చేస్తున్న సన్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి, నిల్వ ఉంచి బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్న రేషన్ డీలర్లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు కల్లూరు ఎస్సై హరిత తెలిపారు. ఏప్రియల్ 24, 25 తేదీలలో సివిల్ సప్లై డిపార్ట్మెంట్ లోని సత్తుపల్లి సివిల్ సప్లై చెకింగ్ ఇన్స్పెక్టర్, ఎన్ఫోర్స్మెంట్ టాస్క్ఫోర్స్ టీం ఓఎస్టీ ఆధ్వర్యంలో కల్లూరు మండలం పేరవంచలో గల ఎఫ్ పి షాప్ నెంబర్ 2232015, కల్లూరు మండలం ఖాన్ ఖాన్ పేట ఎఫ్ పి షాప్ నెంబర్ 2232005 లలో జాయింట్ ఇన్స్పెక్షన్ చేయగా ఎఫ్ పి షాప్ నెంబర్ 2232015 లో స్టాక్ రిజిస్టర్ లో ఉండవలసిన దాని కన్నా 12.50 క్వింటాళ్ల రేషన్ బియ్యం 71,775 రూపాయల విలువైనవి అదేవిదంగా ఎఫ్ పి షాప్ నెంబర్ 2232005 లో 64.01 క్వింటాళ్ల 3,67,545 రూపాయల విలువైన రేషన్ బియ్యం అదనంగా ఉండడంతో రేషన్ డీలర్లను విచారించగా ఇరువురు అవకతవకలకు పాల్పడి, ప్రభుత్వం సరఫరా చేయుచున్న సన్న రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తూ రేషన్ కార్డు దారుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి బ్లాక్ మార్కెట్ కు రీసైకిల్ చేస్తున్నట్లుగా గుర్తించి రేషన్ షాప్ డీలర్ అయిన రాయల నాగేశ్వరరావు, నివాసం పేరువంచ అను అతనిపై చీటింగ్, నమ్మకద్రోహం సెక్షన్ల కింద సివిల్ సప్లై అధికారి వేముల నరేష్ ఫిర్యాదు మేరకు సదరు ఇరువురు రేషన్ డీలర్ల పై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఆయా కేసులలో ఒక రేషన్ డీలర్ అయిన రాయల నాగేశ్వరరావు, మెరుగు వేలాద్రి, నివాసం ఖాన్ ఖాన్ పేట చెందిన వ్యక్తులను అరెస్ట్ చేసి జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ సత్తుపల్లి ముందు హాజరు పరచగా ఇరువురికి జులై 3 వరకు జుడీషియల్ రిమాండ్ విధించారని తెలిపారు. కల్లూరు మండలంలో ఎవరైనా రేషన్ డీలర్లు లేదా బియ్యం వ్యాపారస్తులు పేద ప్రజల కోసం ప్రభుత్వం సరఫరా చేస్తున్న సన్నబియ్యాన్ని అక్రమంగా నిలువ చేస్తూ వ్యాపార నిర్వహిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరించారు. అలాగే అట్టి వ్యాపారం నిర్వహించే వారి సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచి తగిన పారితోషికం ఇస్తామని పేర్కొన్నారు.



## ఆచార్య జయశంకర్ సేవలు మరవలేనివి

**నేలకొండపల్లి, జూన్ 21 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం పరితపిస్తూ కృషి చేసిన ఆచార్య జయశంకర్ సేవలు మరవలేనివని నేలకొండపల్లి మండల బిజెపి



పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ వెల్లడించారు. ఆదివారం నేలకొండపల్లి నందు మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ చిత్రపటంకు మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల బిజెపి పార్టీ నాయకులు షేక్. షరీఫుద్దీన్, మల్లెబోయిన గోవిందరావు, సయ్యద్ మోహినుద్దీన్, ఎలిగేటి గిరి, పిట్టల సూరిబాబు, కందరబోయిన గోపి, దేశబోయిన వేణుబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యోగా డే వేడుకలు

**నేలకొండపల్లి, జూన్ 21 ప్రభాతవార్త:**

ప్రపంచ యోగ దినోత్సవంను పురస్కరించుకుని ఆదివారం నేలకొండపల్లి నందు యోగా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ ఆవరణ నందు వైద్యాధికారుల ఆధ్వర్యంలో



నిర్వహించిన యోగ డే లో పలువురు పాల్గొన్నారు. యోగా విన్యాసాలను చేశారు. యోగా వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారుల తో పాటు నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, నాయకులు షేక్. షరీఫుద్దీన్, మల్లెబోయిన గోవిందరావు, కొండా హర్షవర్ధన్, కందరబోయిన గోపి, పిట్టల సూరిబాబు, బాజా రామకృష్ణ, పురాణం దివాకర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, స్థానిక గౌతమ్ పాఠశాల నందు, ఇతర ప్రవేట్ సంస్థలలో యోగా డే ను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పలువురు ప్రముఖులు, అధికారులు, ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు.

## కూసుమంచిలో బోనాల జాతర..

### ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన యాదవసోదరులు

**కూసుమంచి, జూన్ 21 (ప్రభాతవార్త) :**

కూసుమంచి మండలకేంద్రంలో ఆదివారం యాదవులు తమ ఆరాధ్యదైవం గంగమ్మ తల్లి జాతర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్దఎత్తున బోనాలతో బయలెల్లి గ్రామ పురవీధులలో బాజాభజంత్రీల నడుమ సందడి చేస్తు అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ చెన్నువెంకటరమణ, బారి వీరభద్రం తదితరులు తమ ఇలవేల్పు అయిన గంగమ్మ ఆలయానికి చేరుకుని మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో తెల్లవారుజాము నుంచే మహిళలు సంప్రదాయ బోనాలను సిద్ధం చేసి, నెత్తిన బోనమెత్తుకుని మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా గంగమ్మ ఆలయానికి చేరుకున్నారు. మరోవైపు యాదవ యువకులు, పెద్దలు కాళ్లకు గజ్జెలు కట్టుకుని భక్తి పారవశ్యంలో నృత్యాలు చేస్తూ అమ్మవారి నామస్మరణతో ఆలయానికి చేరుకోవడం జాతరకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గజ్జెల సవ్వడులు, భక్తి గీతాలు, హారతుల వెలుగులతో గ్రామమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ మాట్లాడుతూ.. సకాలంలో వర్షాలు కురవాలని, పంటలు సమృద్ధిగా పండాలని, పశుసంపద అభివృద్ధి చెందాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ప్రతిసంవత్సరం అమ్మవారికి నైవేద్యం సమర్పిస్తుంటామని తెలిపారు.



## అర్హులైన కూలీలు అందరికీ కొత్త జాబ్ కార్డులు ఇవ్వాలి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్ధినేని కర్ణకుమార్ డిమాండ్

**నేలకొండపల్లి, జూన్ 21 ప్రభాతవార్త:**

గ్రామీణ ప్రాంతాల లోని పేద కుటుంబాలకు ఉపాధి హామీ పథకం కింద వెంటనే కొత్త జాబ్ కార్డులను మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్ధినేని కర్ణకుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం భైరవునిపల్లి గ్రామం నందు వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ శాఖ సమావేశం చట్టూ వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిద్ధినేని కర్ణకుమార్ మాట్లాడుతూ గ్రామీణ పేదల జీవనోపాధికి భద్రత కల్పించాల్సిన ఉపాధి హామీ పథకాన్ని అధికారులు, ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని ఆయన విమర్శించారు. కొత్త జాబ్



కార్డుల కోసం పేదలు నాలుగేళ్లుగా దరఖాస్తులు పట్టుకుని ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడన్నారు. ఒకవైపు అర్హులకు కొత్త కార్డులు ఇవ్వడం లేదు సరే, మరో వైపు ఇప్పటికే పాత కార్డులు ఉన్నవారికి కూడా నాలుగేళ్లుగా సరిగ్గా పనులు చూపించకుండా కాలయాపన చేస్తున్నారని ఆయనఆగ్రహం వ్యక్తం చేశారు. గత 14 వారాలుగా కూలీలు చేసిన పనికి రావాల్సిన ఉపాధి బకాయి డబ్బులను తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తీవ్రమైన ఎండల్లో పనిచేస్తున్న కూలీలకు పని ప్రదేశాల్లో కనీసం ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీరు, నీడ సదుపాయం కల్పించడంలో అధికారులు విఫలమైనారని ఆయన ధ్వజమెత్తారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తాటి వేంకటేశ్వర్లు మాట్లాడుతూ పేదల సమయాన్ని వృథా చేస్తూ అధికారులు నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నారని, అధికారుల మొండి వైఖరి నశించాలన్నా, మన హక్కులు సాధించుకోవాలన్నా పోరాటమే శరణ్యమని చెప్పారు. ఈనెల 23వ తేదీన జరుప తలపెట్టిన ఖమ్మం కలెక్టరేట్ మహా ముట్టడి కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఉపాధి కూలీలు, వ్యవసాయ కార్మికులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు, సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బాలిన కృష్ణంరాజు, నాయకులు బాలెబోయిన వేంకటేశ్వర్లు, కుంచం బిక్షం, ముత్యాల వేంకటేశ్వరరావు, బాలిన పెద్ద నారాయణ, బాలిన చిన్న నారాయణ, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## యోగాలో ప్రతీ ఆసనం శక్తి ప్రక్రియే..

### ఘనంగా 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

**కూసుమంచి, జూన్ 21 (ప్రభాతవార్త) :**

సరిగా చేస్తే ప్రతీ ఆసనం శక్తి ప్రక్రియే అని, యోగా రోజువారీ జీవన విధానంలో ఓ దినచర్యగా మార్చుకుంటే ఆరోగ్యవంతంగా జీవనం సాగించవచ్చని జీహెచ్డీ, పీహెచ్సీ కూసుమంచి వైద్యులు పీ జ్యోతి, సాయి కుమార్, లోహిత పేర్కొన్నారు. పాలేరులోని నవోదయ విద్యాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం యోగ శిక్షకురాలు మాధవి యోగా ఆసనాలు, ప్రాముఖ్యతలు తెలుపుతూ.. వైద్య సిబ్బందికి, అధ్యాపకులు, ఉపాధ్యాయులచే యోగా ఆసనాలు వేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యోగాను ప్రతీ రోజూ చేసినట్లయితే దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు సైతం అదుపులో ఉంచుకోవచ్చని సూచించారు. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈనెల 12 నుంచి 21వరకు ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో యోగాపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నవోదయ పాఠశాల ప్రిన్సిపాల్ కే.శ్రీనివాసులు, అధ్యాపక బృందం, వైద్య సిబ్బంది సూపర్ వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు, విద్యార్థులు పాల్గొన్నారు.






## ఘనంగా అంతర్జాతీయ యోగా సాధన దినోత్సవం వేడుకలు

**నేలకొండపల్లి జూన్ 21 ప్రభాతవార్త:**

అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకొని శ్రీసత్య సాయి ధ్యాన మండలి ఆధ్వర్యంలో ఆదివారం రాజేశ్వరపురం గ్రామం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణ నందు యోగా సాధన వేడుకలు ఘనంగా



నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రయ్య గురూజీ, మధు గురూజీలు యోగా సాధన ప్రాముఖ్యత, ఆరోగ్య పరిరక్షణలో దాని పాత్ర గురించి వివరించారు. ఈ యోగ సాధన శిక్షణ కార్యక్రమంలోరాజేశ్వరపురం, మూటాపురం గ్రామాల ప్రజలతో పాటు పరిసర గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై యోగా సాధనలో పాల్గొన్నారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని గురూజీలు సూచించారు. ఈ యోగ సాధన కార్యక్రమంను విజయవంతంగా నిర్వహించిన రాజ్యేశ్వరపురం గ్రామ సర్పంచ్ దండా రంగయ్య, మూటాపురం గ్రామ సర్పంచ్ లు ఏలూరి రామారావులను ఆయా గ్రామాల ప్రజలు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పాలేరు నియోజకవర్గ ఇంచార్జ నాయకులు, బిజెపి జిల్లా నాయకులు నున్నా రవికుమార్, రాజేశ్వరపురం, మూటాపురం గ్రామాల ప్రముఖులు భువనగిరి యుగంధర్, ఇంటూరి అశోక్, దండా నరసింహారావు, బెల్లం లక్షి ్మ, బాగం మురళి,గరిణ వెంకటేశ్వర్లు, నిర్వాహకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటం కు పాలాభిషేకం

**నేలకొండపల్లి, జూన్ 21 ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ నిధులు విడుదల చెయ్యటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి మండల కమిటీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో ఆదివారంనేలకొండపల్లి నందు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటంకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఫసల్ భీమా పథకమును అమలు చేయాలని డిమాండ్ చేశారు. పీఎం కిసాన్ పథకం ద్వారా అర్హులైన రైతుల ఖాతాల్లోకి కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా రూ.6వేలు ఆర్థిక సహాయాన్ని మూడు సమాన వాయిదాల్లో రూ.2వేలు చొప్పున జమ చేస్తోందని చెప్పారు. ఈనెల 20వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ వ్యాప్తంగా లబ్ధిదారుల ఖాతాల్లోకి నిధులను విడుదల చేశారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్.షరీఫుద్దీన్, మండల బీజేపీ ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, ఉపాధ్యక్షులు పురాణం దివాకర్, నాయకులు కొండా హర్షవర్ధన్, సయ్యద్ మోహినుద్దీన్, పిట్టల సూరిబాబు, కందరబోయిన గోపి, ఎలిగేటి గిరి, దేశబోయిన వేణుబాబు, పుట్టా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# కొత్తగూడెం - జగ్గయ్యపేట రోడ్డును జాతీయ రహదారిగా ప్రకటించండి

**బొగ్గు రవాణా, భద్రాచలం పుణ్యక్షేత్రానికి మెరుగైన సౌకర్యం**

**తూర్పు, మధ్య తెలంగాణ ఆర్థిక పురోగతికి జాతీయ రహదారి ఎంతో కీలకం**

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**

కొత్తగూడెం, జూన్ 21 ప్రభాతవార్త

కొత్తగూడెం నుండి తల్లాడ మీదుగా జగ్గయ్యపేట వరకు ఉన్న రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించి అభివృద్ధి చేయడం ఎంతో అవసరమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఈ మేరకు న్యూఢిల్లీలో రోడ్డు రవాణా, హైవేస్ కేంద్ర మంత్రి నితిన్ జైరాం గడ్కరిని, రాష్ట్ర రాజధానిలో రోడ్లు భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఆయన లేఖలు సమర్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ... సుమారు వంద కిలోమీటర్ల పొడవు కలిగి, కొత్తగూడెం (ఎన్ హెచ్30) వైరా జగ్గయ్యపేట (ఎన్ హెచ్65) లను అనుసంధానించే ఈ రహదారి తెలంగాణలోని ప్రధాన పారిశ్రామిక, వాణిజ్య, వ్యవసాయ మరియు గిరిజన ప్రాంతాలను కలిపే వ్యూహాత్మక ప్రాధాన్యత కలిగిన రాష్ట్ర రహదారి అని వివరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సింగరేణి, కేటీపీఎస్, నవభారత్, బిటిపిఎస్, హెవీ వాటర్ ప్లాంట్ లాంటి అనేక ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు ఉండటం వల్ల ఇది ప్రధాన పారిశ్రామిక కేంద్రంగా ఉందన్నారు. ఈ



రోడ్డు పాల్వంచ, అశ్వాపురం, మణుగూరు లాంటి పారిశ్రామిక ప్రాంతాలను కలపడమే కాకుండా, అంతర్జాతీయ పుణ్య క్షేత్రమైన భద్రాచలం చేరుకోవడానికి భక్తుల మార్గాన్ని సులభతరం చేస్తుందని పేర్కొన్నారు. దీనిని జాతీయ రహదారిగా మార్చడం వల్ల తూర్పు, మధ్య తెలంగాణ మధ్య రవాణా మెరుగై, బొగ్గు రవాణా సులభతరమవుతుందని, గ్రామీణ ప్రాంతాల సామాజికఆర్థిక అభివృద్ధికి తోడ్పడు తుందని తెలిపారు. జగ్గయ్యపేట వద్ద ఎన్ హెచ్65 కి అనుసంధానం కావడం ద్వారా ప్రధాన మార్కెట్లకు లింక్ ఏర్పడుతుందని, ప్రాధాన్యత ప్రాతిపదికన ఈ నవీకరణ పనులను చేపట్టాలని కేంద్ర, రాష్ట్ర మంత్రులను ఆయన సమర్పించిన లేఖలో పేర్కొన్నారు.



## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

**జిల్లా కలెక్టర్ అంకిత్...**

కొత్తగూడెం, జూన్ 21 ప్రభాతవార్త

ఈనెల 22వ తేదీ సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించి అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.



## నీట్‌యూజీ 2026 పరీక్ష కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

వైద్య, విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం ఖమ్మం పోలీస్ కమిషనరేట్ లో నిర్వహించే నీట్‌యూజీ 2026 పరీక్షల నేపథ్యంలో ఆయా పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పటిష్ట పోలీస్ బందోబస్త్, భద్రతను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించి, పరిశీలించారు. ఆదివారం మధ్యాహ్నం 12గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 ఆంక్షలు అమలులో ఉంటుందన్నారు. శాంతి నగర్ కాలేజ్ సందర్శించిన పోలీస్ కమిషనర్ టౌన్ ఏసీపీ రమణమూర్తి కి పలు సూచనలు చేశారు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనే నిజమైన నివాళి

**ఎమ్మెల్సీ తాతా మధుసూదన్**

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఖితెలంగాణ భవన్‌ఖిలో ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఎమ్మెల్సీ, రాష్ట్ర పార్టీ కార్యదర్శి ..శ్రీ తాతా మధుసూదన్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ కొనియాడారు. ఉద్యమానికి ఆయన అందించిన సిద్ధాంత బలం, మార్గదర్శకత్వం తెలంగాణ చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోతాయని పేర్కొన్నారు. ..ఆనాడే కేసీఆర్ పై 2002లో ప్రొఫెసర్ జయశంకర్ గఎం ఇచ్చిన ఒక ఇంటర్వ్యూను ఆయన గుర్తు చేశారు. కేసీఆర్ నాయకత్వంతోనే తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమవుతుందని, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చగల ఏకైక నాయకుడు కేసీఆర్‌అని జయశంకర్ గఆనాడే వ్యక్తం చేసిన విశ్వాసాన్ని ప్రస్తావించారు. జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ సంక్షేమం, అభివృద్ధి ,ఆత్మగౌరవ పరిరక్షణ ఒక్క కేసీఆర్ నాయకత్వంతోనే సాధ్యమవుతుందని ఆయన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కూడా కొన్ని శక్తులు రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. తెలంగాణ అస్తిత్వం, స్వాభిమానం, మరియు అభివృద్ధిని కాపాడుకోవడానికి ప్రజలు మరోసారి బీఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్కి అండగా నిలవాల్సి న అవసరం



ఎంతైనా ఉందన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ గారి కలల తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో నడిపించడం ప్రతి తెలంగాణ వాది బాధ్యత. ఆయన ఆశయాల సాధన కోసం పునరంకితం కావడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని తాతా మధుసూదన్, తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, ఉద్యమకారులు !! సీనియర్ నాయకులు ఉప్పల వెంకటరమణ, బొమ్మెర రామ్మూర్తి, డోకుపర్తి సుబ్బారావు, బివ్యాల తిరుమలరావు, పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, గుండ్లపల్లి శేషగిరిరావు, బురాన్, ఆసిఫ్, తీగల సతీష్, దరిపెల్లి వీరబాబు, ఈదుల రాజేష్, షేక్ నాగుల మీరా, గాజుల రవి, నాయకులు యలమద్ది రవి, బలుసు మురళీకృష్ణ, సద్దాం షేక్, షేక్ షకీనా, మహమ్మద్ రఫీ, ఇంటి మాధవి, మహమ్మద్ మోసిన్, పోలిపాంగు వెంకట్, పిట్టల తిరుమల్, పారుక్ అర్పత్, షేక్ ఉస్మాన్, ఆరెంపుల వీరభద్రం, బోజెడ్ల రాంమోహన్ రావు, మద్దెల విజయ్, మంకెన రమేష్, చీకటి రాంబాబు, పటేటి సాయి, బోడా మంచా నాయక్, షేక్ చాంద్ పాషా మరియు తదితర నాయకులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ కి నివాళులర్పించారు.

## కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య నీట్ పరీక్షలు పరీక్షా కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ

కొత్తగూడెం క్రైమ్, జూన్ 21 ప్రభాతవార్త



నీట్ యూజీ 2026 పరీక్షలు పారదర్శకంగా నిర్వహించేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదివారం కొత్తగూడెం పట్టణంలోని సింగరేణి ఉమెన్స్ కళాశాల, రామచంద్ర డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న నీట్ పరీక్ష కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్ష ముగిసే వరకు శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లోని సీసీ కెమెరాల పనితీరు, అభ్యర్థుల తనిఖీ విధానం, ఇతర అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. ఏదైనా సమస్య తలెత్తితే పోలీసు అధికారులకు తెలియజేయవలసిందిగా అధికారులను కోరారు. పరీక్ష కేంద్రాల వద్ద శాంతి భద్రతలకు భంగం కలిగించిన, నిషేధాజ్ఞలు మీరిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## చాతకొండ 6వ బెటాలియన్ లో యోగా దినోత్సవం

లక్ష్మీ దేవిపల్లి, జూన్ 21 ప్రభాతవార్త:

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని, ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ వారి ఆధ్వర్యంలో 6వ బెటాలియన్ చాతకొండ పరేడ్ మైదానం ప్రాంగణంలో ప్రత్యేక యోగా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బెటాలియన్ కమాండెంట్ పి.సి.వి. రమణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ... యోగా అనేది శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యానికి ఎంతో దోహదపడే భారతీయ ప్రాచీన సంప్రదాయమని తెలిపారు. నిత్య జీవితంలో యోగాను దిన చర్యగా చేసుకోవడం ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవడంతో పాటు ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవర్చుకోవచ్చని పేర్కొన్నారు. పోలీసు ఉద్యోగ రీత్య విధి నిర్వహణలో ఒత్తిడిని అధిగమించేందుకు యోగ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. యోగాను ప్రతి ఒక్కరూ దినవర్యగా మలుచుకుంటే ఎంతగానో మేలు జరుగుతుందని తెలియజేశారు. ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ శిక్షకులు యోగా ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం యొక్క ప్రాముఖ్య



తను వివరించి, పోలీసు సిబ్బందితో యోగా సాధన చేయించారు. ఈ యోగ కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది యోగా ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత లభిస్తుం దని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అసిస్టెంట్ కమాం డెంట్ కె.శంకర్, ఆర్.ఐ లు సి హెచ్.వి. శ్రీనివాసరెడ్డి, బి.జాన య్య, ఆర్.ఎస్.ఐ లు, బెటాలియన్ పోలీసు సిబ్బంది అందరూ పాల్గొని విజయవంతం చేసారు.

## పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఘనంగా యోగా వేడుకలు

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పోలీసు శాఖ ఆధ్వ ర్యంలో ఘనంగా యోగా వేడుకలు నిర్వహించారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని పోలీసు పరేడ్ గ్రౌండ్స్ లో



పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి సామూహికంగా యోగాసనాలు, ప్రాణాయామం చేశారు. నిరంతరం శాంతిభద్రతల పరిరక్షణ, విధుల్లో ఉండే పోలీసులకు యోగా వల్ల శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత చేకూరుతాయని ఏ ఆర్ ఏసీపీ నర్సయ్య అన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది నిత్యం యోగా సాధన చేయడం ద్వారా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అవగాహన కల్పించారు. ఆర్ ఐ లు కామరాజు, శ్రీశైలం, సురేష్, నాగుల్ మీరా, యోగ ఉపాధ్యాయులుకూచన సుస్మిత, తోకచిచ్చు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# బాల్యంపై..బ్యాగుల భారం

**పుస్తకాల బరువుతో వంగిపోతున్న చిన్నారుల వెన్నుముక.**

**అమలకు నోచుకోని విద్యా హక్కు చట్టం నిబంధనలు.**

**అధికారులు పట్టించుకోవడంలేదని పేరెంట్స్ ఆవేదన.**

**ఈ ఏడాది అకాడమిక్ క్యాలెండర్ లో నో బ్యాగ్ డే.**

**విద్యార్థులు చదవడం..బండ రాళ్లు లాంటి పుస్తకాలు**

**బ్యాగులు విశేష ప్రభావాన్ని చూపుతున్నాయి.**

**చిన్నారులు.. బ్యాగులు..మోయలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.**

**హమాలీలు మోస్తున్న బరువైన బస్తాల కన్నా..బ్యాగుల బ రువు ఎక్కువైపోతుంది.**

**దీంతో స్కూలుకు వెళుతున్న చిన్నారులు తరచు వ్యాధులకు గురవుతున్నారు.**

**పుస్తకాలు బ్యాగులు..నిత్యం మోసి మోసి అలసిపోతున్నారు.**

**ఇంటికి వచ్చాక బ్యాగులు పక్కనపెట్టి నీరసంతో కుదేలవుతు న్నారు.**

**బ్యాగులు మోసి మెడ..భుజాలు..కాళ్ల నొప్పులు వస్తున్నాయని చిన్నారులు వాపోతున్నారు.**

*ఏన్కూరు, జూన్ 21, ప్రభాతవార్త :*

ఒకప్పుడు విద్యార్థులు ఒక పలక..లేదా ప్యాడ్..నాలుగైదు పుస్తకాలను భుజాలపై పెట్టుకొని బడులకు వెళ్లేవారు. కానీ ఇప్పుడు బండెడు పుస్తకాలు ఉన్న బ్యాగును వీపున తగిలించుకుని వంగి నడుస్తూ ఉసురుమంటూ స్కూళ్లకు వెళుతున్న చిన్నారులను చూస్తున్నాము.ప్రస్తుత పోటీ ప్రపంచంలో తల్లిదండ్రులు తమ పిల్లలను కార్పొరేట్ బ డులలో చేర్చి..ఉన్నత చదువులు చదివించాలని ఆరాటపడుతున్నారు.కానీ ఆ విద్యాసంస్థల్లో చెప్పే చదువేమో గాని..మోసే బరువు మాత్రం ఘనంగా ఉంటుంది.ఆయా యాజమాన్యాలు ఇది తమ కరిక్యూలమ్ అంటూ..నిబం ధనలకు తూట్లు పొడుస్తూ..బాల్యంపై భారం వేస్తున్నాయి.అర్హతకు మించిన..అవసరమైన పుస్తకాలను అంటగట్టి కిలోల కొద్ది బరువును వారి వీపుకు తగిలిస్తున్నాయి.తద్వారా పిల్లలు చిన్న వయసులోనే వెన్నుముక సమస్యలు ఎదుర్కోవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి.ఇలాంటి పరిస్థితులను చక్కదిద్దాలని..విద్యార్థులపై బ్యాగు భారా న్ని తగ్గించాలన్న ఉద్దేశంతో ఈ ఏడాది ప్రభుత్వం విడుదల చేసిన అకాడమిక్ క్యాలెండర్లో నో బ్యాగ్ డేను కూడా చే ర్చింది.కానీ ఇది ఎంత వరకు అమలు అవుతుందనేది నేడు మిలియన్ డాలర్ల ప్రశ్న..? బాల్యంపై భారం పెరిగిపో తుంది.వారిని పుస్తకాల బరువు కుంగదీస్తుంది.కిలోల కొద్ది బరువును వీపుపై మోస్తూ..అనారోగ్యం బారిన పడాల్సి వస్తోంది.పలు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తమ లాభా పేక్ష కోసం ప్రభుత్వం నిబంధనలకు తూట్లుపొడు స్తూ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నాయి.విద్యా హక్కు చట్టాన్ని తుంగలో తొక్కుతూ ఇస్తారాజ్యాం గా వ్యవహరిస్తున్నాయి.అవసరంలేని అర్హతకు మించిన పుస్తకాలను కొనుగోలు చేయించి విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నాయి.వాస్తవానికి నర్సరీ..ఎల్కేజీ..యూకేజీ విద్యార్థులకు అసలు పుస్తకాలు ఉండొద్దని చట్టం పేర్కొంటోంది.కానీ నిబంధన లేవీ అమలవడం లేదు.పలు ప్రైవేటు పాఠశాలల పుణ్యమా అని ఒకటి..రెండు తరగ తుల విద్యార్థులే 30 నుంచి 45 పుస్తకాలు మోస్తున్నారు.వాస్తవానికి విద్యార్థి బరువులో 10శాతం మాత్రమే పుస్త కాల బరువు ఉండాలని విద్యా హక్కు చట్టం చెబుతోంది.పుస్తకాలు స్కూళ్లలో ఉంచుకునేలా ర్యాకు బ్యాగులు..లే దంటే లాకర్ల సదుపాయం ఏర్పాటు చేయాలి ఉన్నా..విద్యార్థులకు తరగతి గదులే సరిపడలేని పాఠశాలలో ఇక లా కర్ల సదుపాయం ఎక్కడ ఉంటుందనే వాదన వినిపిస్తోంది. కానీ ఇలాంటి పాఠశాలలను అధికారులు పట్టించుకోవ డం లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు మారిన ఫ్యాషన్ పోకడలను అనుసరించి విద్యార్థులు నడుం కిందకు బ్యాగులు వేసుకుంటున్నారు.ఇలా వేసుకోవడం వలన ఇబ్బందులు ఎదురవుతాయని వైద్యు లు హెచ్చరిస్తున్నారు.అయితే ఈ ఏడాది అకాడమిక్ క్యాలెండర్ ను విడుదల చేసిన ప్రభుత్వం పది బ్యాగ్స్ డేస్ ను నిర్వహించాలని..నెలలో ప్రతి మూడో శనివారం నో బ్యాగ్ డేగా పాటించాలని నిర్ణయం తీసుకుంది.ప్రభుత్వ పా ఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆరు సబ్జెక్టులకు సంబంధించి..ఆరు పాఠ్యపుస్తకాలు..నోట్ పుస్తకాలు..ఉం టాయి.కానీ ప్రైవేట్ పాఠశాలల్లో మాత్రం అందుకు విరుద్ధంగా తల్లిదండ్రులపై ఆర్థిక భారాన్ని మోపుతూ..ఒకటి.. రెండు తరగతుల చదివే విద్యార్థులకు పది నుంచి 15 పుస్తకాలు..ఒక్కొక్క సబ్జెక్టుకు తరగతి వర్క్ బుక్..హోం వ ర్క్..ప్రాజెక్టు పని ఇలా మూడేళ్లు పుస్తకాలు కొనుక్కోవాలని చెబుతున్నారు.పుస్తకాలు..నోట్ బుక్కులు..మొత్తం 30 నుంచి..45 పుస్తకాలు అవుతుండడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.కొన్ని పాఠశాలలు ఎక్స్ట్ర క రిక్యూలమ్ పేరుతో పలు పబ్లికేషన్ రూపొందించిన పాఠ్యపుస్తకాలు కొనుగోలు చేయిస్తున్నాయి.వీటికి లంచ్ బా క్స్..వాటర్ బాటిల్..తోడవడం వలన నాలుగు నుంచి ఆరు కిలువుల బరువవుతోంది.ఈ మోత బాల్యానికి భారం అవుతోంది.దాంతో చిన్నారుల వెన్ను చిన్న వయసులోనే వంగిపోతోంది.కాగా అవసరం లేని పుస్తకాలను పక్కన పె ట్టి..అవసరము ఉన్న పుస్తకాలను వాడుకుంటే మంచిదని నిపుణులు చెబుతున్నారు.అత్యధిక భారం వెన్నుముక పైనే పడి అది దెబ్బతినే ప్రమాదం ఉంది.ఇప్పటికే చాలామంది పిల్లలు వంగి నడుస్తున్నార అంశము పలు అధ్యయ నాలలో వెల్లడైంది.చిన్న వయసులోనే వెన్నుముకపై సామర్థ్యానికి మించి భారం వేయడం వలన అనేక సమస్యలు వస్తాయని..వెన్నుముక..మెడ నొప్పులు వచ్చే ప్రమాదం ఉందని..వైద్యులు చెబుతున్నారు.రాబోయే రోజుల్లో ప్రభు త్వం తీసుకున్న నో బ్యాగ్ డే నిర్ణయాన్ని ప్రైవేట్ పాఠశాలలు ఏ స్థాయిలో అమలు చేస్తాయో వేచి చూడాల్సిందే మ రి.

**విద్యా హక్కు చట్టం ఏం చెబుతుందంటే.**

.ప్రైవేటు..ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల పాఠ్యపుస్తకాల బరువు తగ్గించాలని 2006 లో తెచ్చిన చట్టం ప్ర కారం..నర్సరీ..ఎల్కేజీ..యూకేజీ విద్యార్థులు అసలే స్కూల్ బ్యాగులు మోయకూడదు.ఆపై తరగతుల విద్యార్థు లు శరీర బరువు కంటే..పది శాతం నుంచి బరువును మోయకూడదు.విద్యార్థి పాఠశాలకు రోజు తెచ్చుకోవలసిన పుస్తకాలపై శాయ అంచనాలతో విద్యార్థుల తల్లిదండ్రులకు మార్గదర్శకాలు ఇవ్వాలి.ప్రభుత్వ పాఠశాలల్లో పుస్తకా లను దాచుకునేందుకు తరగతి గదుల్లో ప్రత్యేక ఏర్పాటు చేయాలి.ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థు లకు సరిపడా..లాకర్లు..డెస్కు లను ఏర్పాటు చేయాలి.లేని పక్షంలో నిబంధనల ప్రకారం పాఠశాలలపై చర్యలు తీ సుకునే హక్కువిద్యా శాఖకు ఉంది.పాఠశాల గుర్తింపు రద్దుతో పాటు..మూడు లక్షల రూపాయలు జరిమానా వి ధించవచ్చు.

**విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలి.**

మందం ఎక్కువ ఉన్న పుస్తకాలను..వీపునకు ఆనుకునేలా సర్దుకోవాలి.తక్కువ మందం ఉన్న పుస్తకాలను అమ ర్చుకోవడం వల్ల వెన్నుముకపై బరువు ఎక్కువగా పడే ప్రమాదం ఉంది.విద్యార్థులు బ్యాగును ఒక భుజానికి కాకుం డా..రెండు భుజాలకు తగిలించుకోవాలి.ఫ్యాషన్ పోకడలను అనుసరించి నడుము కిందకు బ్యాగులను వేసుకోవ ద్దు.అలా చేయడంవల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి.నడుముపై వరకు బ్యాగు ఉండేలా చూసుకోవాలి. తమ శరీర బరువులో పదో వంతు మాత్రమే పుస్తకాల బరువు ఉండేలా..జాగ్రత్తలు తీసుకోవాలి..చదువుకోవడం..రాసుకోవడమే కాకుండా రోజుకు కనీసం గంటన్నర పాటు ఆటలు ఆడాలి.అప్పుడు వెన్నుముక బలంగా ఉంటుం ది.





## నూతన వధూవరులను ఆశీర్వదించిన మల్లి బాబు యాదవ్, ఏసిపి నందిరాం నాయక్

*కామేపల్లి, జూన్ 21 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన వరంగల్ ఏసిపి నంది రాం నాయక్ సోదరుడు బానోతు లచ్చిరాం బుజ్జి ల కుమారుడు సురేష్ సంధ్య ( గోవింద్రాల గ్రామానికి చెందిన లకా వత్ కిషన్ జ్యోతి ల



కూతురు ) వివాహం వైభవంగా ఆదివారం జరిగింది.ఈ వివా హ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ అర్చన దంపతులు పాల్గొని నూతన వధూవరులకు అక్షి ంతలు వేసి,చల్లగా అన్యోన్యంగా జీవితాంతం గడపాలని ఆశీర్వదించారు.ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి షేక్ ఫతే మహమ్మద్, పిఎ సిఎస్ అధ్యక్షులు ధనియాకుల హను మంతరావు, జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆరెం రవి,దేరంగుల తిరపయ్య, గుగులోత్ కిషన్, బానోతు శ్రీను,భూక్యా రవి, భూక్యా వీరన్న, బానోత్ వెంకన్న,బా నోతు లక్ష్మ్మ, రాయల నాగ శంకర్,బానోత్ నరసింహ నాయక్, బాదావత్ నాగరాజు, బానోత్ వీరనాగులు,ధరావత్ రాములు, చందద్రావు,ఉపేందర్ రావు,ముత్యాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పోడురైతులందరికీ.. ఫెర్టిలైజర్ యాప్ ద్వారా యూరియా అందేలా చూడాలి.. సీపీఎం

*కొణిజర్ల జూన్ 21ప్రభాత వార్త :*

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా యూరియా పంపిణీ విధానంలో పోడు వ్యవసాయం చేసుకుంటున్న గిరిజనులు, పేద గిరిజనేతర రైతులకు కూడా అవకాశం కల్పించాలని సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకోవడానికి పట్టాదారు పాస్ పుస్తకం (శిశితీ) లేదా అటవీ హక్కు పత్రం (ళివీనీళి) తప్పనిసరి చేయడం వల్ల దశాబ్దాలుగా పోడు భూముల్లో వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్న వేలాది మంది గిరిజన, గిరిజనేతర పేద రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వైరా నియోజకవర్గంలోని కొణిజర్ల, కారేపల్లి, ఏన్కూర్, కామేపల్లి, జూలూరుపాడు మండలాలతో పాటు ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాథపాలెం, సత్తుపల్లి ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో రైతులు పోడు భూములపై ఆధారపడి జీవిస్తున్నారని గుర్తు చేశారు. వీరిలో చాలామందికి ఇప్పటికీ హక్కు పత్రాలు అందలేదని పేర్కొన్నారు.ప్రభుత్వం గతంలో గిరిజనులకు కొంతమేరకు అటవీ హక్కు పత్రాలు పంపిణీ చేసినప్పటికీ, ఇంకా అనేక మంది అర్హులైన గిరిజనులకు హక్కులు లభించలేదని, గిరిజనేతర పేద రైతుల సమస్యలు మరింత క్లిష్టంగా ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం యాప్‌లో అధికారిక భూ రికార్డులు ఉన్న రైతులకు మాత్రమే నమోదు అవకాశం కల్పించడం వల్ల ఈ రైతులు యూరియా పొందే పరిస్థితి లేకుండా పోయిందన్నారు.స్మార్ట్‌ఫోన్ లేని రైతులకు వ్యవసాయ విస్తరణ అధికారులు (తినివీలు), టోల్ ఫ్రీ నంబర్ ద్వారా బుకింగ్ అవకాశం కల్పించినట్లే, పట్టాలు లేని పోడు రైతులకు కూడా స్థానిక వ్యవసాయ అధికారుల ధృవీకరణ, క్షేత్రస్థాయి పరిశీలన ఆధారంగా ప్రత్యేక లాగిన్ లేదా ప్రత్యామ్నాయ విధానం ద్వారా యూరియా అందించేలా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.వర్షాకాలం ప్రారంభమై సాగు పనులు ఊపందుకుంటున్న నేపథ్యంలో ఎరువుల కొరత లేదా కృత్రిమ సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. లేకపోతే రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించి అధిక



ధరలకు ఎరువులు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.పోడు వ్యవసాయం చేసుకుంటున్న గిరిజన, గిరిజనేతర పేద రైతులందరికీ ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా యూరియా అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోడు రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## రామస్వామి గుట్ట వద్ద డంపింగ్ యార్డ్‌లో చెత్త దహనం

కామేపల్లి, జూన్ 21 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం ముచ్చర్ల పంచాయతీ పరిధిలోని రామస్వామి గుట్ట వద్ద ఉన్న డంపింగ్ యార్డ్ పరిసరాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తా,చెదారం పేరుకుపోవడంతో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆధ్వర్యం లో ఆదివారం పరిశుభ్రత కార్యక్రమం చేప ట్టారు.ప్లాస్టిక్ వ్యర్థాలను,చెత్తను ఒకచోట కుప్పగా పోసి కాల్చివేశారు.ఈ కార్యక్రమం లో యువకులు,టీ.బాబు తదితరులు పాల్గొన్నారు.

## ధరావత్ బాలకృష్ణ ఆధ్వర్యంలో వృద్ధులు, దివ్యాంగులకు కూరగాయలు పంపిణీ

కామేపల్లి, జూన్ 21 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం జోగ్గూడెం గ్రామంలోబిజెపి మండల నాయకులు, స్థానిక వార్డు మెంబర్ ధరావత్ బాలకృష్ణ ఆధ్వర్యం లో 31 మంది



వృద్ధులు, దివ్యాంగులకు ఆదివారం కూరగాయలు పంపిణీ చేశారు.ధరావత్ మోహన్ నాయక్ ఆస్ట్రేలియా ఎన్ఆర్ఐ సహకారంతో కూరగాయలు పంపిణీ చేశారు.ఈ విషయంలో బాలకృ కృషి, పట్టుదల, ప్రత్యేక చొరవను వృద్ధు లు, దివ్యాంగులు,స్థానికులు ప్రశంసించా రు.ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ జరప ల చరణ్ రాజు,రవీందర్,ఇస్లావత్ నరేష్ కుమార్,జరపల అశోక్ కుమార్,జరపల శ్రీకాంత్,నవీన్ మాలోత్ కుమార్,లక్ష ్మణ్, రాంబాబు,అజ్మీర విజయ,జ్యోతిబాయ్, మురళి తదితరులు పాల్గొని ఎన్ఆర్ఐ మోహన్ నాయక్ సహకారం అందించ డం పట్ల ఈ సందర్భంగా వారు కృతజ్ఞత లు తెలిపారు.

## భారతీయ ఆధ్యాత్మిక కళ యోగాయోగా చేద్దాం...

### సంపూర్ణ ఆరోగ్యంతో జీవిద్దాం బిజెపి మండల నాయకులు ధరావత్ బాలకృష్ణ

కామేపల్లి, జూన్ 21 ప్రభాతవార్త

:భారతీయ ఆధ్యాత్మిక కళ యోగా అని కామేపల్లి మండల బిజెపి నాయకులు,జోగ్గూడెం పంచాయతీ వార్డు మెంబర్ ధరావత్ బాలకృష్ణ అన్నారు.భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు అంతర్జా తీయ యోగా దినోత్సవం ను జోగ్గూడెం లో ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా యోగా దినోత్సవం విశిష్టత,యోగా వలన కలిగే ప్రయోజ నాలను యువజనులు, గ్రామస్తులకు బాలకృష్ణ వివరించారు.అనంతరం ఆయన మాట్లాడారు.యోగా నేడు విశ్వవ్యాప్తంగా మన్ననలు పొందడం మన అందరికి గర్వకారణం అన్నారు.యోగా చేద్దాం...సంపూర్ణ ఆరోగ్యంతో జీవిద్దాం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జర్పల శ్రీరామ్,ధరావత్ బజ్జి, జరపలా చరణ్ రాజ్,అజ్మీర సురేష్,ధరావత్ వినోద్ కుమార్,జరపల శ్రీకాంత్,అక్షి త్ తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రానికి ఆట వస్తువులు వితరణ

కామేపల్లి, జూన్ 21 ప్రభాతవార్త:



కామేపల్లి హరిజనవాడ అంగన్వాడీ కేంద్రానికి ఆట వస్తువులను ఆదివారం వితరణగా అందజేశారు.ప్రీస్కూల్ విద్యార్థి నోషన్ విరాట్ తల్లిదండ్రులు నోషన్ వీరబాబు,నోషన్ సింధు ఆట వస్తువులను వితరణగా అంగన్వాడీ టీచర్ పిడమర్తి ఉపేంద్రమ్మకు అందజేశారు.అంగన్వాడి కేంద్రానికి ఆట వస్తువులు అందజేసిన ప్రీస్కూల్ విద్యార్థి తల్లిదండ్రులను అంగన్వాడీ టీచర్ ఉపేంద్రమ్మ, తల్లులు, గర్భిణీలు,స్థానికులు అభినందించారు.అంగన్వాడి సేవలను పిల్లలు,తల్లులు, గర్భిణీ లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## చారిత్రక కట్టడానికి పూర్వ వైభవం -

### మన్నెంపల్లి బురుజుపై ఎగరనున్న మువ్వన్నెల జెండా - పంచాయతీ ఏకగ్రీవ తీర్మానం

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

మన్నెంపల్లి గ్రామంలో ఉన్న చారిత్రక బురుజులను కాపాడుకోవడం, వాటిని భావితరాలకు పరిచయం చేయడం కోసం బురుజు వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించాలని గ్రామ పంచాయతీ సభ్యులు, గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈ చారిత్రాత్మక కట్టడాల అభివృద్ధి, సంరక్షణలో వివిధ స్వచ్ఛంద సంస్థలు, గ్రామ ప్రముఖులందరూ సహకరించి, భవిష్యత్తు తరాలకు మన చారిత్రాత్మక కట్టడాలు, సంస్కృతి, సాంప్రదాయాలను పరిచయం చేయడంలో కీలక పాత్ర పోషించాలని గ్రామ పాలకవర్గ సభ్యులందరూ సహకరించాలని అభిప్రాయపడ్డారు. స్వాతంత్ర్య, గణతంత్ర్య, తెలంగాణ ఆవిర్భావ వేడుకలు..రానున్న జెండా పండుగలు అయిన స్వాతంత్ర్య దినోత్సవం ఆగస్టు 15న, గణతంత్ర దినోత్సవం జనవరి 26న, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ 2న నిర్వహించాలని నిర్ణయించారు. భవిష్యత్తులో గ్రామంలో నిర్వహించే సంస్కృతి, సంప్రదాయాల సంరక్షణలో వైభవకరమైన వాతావరణంలో గ్రామ వైభవాన్ని చాటే విషయంలో ఆ బురుజు ప్రాంతం మొత్తం వినియోగంలోకి వస్తుంది. దీంతో ఇది మన్నెంపల్లి గ్రామానికి మాత్రమే కాకుండా కరీంనగర్ జిల్లాకు కూడా ఖ్యాతిని తెచ్చిపెడుతుంది.

## యోగ భూమిగా భారత్..

### అంతర్జాతీయ యోగా వేడుకల్లో కేంద్ర సహాయ మంత్రి...

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

భారతదేశం యోగ భూమిగా ప్రపంచ దేశాల గుర్తింపు పొందిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కరీంనగర్‌లో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. యోగా అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదన్నారు.మనిషి శరీరం, మనస్సు,ఆత్మలను ఏకం చేసే ఒక జీవన విధానమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా నేడు ఎదుర్కొంటున్న ఒత్తిడి, ఆందోళన, జీవనశైలి వ్యాధులకు యోగా ఒక శాశ్వత పరిష్కారమని తెలిపారు.ఖరీదైన పరికరాలు, పెట్టుబడి అవసరం లేని యోగాను ప్రతి ఒక్కరూ తమ నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు యోగా చేయడంతో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు.ఆలోచనల్లో స్పష్టత రావడంతో పాటు జీవితంలో సానుకూల దృక్పథం పెరుగుతుందని వివరించారు.ప్రధాని నరేంద్ర మోదీ కృషితో యోగా ప్రపంచవ్యాప్త ఉద్యమంగా మారిందని కొనియాడారు. 2014లో ఐక్యరాజ్యసమితి వేదికపై ప్రధాని చేసిన ప్రతిపాదనకు కేవలం 90 రోజుల్లోనే 177 దేశాలు మద్దతు తెలపడం చారిత్రకమని, నేడు 190కి పైగా దేశాల్లో వందల కోట్ల మంది యోగాను అనుసరిస్తున్నారని తెలిపారు. "ఒక భూమి - ఒక ఆరోగ్యం" కోసం యోగాను ప్రపంచ శ్రేయస్సుతో అనుసంధానించిన ఘనత ప్రధాని మోదీదేనని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## శాతవాహనలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ ఏడాది "యోగా ఫర్ హెల్దీ ఏజింగ్" (వృద్ధాప్యంలో ఆరోగ్యం కోసం యోగా) అనే పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు.విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి. సతీష్ కుమార్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వయస్సుతో సంబంధం లేకుండా శారీరక నొప్పులను, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఉద్యోగులు వారి దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలన్నారు.విద్యార్థులు చురుకైన జ్ఞాపకశక్తి, శారీరక దృఢత్వం కోసం క్రమం తప్పకుండా యోగాసనాలు సాధన చేయాలని సూచించారు.దేశం అందించిన గొప్ప వరం యోగా అన్నారు.విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సమన్వయకర్త డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ, ప్రపంచానికి యోగాను పరిచయం చేసిన ఘనత భారత దేశానిదేనని తెలిపారు. ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగా ఎంతో అవసరమని ఆయన ఉద్ఘాటించారు.యోగాసనాల ప్రదర్శన కార్యక్రమంలో యోగాచార్య సంపత్ కుమార్ శిక్షకుడిగా వ్యవహరించారు. ప్రాణాయామం, వృక్షాసనం, భద్రాసనం, సింహాసనం, భుజంగాసనం, సర్వాంగాసనం వంటి వివిధ ఆసనాలను ఆయన స్వయంగా ప్రదర్శించారు. యోగాభ్యాసం చేయడంతో జీవితంలో ఉల్లాసంగా, యవ్వనంగా ఉండవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ విజయకుమార్, డాక్టర్ ప్రదీప్ రాజ్, డాక్టర్ తిరుపతి, అధ్యాపకులు సావిత్రి, పి.డి. విజయకుమార్, సెక్యూరిటీ ఆఫీసర్ సాగర్, విశ్వవిద్యాలయ సిబ్బంది, బోధనేతర ఉద్యోగులు, విద్యార్థులు,పరిశోధక విద్యార్థులు పాల్గొని యోగాసనాలను అభ్యాసం చేశారు.



## యోగాతో శరీరానికి మనసుకు ప్రశాంతత జిల్లా జడ్జి శివకుమార్

కరీంనగర్ లీగల్, ప్రభాతవార్త:

యోగా శారీరక ఆరోగ్యాన్ని, మానసిక ప్రశాంతతను పెంపొందించి జీవితంలో సమతుల్యతను సాధించడానికి సహాయపడుతుందని జిల్లా జడ్జి ఎస్ శివకుమార్ తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరి ంచుకొని , కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు భవన సముదాయంలో ఆదివారం యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైనా జడ్జి మాట్లాడుతూ నేటి వేగవంతమైన జీవితంలో ఒత్తిడిని తగ్గించుకోవడానికి ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో న్యాయమూర్తులు సంతోష్ కుమార్, నీరజ,పావని, చిరాగ్ మెహతా , బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష ్మణ్, ఉపాధ్యక్షుడు బండ శివకుమార్ , బొడ్ల గీతా రాణి, ప్రధాన కార్యదర్శి చంద్రపాటి కిరణ్ కుమార్, బొజ్జ స్వామి, బెజ్జంకి శ్రీకాంత్, అనురాధ, సీనియర్,మారోజు రామకృష్ణ చారి, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో జయశంకర్ వర్ధంతి

కొత్తగూడెం టౌన్, జూన్ 21 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి మేధోబలాన్ని, ఉద్యమానికి సిద్ధాంత బలాన్ని అందించిన మహోన్నత వ్యక్తి, తెలంగాణ జాతిపితగా గుర్తింపు పొందిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ గారి వర్ధంతి కార్యక్రమాన్ని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సంకుబాపన అనుదీప్ ఆధ్వర్యంలో కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లోని తెలంగాణ అమరవీరుల చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు, కార్యకర్తలు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకులు సంకుబాపన అనుదీప్ మాట్లాడుతూ... ఆచార్య జయశంకర్ గారు తెలంగాణ ఉద్యమానికి కేవలం నాయకుడు మాత్రమే కాకుండా, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలనే సంకల్పంతో జీవితాంతం నిరంతరం పోరాడిన మహనీయుడని కొనియాడారు. 1953లో జరిగిన"ఇడ్లీ సాంబార్ గో బ్యాక్" ఉద్యమం నుంచి తన చివరి శ్వాస వరకు తెలంగాణ ప్రజల హక్కుల కోసం, ప్రాంతీయ అసమానతల నిర్మూలన కోసం అలుపెరగని పోరాటం చేసిన గొప్ప మేధావి జయశంకర్ గారని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని గణాంకాలు, చారిత్రక ఆధారాలు, సామాజిక వాస్తవాలతో దేశానికి వివరించి ఉద్యమానికి బలమైన సిద్ధాంత పునాది వేసిన మహనీయుడు ఆయనేనని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నప్పటికీ, జయశంకర్ గారు ఎప్పుడూ తన సిద్ధాంతాల నుంచి వెనక్కి తగ్గలేదని, వ్యక్తిగత పదవులు, ప్రయోజనాల కంటే తెలంగాణ ప్రజల ఆకాంక్షలకే ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. ఆయన చూపిన మార్గం, ఆయన నిబద్ధత, ఆయన ఆలోచనలు నేటి తరాలకు ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రుక్మంతర్ బండారి, రంగరాజు రాజేష్, బత్తుల శ్రీనివాస్, మైనార్టీ నాయకులు షమ్మీ , న్యాయవాదులు ముజీబుల్లా, సామంత్, ధారావత్ రాధాకృష్ణ , సీనియర్ నాయకులు కాసోజు రామాచారి, అహ్మద్, పృధ్వి ,హుస్సేన్ ఖాన్ , శ్రీనివాస్, సాయి, షోయబ్, బాలి ప్రవీణ్, ఇమ్రాన్, అజీమ్, సలిగంటి శ్రీనివాస్, దొంగరి శ్రీనివాస్ , కందుకూరి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కోసం పరితపించిన మహోన్నత నేత జయశంకర్

కొత్తగూడెం, జూన్ 21 ప్రభాతవార్త:



ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం కోసం అహర్నిశలు పరితపించిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని టీబీజీకేఎస్ స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ అన్నారు. గురువారం రామవరంలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. తొలి దశ తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ కీలకంగా పనిచేశారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం కోసం కేసీఆర్ ను వజ్రాయుధంగా ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. వారు కన్న ప్రత్యేక తెలంగాణ కలను కేసీఆర్ ద్వారా సాధ్యమైందని చెప్పారు. సీతాలక్ష్మి మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ప్రొఫెసర్ జయశంకర్ సార్ అహర్నిశలు కృషి చేశారని చెప్పారు. కలలు కన్నా తెలంగాణ రాష్ట్రం సహకారం కాకముందే వారు స్వర్గస్తులయ్యారని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారు చూపిన బాటలో మనమందరం ప్రయాణించి బంగారు తెలంగాణ ఏర్పాటే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మల్పోత్ర సాగర్, షమ్మీ, రాజేష్ (కన్ని), పాషా, సూరిబాబు, లచ్చిరాం, మాదాసు పద్మ, సునీత, ఝాన్సీ, ఖాజా అన్వర్, సచిన్, పెంట్రాజ్, నామిళ్ళ శేఖర్, కరాటే శీను, అహ్మద్, బత్తుల శీను, ఖాజాభక్ష్, మనోజ్, పూర్ణ, అఫ్రోజ్, వేణు, రవి, సింగరేణి అనుదీప్, సూరజ్, రాజేష్, విజయ్, సోయాబ్, సమీర్, అమన్, సాగర్, భరత్, కాపు జీనీత్, పవన్, షణ్ముఖ సాయి, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ టన్ను బొగ్గుపై పటిష్ట పర్యవేక్షణ

### పకడ్బందీ గాని బొగ్గు రవాణా జరుగుతోంది

### ఏరియా జిఎం శాలెం రాజు



**రుద్రంపూర్, జూన్ 21 ప్రభాతవార్త:** 137 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన ప్రతిష్టాత్మక సింగరేణి సంస్థ లో ఎలాంటి అవినీతి అక్రమాలకు తావు లేకుండా ప్రతి టన్ను బొగ్గుపై పటిష్ట పర్యవేక్షణ చేస్తూ అత్యాధునిక సాంకేతికతతో పారదర్శక రవాణా వ్యవస్థను అమలు చేస్తున్నామని కొత్తగూడెం ఏరియా జీఎం శాలెం రాజు తెలిపారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఇటీవల సింగరేణిలో బొగ్గు మాయమైందని భారీ స్థాయిలో బొగ్గు చోరీలు జరిగాయని చేస్తున్న ఆరోపణలు వాస్తవాలు కావని అన్నారు. సంస్థ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న వేలాది మంది ఉద్యోగుల మనోధైర్యాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని చెప్పారు. దేశ ఇంధన భద్రతకు వెన్నెముకగా నిలుస్తూ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు పారిశ్రామిక వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేస్తూ జాతీయ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో సింగరేణిలో అమలులో ఉన్న బొగ్గు రవాణా భద్రతా వ్యవస్థలు సాంకేతిక పర్యవేక్షణ విధానాల గురించి వెల్లడించారు. 85 రైల్వే మార్గం ద్వారా మిగిలిన 15 రోడ్డు మార్గం ద్వారా బొగ్గు సరఫరా జరుగుతోందని ఎక్కడ ఎలాంటి తప్పులు దొరలకుండా ప్రతి దశలో డిజిటల్ పర్యవేక్షణ భద్రత తనిఖీలు ఆన్లైన్ రికార్డింగ్ లు అమల్లో ఉంటాయని అన్నారు. రోడ్డు మార్గం ద్వారా జరిగే రవాణాను శాప్ ఆధారిత వ్యవస్థలో ప్రతిక్షణం పర్యవేక్షిస్తూనే ఉంటారని, ఖాళీ వాహనం బరువు ఎలక్ట్రానిక్ వే బ్రిడ్జి పై నమోదు చేసిన దగ్గర నుండి బొగ్గు గమ్యస్థానానికి చేరేంతవరకు జిపిఎస్ ట్రాకింగ్ వ్యవస్థ అమల్లో ఉంటుందని అన్నారు. వాహనం ఎక్కడ ఉంది ఏ మార్గంలో వెళ్తుంది.. ఎక్కడ ఆగింది... గమ్య స్థానానికి చేరిందా.. అనే వివరాలు ఎప్పటికప్పుడు జియో ఫెన్సింగ్ సాంకేతిక కారణంగా తెలుస్తాయని అన్నారు. ఒకవేళ వాహనం దారి మళ్ళితే సంబంధిత గని మేనేజర్, ప్రాజెక్ట అధికారి, సెక్యూరిటీ ఆఫీసర్ కు వెంటనే హెచ్చరికలు వెళ్తాయని ఇలా సమగ్ర నిఘా పర్యవేక్షణలో బొగ్గు రవాణా జరుగుతోందని ఎక్కడ ఎలాంటి అక్రమాలు లేవని అన్నారు. సింగరేణి సెక్యూరిటీతో ప్రతిరోజు గస్తీ ఉంటుందని అదేవిధంగా ఫ్లైయింగ్ స్కాడ్లు ఆకస్మిక తనిఖీలు చేస్తుంటారని అన్నారు. సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి నుంచి వినియోగదారుని వరకు తదితరులు బొగ్గు ఆర్ఎస్ఐడి, జిపిఎస్, సీసీటీవీ, కోల్నెట్, ఎలక్ట్రానిక్ వే బ్రిడ్జిలు, సింగరేణి సెక్యూరిటీ, ఫ్లయింగ్ స్క్వార్లు, హాలో గ్రామ్, చలానాలు, టాస్క్ ఫోర్స్ పరిరక్షణ వంటి బహుళ స్థాయి సాంకేతికత భద్రత వ్యవస్థల మధ్య నిర్వహించబడుతుందని, బొగ్గు మాయమవడం లేదా చోరీ జరగడం వంటివి అసత్య ఆరోపణలు అని స్పష్టం చేశారు.

## మంత్రాలు చేస్తున్నాడనే అనుమానంతోనే...?

### కోడి కత్తితో యువకుడి

చుంచుపల్లి, జూన్ 21 ప్రభాతవార్త:





మండలంలోని పెనగడప అంబేద్కర్ నగర్ పంచాయతీలో యువకుడు దారుణ హత్యకు గురైన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. మంత్రాలు చేస్తున్నాడనే అనుమానం, భార్యతో వివాహేతర సంబంధం ఉందనే అనుమానం, అలాగే ఇరు కుటుంబాల మధ్య కొనసాగుతున్న పాత విభేదాల కారణంగానే హత్యకు దారి తీశాయని స్థానికులు చర్చించు కుంటున్నారు. ఇందుకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి... నాగరాజు(30) అదే ప్రాంతానికి చెందిన దేవుడు శ్రీను వద్ద మంత్రాలు నేర్చుకున్నాడనే ప్రచారం కొంతకాలంగా సాగుతోంది. తమ కుటుంబంపై నాగరాజు మంత్రాలు చేస్తున్నాడని సాధం శివాజీ కుటుంబ సభ్యులు అనుమానించినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా నాగరాజుకు తన భార్యతో వివాహేతర సంబంధం ఉందనే అనుమానంతోనే సాధం శివాజీ ఈ దారుణానికి పాల్పడినట్లు మృతుడి కుటుంబ సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నారని టూ టౌన్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ తెలిపారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. శనివారం రాత్రి పాల్వంచ పెద్దమ్మ గుడిలో జరిగిన వివాహ కార్యక్రమానికి వెళ్లిన సందర్భంగా ఇరు కుటుంబాల మధ్య మరోసారి వివాదం చోటుచేసుకుంది. ఈ ఘటనపై నాగరాజు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. అనంతరం ఇంటికి వెళ్లిన నాగరాజుపై రాత్రి సుమారు 11.30 గంటల సమయంలో సాధం శివాజీ ఆగ్రహంతో దాడి చేసినట్లు సమాచారం. "మా మీద పోలీసులకు ఫిర్యాదు చేస్తావా" అంటూ కోడి కత్తితో దాడి చేయడంతో నాగరాజు తీవ్రంగా గాయపడి మృతి చెందినట్లు తెలుస్తోంది. ఘటన అనంతరం నిందితుడు పోలీసులకు లొంగిపోయినట్లు సమాచారం. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఘనంగా యోగా దినోత్సవం

పాల్వంచ టౌన్,జూన్ 21,ప్రభాత వార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 4వ డివిజన్ కార్పొరేటర్ చెరుకు భాగ్యలక్ష్మి (బీజేపీ) అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం నిర్వహించిన పలు యోగా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యుత్ కళాభారతి గ్రౌండ్‌లో యోగా గురువు పట్టాభి రామారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సామూహిక యోగా కార్యక్రమానికి కార్పొరేటర్ చెరుకు భాగ్యలక్ష్మిని ముఖ్య అతిథిగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు అసిస్టెంట్ యోగా టీచర్ కూడా పాల్గొన్నారు.అనంతరం స్కూల్ అండ్ హాస్టల్‌లో విద్యార్థులకు యోగా ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ యోగా సాధన నిర్వహించారు.ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా శారీరక,మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఒత్తిడి తగ్గి,ఏకాగ్రత పెరుగుతుందని కార్పొరేటర్ భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. అదేవిధంగా కేటీపీఎస్ కాలనీలోని యోగహాల్‌లో యోగా,మెడిటేషన్ గ్రూప్ సభ్యులు కార్పొరేటర్ చెరుకు భాగ్యలక్ష్మిని ఘనంగా సన్మానించారు.యోగా గురువు పట్టాభి రామారావు,నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యోగా సాధకులు,మెడిటేషన్ గ్రూప్ సభ్యులు,స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమాలు యోగా పట్ల ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించేందుకు దోహదపడినట్లు నిర్వాహకులు తెలిపారు.

## గొత్తి కోయ గ్రామాన్ని సందర్శించిన ఎస్సై సోమేశ్వర్

### గొత్తి కోయ యువతకు వాలీబాల్ కిట్లు పంపిణీ



**ఆళ్లపల్లి జూన్ 21 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఎస్పీ ఆదేశాల మేరకు కమ్యూనిటీ కాంట్రాక్ట్ ప్రోగ్రాం లో భూసురాయి గ్రామాన్ని ఎస్ఐ సోమేశ్వర రావు తన సిబ్బందితో ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా భూసరాయి గ్రామంలో గొత్తి కోయ ప్రజలతో మాట్లాడుతూ బుసరాయి మొత్తం అరణ్య ప్రాంతం దట్టమైన అడవి ఉండటం వలన వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని అందరూ పరిశుభ్రతగా ఉండాలని తన ఇంటి చుట్టూ ఇంటిలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆరోగ్య సమస్యలు వస్తే వెంటనే ప్రభుత్వ వైద్యశాలను సందర్శించాలని ఎవరికైనా ఆరోగ్య సమస్యలు ఉంటే చేతబడులు చేశారని మూఢనమ్మకాలు నమ్మవద్దని అలాంటి మూఢనమ్మకాలు వల్ల హత్యలు చేయడం చంపడం సరికాదని అలా చేస్తే శిక్షలు అనుభవించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అలానే ఫైబర్ నేరాల గురించి రోడ్డు భద్రత నియమాల గురించి వారికి తెలియజేయడం జరిగిందని వారు అన్నారు. ఎవరైనా బూసురాయి గ్రామంలో కొత్త వ్యక్తులు కనబడ్డ తారాసపడిన తక్షణమే మాకు తెలియజేయాలని కొత్త వ్యక్తులకు ఎవరు కూడా సహకరించకూడదని గ్రామంలో ఉన్న యువత చెడు వ్యసనాలకు బానిసలు అవ్వకుండా వారికి వాలీబాల్ కిట్ లు అందజేయడం జరిగిందని వారన్నారు.